జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం







రంగారెడ్డి ఆదివారం 28 డిసెంబర్ 2025 సంపుటి : 15 సంచిక : 281 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## 29 జిల్లాల స్థానంలో

# 28 జిల్లాలే!



- జిల్లాల పునర్విభజనపై సీఎం చంద్రబాబు కీలక సమీక్ష
- రాజంపేటను కడపలో, రాయచోటిని మదనపల్లెలో కలిపే ప్రతిపాదనలపై సమీక్ష
- తాజా ప్రతిపాదనలతో 29 నుంచి 28 జిల్లాలకే పరిమితం చేసే దిశగా కసరత్తు
- జిల్లాల పునర్విభజనపై స్వల్ప మార్పు చేర్పులతో ముందుకువెళ్లాలి
- జిల్లాల పునర్విభజనపై ప్రజాభిప్రాయాలకు పెద్దపీట
- అభ్యంతరాలు, సూచనల స్వీకరణ తర్వాత స్వల్ప మార్పులు
- గూడూరును తిరిగి నెల్లూరు జిల్లాలో కలపాలని నిర్ణయం
- డిసెంబర్ 31న తుది నోటిఫికేషన్ జారీకి సీఎం ఆదేశం
- పలు జిల్లాలు, డివిజన్ల సరిహద్దుల్లో కీలక మార్పులు చేర్పులు

**అమరావతి**

రాష్ట్రంలో జిల్లాల పునర్విభజనపై ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక సమీక్ష నిర్వహించారు. అన్నమయ్య జిల్లాలోని రాజంపేటను కడప జిల్లాలో కలిపి, రాయచోటిని మదనపల్లి జిల్లాలో కలిపే ప్రతిపాదనలపై ప్రభుత్వం కీలక ఆలోచనలు చేస్తోంది. ఇప్పటికే ప్రకటించిన 3 జిల్లాలతో 29కి పెరగాల్సి ఉన్న జిల్లా సంఖ్య తాజా ప్రతిపాదనలతో 28 జిల్లాలకే పరిమితం చేసే దిశగా కసరత్తు జరుగుతోంది. దొనకొండ, కురిచేడును మార్కాపురం జిల్లాలో పొదిలిని ఒంగోలు జిల్లాలో కలపటంతో పాటు గూడూరును నెల్లూరు జిల్లాలో, రైల్వే కోడూర తిరుపతిలో కలిపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. ఆదోనిని రెండు మండలాలుగా విభజించటంతో పాటు అనకాపల్లి జిల్లాలోని నక్కపల్లి డివిజన్ బదులుగా అడ్డరోడ్డు జంక్షన్ డివిజన్ ఏర్పాటు చేయాలని అధికారుల్ని సీఎం ఆదేశించారు. ఈ నెల 29వ తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో - మిగతా3లో



## మరో దేశవ్యాప్త ప్రజా ఉద్యమానికి రెడీ

- సీడబ్ల్యూసీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే
- ఎంజీఎన్ఆర్ఈజీఏ రద్దుతో కోట్లాది పేదలకు ఉపాధి కరువు
- పథకాన్ని రద్దు చేయడం(పేరు మార్చడం)మహాత్మా గాంధీకి అవమానమే
- యూపీఏ హయాంలో.. దళితులు, ఆదివాసీలు, మహిళలకు భరోసా ఇచ్చిన పథకం
- అలాంటి పథకాన్ని ఎలాంటి అధ్యయనం లేకుండా రద్దు చేశారు

### వృద్ధురాలిని కలిసిన పవన్ కల్యాణ్‌పై అనుచిత పోస్టు..

# కఠిన చర్యలు తీసుకోవాలన్న జనసేన

- ఇప్పటంలో వృద్ధురాలు నాగేశ్వరమ్మను కలుసుకున్న పవన్
- కాళ్లకు నమస్కరించి, మాతృభావంతో ఆలింగనం చేసుకున్న జనసేనాని
- ఈ ఘటనపై ఓ వ్యక్తి అనుచిత వ్యాఖ్యలతో పోస్టు



**అమరావతి**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై సోషల్ మీడియాలో జరుగుతున్న అనుచిత ప్రచారం మరోసారి తీవ్ర వివాదానికి దారి తీసింది. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా పవన్‌ను లక్ష్యంగా చేసుకుని అసభ్యకర వ్యాఖ్యలు, వికృత పోస్టులు చేయడం కొందరికి అలవాటుగా మారిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఇలాంటి ఘటనల్లో పలువురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసినప్పటికీ, కొందరి తీరు మాత్రం - మిగతా3లో



## ఉపాధి హామీ పేదల పని హక్కు

- జనవరి 5 నుంచి 'ఎంజీనరేగా బచావో అభియాన్' నిరసనలు
- ఉపాధి హామీ పథకం రద్దు పేద ప్రజలపై దాడి అని అభివర్ణించిన రాహుల్ గాంధీ
- కేంద్రం ఏకపక్ష నిర్ణయాలపై కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుందని వ్యాఖ్య
- మన దేశంలో పాలన వన్ మ్యాన్ షోగా మారిపోయింది

# లింక్ డాక్యుమెంట్లు లేకుండానే రుణాలు

## రాజధాని రైతులకు గుడ్‌న్యూస్

- రైతులకు 30 ఏళ్ల లింక్ డాక్యుమెంట్లు లేకుండానే రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు అంగీకరించారన్న కేంద్ర మంత్రి పెమ్మసాని
- రాజధాని రైతు సమస్యలపై సీఆర్డీఏ కార్యాలయంలో త్రిసభ్య కమిటీ సమావేశం
- 35వేల మంది రాజధాని పనుల్లో భాగస్వామ్యం
- రాజధాని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు



**అమరావతి**

లింకు డాక్యుమెంట్లు లేకుండానే రాజధానికి భూములిచ్చిన రైతులకు రుణాలు ఇచ్చేలా త్రిసభ్య కమిటీ బ్యాంకర్లను ఒప్పించింది. రాజధాని గ్రామాల్లో మౌలిక సదుపాయల కల్పనకు పనుల్ని జనవరి మొదటి వారం నుంచి ప్రారంభించాలని నిర్ణయించింది. నాన్ జరీబ్ భూములకు కూడా జరీబ్ భూముల లబ్ధినే ఇచ్చేందుకు కలెక్టర్ నేతృత్వంలో రాష్ట్ర స్థాయి కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా నిర్ణయం తీసుకోనున్నారు. భూసేకరణ భూముల్లో వచ్చిన రిటర్నబుల్ ప్లాట్స్?లో రైతులు మార్పు కోరితే అందుకనుగుణంగా లాటరీ పద్ధతిలో మార్పులు చేస్తామని మంత్రులు ప్రకటించారు. రాజధాని రైతు సమ్యలపై సీఆర్డీఏ కార్యాలయంలో రైతు సమస్యల పరిష్కారంపై త్రిసభ్య కమిటీ సమావేశం నిర్వహించారు. సమీక్షకు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ హాజరయ్యారు. దాదాపు 3గంటల పాటు వివిధ అంశాలపై చర్చించారు. రాజధానికి భూములిచ్చిన రైతులకు 30ఏళ్ల లింక్ డాక్యుమెంట్లు అడగకుండా రుణాలు ఇచ్చేలా - మిగతా3లో



## రాష్ట్రాభివృద్ధిని అడ్డుకునేలా

# సైకో చర్యలు

- రోడ్లపై ఉన్మాదుల్లా ప్రవర్తిస్తే వదిలేది లేదు
- నేరగాళ్లు, రౌడీషీటర్లపై ఉక్కుపాదం
- రాష్ట్రాభివృద్ధికి ఆటంకం కలిగించేందుకు వైఎస్సార్సీపీ నేతలు ఎంతకైనా దిగజారుతున్నారన్న హోంమంత్రి
- రాజకీయాలను అడ్డం పెట్టుకుని రౌడీయిజం చేస్తున్నారని వెల్లడి
- ఇలాగే రౌడీయిజం చేస్తే రాష్ట్ర బహిష్కరణ చేస్తామని హెచ్చరిక
- బహిరంగ ప్రదేశాల్లో జంతుబలి చేయడం నేరం
- వైఎస్సార్సీపీ నేతలు అనేకచోట్ల జంతుబలులు చేసి ఉన్మాదం చాటుకున్నారు

**అమరావతి**

రాష్ట్రాభివృద్ధికి ఆటంకం కలిగించేందుకు వైఎస్సార్సీపీ నేతలు ఎంతకైనా దిగజారుతున్నారని హోంమంత్రి అనిత విమర్శించారు. జంతు బలులు చేసి ఉన్మాదుల్లా తయారవుతున్నారని మండిపడ్డారు. జంతుబలులతో రక్తాభిషేకం చేస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చూస్తూ ఊరుకోబోమని - మిగతా3లో




## రవాణా టెక్నాలజీలో చైనా సంచలనం!

- రెండు సెకన్లలో 700 కి.మీ. వేగం...
- మాగ్లెవ్ టెక్నాలజీలో చైనా సరికొత్త ప్రపంచ రికార్డులు
- కేవలం రెండు సెకన్లలో గంటకు 700 కి.మీ వేగం అందుకున్న రైలు
- మరో ప్రయోగంలో గంటకు 800 కి.మీ వేగంతో దూసుకెళ్లిన మోడల్
- నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ డిఫెన్స్ టెక్నాలజీ ఆధ్వర్యంలో పరీక్షలు
- హైపర్‌లూప్, ఏరోస్పేస్ రంగాల్లో ఈ టెక్నాలజీ వినియోగంపై దృష్టి
- జపాన్ పేరిట ఉన్న పాత రికార్డులను అధిగమించిన చైనా

## పాకిస్థాన్ చరిత్రలోనే

# అతి పెద్ద మేధో వలస

- దేశాన్ని భారీగా వీడుతున్న వైద్య, ఇంజినీరింగ్, ఫైనాన్స్ నిపుణులు!
- నానాటికీ కుదేలవుతున్న పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ
- భవిష్యత్తుపై నమ్మకం కోల్పోతున్న విద్యావంతులు
- 2,144 శాతం పెరిగిన నర్సుల వలస
- ఇది 'బ్రెయిన్ డ్రెయిన్' కాదన్న ఆర్మీ చీఫ్ పై ప్రజల ఆగ్రహం
- రాజకీయ వ్యవస్థను సరిచేయాలన్న మాజీ సెనేటర్ ముస్తఫా



# 29 జిల్లాల స్థానంలో 28 జిల్లాలే!

-మొదటిపేజీ తరువాయి

ఈ మార్పులపై తుదినిర్ణయం తీసుకుని 31న తుది గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు సమాచారం. జనగణన సాంకేతిక ఇబ్బందుల దృష్ట్యా గ్రేటర్ విజయవాడ, గ్రేటర్ తిరుపతి ప్రతిపానలను ప్రస్తుతానికి వాయిదా వేశారు.

జిల్లాల పునర్విభజనపై స్వల్ప మార్పు చేర్పులతో ముందుకువెళ్లాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజన ప్రాథమిక నోటిఫికేషన్‌పై వ్యక్తమైన సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకుని తుది నోటిఫికేషన్ జారీ చేయాలని సూచించారు. గత నెల 27న జిల్లాల పునర్విభజనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసింది. కొత్తగా 3 జిల్లాలు, 5 రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుతో సహా వివిధ మార్పులపై నోటిఫికేషన్ విడుదల కాగా దీనిపై నెల రోజుల పాటు ప్రభుత్వం అభ్యంతరాలను స్వీకరించింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 927 అభ్యంతరాలు, సూచనలు రాగా వాటిపై క్యాంపు కార్యాలయంలో మంత్రులు అనగాని, అనిత, నారాయణలతో పాటు ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి కీలక సమీక్ష నిర్వహించారు.



### 29 జిల్లాల స్థానంలో 28 జిల్లాలే!

ప్రజాభిప్రాయానికే పెద్దపీట వేస్తూ జిల్లాల పునర్విభజనలో మార్పులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. గూడూరు ప్రజల అభిప్రాయం మేరకు గూడూరు నియోజకవర్గంలోని 5 మండలాలలను తిరిగి నెల్లూరు జిల్లాలోనే కలపాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. రైల్వే కోడూరును తిరుపతి జిల్లాలో, రాయచోటిని మదనపల్లి జిల్లాలో, రాజంపేట, సిద్ధవటం, ఒంటిమిట్టను కడప జిల్లాలో విలీనం చేయాలన్న అంశంపైనా కీలక చర్చ జరిగింది. దీనిపై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇదే జరిగితే గతంలో ఏర్పాటు కావాల్సి ఉన్న 29 జిల్లాల స్థానంలో 28 జిల్లాలే ఏర్పాటు కానున్నాయి. మదనపల్లి కేంద్రంగా ఏర్పాటయ్యే జిల్లాకు తిరిగి అన్నమయ్య జిల్లాగా పేరు పెట్టాలా లేక వేరేదైనానా అనే దానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు.

### రేపు మేరకు మార్పు చేర్పులపై నివేదిక

విస్తీర్ణపరంగా పెద్దదైన ఆదోనిని రెండు మండలాలుగా విభజించాలనే అభిప్రాయానికి వచ్చారు. అనకాపల్లి జిల్లాలోని నక్కపల్లి డివిజన్ బదులుగా అడ్డరోడ్డు జంక్షన్ డివిజన్ ఏర్పాటు చేయాలని సీఎం నిర్దేశించారు. మునగపాకను అనకాపల్లి డివిజన్‌లోనూ, అచ్యుతాపురంను అడ్డరోడ్డు జంక్షన్ డివిజన్‌లో చేర్చాలని సమావేశంలో నిర్ణయించారు. రంపచోడవరం కేంద్రంగా ఏర్పాటుకానున్న పోలవరం జిల్లాలో ఎటువంటి మార్పు చేయలేదు ప్రాథమిక నోటిఫికేషన్‌లో పేర్కొన్నట్టుగా యధావిధిగా కొనసాగించాలని సీఎం సూచించారు. మంత్రివర్గ ఉపసంఘం రేపు(ఆదివారం) మరోమారు సమవేశమై సీఎం ఆదేశాల మేరకు మార్పు చేర్పులపై నివేదిక రూపొందించి 29న జరిగే మంత్రివర్గ సమావేశం ముందుకు ప్రతిపాదనలు తీసుకురానుంది. గ్రేటర్ విజయవాడ, గ్రేటర్ తిరుపతి ప్రతిపానలపై చర్చను సాంకేతిక ఇబ్బందులతో వాయిదా వేసినట్లు మంత్రి నారాయణ తెలిపారు.

### నోటిఫికేషన్ ప్రకారం ఆ జిల్లా యదాతథం

రంపచోడవరం జిల్లాను ప్రాథమిక నోటిఫికేషన్ ప్రకారం యదాతథంగా కొనసాగించనున్నారు. ప్రాథమిక నోటిఫికేషన్ మేరకు ఇతర ప్రాంతాల్లో మార్పులు పరిశీలిస్తే శ్రీకాకుళం జిల్లాలోని నందిగం మండలాన్ని పలాస డివిజన్ నుంచి టెక్కలి డివిజన్‌కు మారనుంది. అనకాపల్లి జిల్లాలోని చీడికాడ మండలాన్ని నర్సీపట్నం డివిజన్ నుంచి అనకాపల్లి డివిజన్‌కు మార్చనున్నారు. కాకినాడ జిల్లాలోని సామర్లకోట మండలాన్ని కాకినాడ డివిజన్ నుంచి పెద్దాపురం డివిజన్‌కు, అద్దంకి రెవెన్యూ డివిజన్‌లోని అద్దంకి, బల్లికురవ, సంతమాగులూరు, జె. పంగులూరు, కొరిసపాడును ప్రకాశం జిల్లాలోకి మార్పు చేశారు.

### ఆ 5 మండలాలను ప్రకాశం జిల్లాకు

కనిగిరి రెవెన్యూ డివిజన్‌లోని మర్రిపూడి, పొన్నలూరు మండలాల్ని కందుకూరు రెవెన్యూ డివిజన్‌లోకి మార్చటంతో పాటు ప్రకాశం జిల్లాలో విలీనం చేయనున్నారు. కందుకూరు డివిజన్‌లోని 5 మండలాలను ప్రకాశం జిల్లాకు మార్చడంతో పాటు కందుకూరు డివిజన్‌లోని మిగిలిన రెండు మండలాలు అయిన వరికుంటపాడు, కొండాపురం మండలాలను కావలి డివిజన్‌లోకి మార్పులు ప్రతిపాదించారు. పలమనేరు డివిజన్ లోని బంగారుపాలెం మండలాన్ని చిత్తూరు డివిజన్‌కు, చిత్తూరు జిల్లా పలమనేరు రెవెన్యూ డివిజన్‌లోని చౌడేపల్లి, పుంగనూరును మదనపల్లి రెవెన్యూ డివిజన్‌కు మార్చనున్నారు.

### సత్యసాయి జిల్లాలో కొత్తగా మడకశిర

చిత్తూరు జిల్లా పలమనేరు రెవెన్యూ డివిజన్‌లోని సదుం, సోమలను మదనపల్లి జిల్లాలోని పీలేరు రెవెన్యూ డివిజన్‌కు మారనుంది. శ్రీ సత్యసాయి జిల్లాలో కొత్తగా మడకశిర రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కానుంది. కదిరి రెవెన్యూ డివిజన్‌లోని ఆమదగురు మండలాన్ని పుట్టపర్తి రెవెన్యూ డివిజన్‌లో విలీనం చేయటంతో పాటు పుట్టపర్తి రెవెన్యూ డివిజన్‌లోని గోరంట్ల మండలాన్ని పెనుకొండ రెవెన్యూ డివిజన్‌లో చేర్చాలని సమావేశంలో నిర్ణయించారు. ప్రాథమిక నోటిఫికేషన్?లో ఉన్న ఈ ప్రాంతాల్లో ఎలాంటి మార్పు ఉండదు. మార్పుచేర్పుల తర్వాత ఈ డిసెంబర్ 31న తుది నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేయనుంది. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జనాభా సర్వే పూర్తైన తర్వాత గ్రేటర్ విజయవాడ, గ్రేటర్ తిరుపతి ఏర్పాటు ప్రదిపాదనలపై ప్రభుత్వం ముందుకెళ్లనుంది.

# ఆదోని పీపీపీ మిస్టరీ...

**కర్నూలు :** ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్వహణను పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ పద్ధతిలో అప్పగించాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయం ఇప్పుడు అనూహ్య మలుపు తిరిగింది. ఒకవైపు ప్రతిపక్ష వైసీపీ హెచ్చరికలు, మరోవైపు ఇన్వెస్టర్ల నిరాసక్తి నడుమ మెడికల్ కాలేజీలపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఈ వ్యవహారంలో తాజాగా కిమ్స్ పేరిట జరిగిన ప్రచారం, ఆపై వచ్చిన ఖండన గందరగోళానికి దారితీసింది. ఆదోని మెడికల్ కాలేజీకి దాఖలైన ఏకైక టెండరు చుట్టూ ఇప్పుడు అంతుచిక్కని ప్రశ్నలు ముసురుకున్నాయి.రాష్ట్రవ్యాప్తంగా పీపీపీ విధానంలో నిర్వహణకు ప్రభుత్వం ఆహ్వానించిన టెండర్లలో, కర్నూలు జిల్లా ఆదోని మెడికల్ కాలేజీకి మాత్రమే స్పందన లభించింది. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ వైద్య సంస్థ కిమ్స్ ఈ బిడ్‌ను దాఖలు చేసిందని మీడియాలో కథనాలు వెలువడ్డాయి. మిగిలిన మూడు కాలేజీలైన మార్కాపురం, మదనపల్లె, పాడేరులకు ఎవరూ ముందుకు రాకపోవడంతో, కనీసం ఒక్క కాలేజీకైనా ప్రముఖ సంస్థ ఆసక్తి చూపించిందని ప్రభుత్వం ఊపిరి పీల్చుకుంది.కానీ, ఈ వ్యవహారంలో ఒక షాకింగ్ ట్విస్ట్ చోటుచేసుకుంది. స్టాక్ మార్కెట్‌లో లిస్టయిన, డాక్టర్ భాస్కరరావు నేతృత్వంలోని ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రుల చె?న్ కృష్ణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఈ వార్తలను ఖండించింది. ఆదోని మెడికల్ కాలేజీ టెండరుతో తమకు ఎలాంటి సంబంధం లేదని, తాము బిడ్ దాఖలు చేయలేదని సంస్థ స్పష్టమైన ప్రకటన విడుదల చేసింది. తమది లిస్టెడ్ కంపెనీ అని, ఏదైనా నిర్ణయం తీసుకుంటే స్టాక్ ఎక్స్ఛేంజీలకు అధికారికంగా తెలియజేస్తామని వెల్లడించింది.హైదరాబాద్ కిమ్స్ సంస్థ ప్రకటనతో ఇప్పుడు కొత్త సందేహాలు మొదలయ్యాయి. ఆదోని కాలేజీకి టెండర్ వేసింది ఎవరు? ఒకవేళ పేరులో సారూప్యత ఉన్న వేరే ఏదైనా చిన్న సంస్థ టెండర్ వేసిందా? లేక ప్రభుత్వ వర్గాలే కిమ్స్ పేరును తెరపైకి తెచ్చాయా? అనే చర్చ ఇప్పుడు వైద్య వర్గాల్లో జోరుగా సాగుతోంది. ఒకవేళ చిన్న సంస్థ టెండర్ వేసి ఉంటే, దానికి మెడికల్ కాలేజీని నిర్వహించే ఆర్థిక, సాంకేతిక సామర్థ్యం ఉందా అనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న.ఈ మొత్తం ఎపిసోడ్‌ను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తమ రాజకీయ విజయంగా అభివర్ణిస్తోంది. నాలుగు కాలేజీలకు గాను మూడింటికి అసలు టెండర్లే రాకపోవడం, వచ్చిన ఒక్కటి




కూడా వివాదాస్పదం కావడానికి తమ అధినేత వైఎస్ జగన్ చేసిన హెచ్చరికలే కారణమని ఆ పార్టీ నేతలు విశ్లేషిస్తున్నారు. "ప్రభుత్వం మారితే పీపీపీ ఒప్పందాలను రద్దు చేస్తాం, ఆస్తులను స్వాధీనం చేసుకుంటాం" అని జగన్ గతంలో ఇన్వెస్టర్లను గట్టిగా హెచ్చరించారు.ఈ హెచ్చరికల నేపథ్యం లోనే బడా కార్పొరేట్ సంస్థలు వెనకడుగు వేశాయని, వేల కోట్ల పెట్టుబడి పెట్టి రేపు ప్రభుత్వం మారితే ఇబ్బందులు ఎదుర్కోవడం ఎందుకన్న ఉద్దేశంతోనే టెండర్లకు దూరంగా ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం కేవలం నిర్వహణ బాధ్యతలను మాత్రమే ఇస్తామని చెబుతున్నా, భవిష్యత్తులో వచ్చే చిక్కులను దృష్టిలో ఉంచుకుని ఇన్వెస్టర్లు వెయిట్ అండ్ సీ ధోరణిని అవలంబిస్తున్నారు. మరోవైపు, టెండర్ల ప్రక్రియ ఆశించిన స్థాయిలో లేకపోయినా, పీపీపీ విధానంపై వెనక్కు తగ్గేది లేదని ఏపీ ప్రభుత్వం సంకేతాలు ఇస్తోంది. గుజరాత్ మోడల్‌ను అధ్యయనం చేసిన అనంతరం, మెడికల్ కాలేజీల నిర్వహణ భారం ప్రభుత్వంపై పడకుండా ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెబుతోంది. దీనికి తోడు, కేంద్ర ప్రభుత్వం కూడా పీపీపీ ప్రాజెక్టులకు అండగా నిలుస్తోంది. ఇటీవల కేంద్రం పీపీపీ ప్రాజెక్టులకు దీర్ఘకాలిక రుణ సహాయం అందించేందుకు సుముఖత వ్యక్తం చేయడంతో, ఏపీ సర్కార్ మరింత ఉత్సాహంగా ఉంది. కేంద్రం నుంచి వచ్చే ఆర్థిక వెసులుబాటుతో మరిన్ని ప్రాజెక్టులను ఇదే బాటలో నడిపించాలని ప్రభుత్వం యోచిస్తోంది. అయితే, ప్రస్తుత టెండర్ల వైఫల్యం ప్రభుత్వానికి ఒక హెచ్చరికలా మారింది.మొత్తానికి ఏపీ మెడికల్ కాలేజీల పీపీపీ వ్యవహారం ఇప్పట్లో కొలిక్కి వచ్చేలా కనిపించడం లేదు. ఆదోని టెండర్ వేసిన అసలు సంస్థ ఎవరనేది బయటకు వస్తే గానీ ఈ మిస్టరీ వీడదు. మరోవైపు, మిగిలిన కాలేజీల కోసం ప్రభుత్వం నిబంధనలు సడలించి మళ్లీ టెండర్లు పిలుస్తుందా? లేక ప్రతిపక్షాల డిమాండ్ మేరకు ప్రభుత్వమే సొంతంగా నిర్వహిస్తుందా? అనేది వేచి చూడాలి. ఏది ఏమైనా, పేదలకు అందాల్సిన వైద్యం, విద్యార్థులకు అందాల్సిన విద్య ఈ రాజకీయ, వాణిజ్య చదరంగంలో నలిగిపోకూడదన్నదే సామాన్యుడి ఆకాంక్ష.

## పరుగుల పెడుతున్న రాఫ్ట్ ఫౌండేషన్ పనులు

**విజయవాడ :** నవ్యాంధ్ర రాజధాని అమరావతి నిర్మాణంలో మరో చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. రాష్ట్ర హైకోర్టు శాశ్వత భవన నిర్మాణానికి సంబంధించి అత్యంత కీలకమైన రాఫ్ట్ ఫౌండేషన్ పనులను పురపాలక శాఖ మంత్రి నారాయణ అధికారికంగా ప్రారంభించారు. ప్రత్యేక పూజల అనంతరం నిర్మాణ సంస్థ ప్రతినిధులతో కలిసి ఆయన ఈ పనులకు శ్రీకారం చుట్టారు. గత ప్రభుత్వం చేసిన అవకతవకల వల్ల అమరావతి పనులు నిలిచిపోయాయని, ఇప్పుడు మళ్లీ రెట్టింపు వేగంతో రాజధానిని నిర్మిస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి నారాయణ తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత ఆర్కిటెక్చర్ సంస్థ నార్మన్ ఫోస్టర్స్ అండ్ పార్టనర్స్ రూపొందించిన అద్భుతమైన డిజైన్‌తో ఈ హైకోర్టు భవనం రూపుదిద్దుకుంటోంది. మొత్తం బేస్‌మెంట్, గ్రౌండ్ , 7 అంతస్తుల విధానంలో ఐకానిక్ భవనంగా దీనిని నిర్మిస్తున్నారు. సుమారు 21 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో , 52 కోర్టు హాల్స్‌తో ఈ భవనం నిర్మితమవుతోంది. 2, 4, 6 అంతస్తుల్లో కోర్టు హాళ్లు ఉండగా, 8వ అంతస్తులో ప్రధాన న్యాయమూర్తి కోర్టును ఏర్పాటు చేయనున్నారు. ఈ భారీ భవనం కోసం దాదాపు ×45,000 టన్నుల స్టీల్‌ను వినియోగిస్తుండటం విశేషం.ఈ భవన నిర్మాణంలో రాఫ్ట్ ఫౌండేషన్ అనేది అత్యంత కీలకం. సాధారణంగా చిన్న భవనాలకు విడివిడిగా పిల్లర్లు వేస్తారు. కానీ, హైకోర్టు వంటి భారీ భవనాలు, ఐకానిక్ స్ట్రక్చర్స్ నిర్మించేటప్పుడు భవనం మొత్తం బరువును నేల అంతటా సమానంగా పంపిణీ చేయడానికి ఒక పెద్ద కాంక్రీట్ స్లాబ్‌ను పునాదిగా వేస్తారు. దీనినే 'రాఫ్ట్' లేదా 'మ్యాట్' ఫౌండేషన్ అంటారు. నేల స్వభావం మెత్తగా ఉన్నప్పుడు లేదా భవనం బరువు విపరీతంగా ఉన్నప్పుడు, భవనం కుంగిపోకుండా ఉండటానికి ఈ పద్ధతిని ఉపయోగిస్తారు. ఇది భవనానికి అపారమైన స్థిరత్వాన్ని , పటుత్వాన్ని ఇస్తుంది.రాజధానిలో నిర్మిస్తున్న 7 ఐకానిక్ భవనాల్లో హైకోర్టు ఒకటి. దీనిని 2027 చివరి నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## లింక్ డాక్యుమెంట్లు లేకుండానే రుణాలు

-మొదటిపేజీ తరువాయి

చేయాలన్న త్రిసభ్య కమిటీ ప్రతిపాదనలు బ్యాంకర్లు అంగీకారం తెలిపారు.
రిటర్నబుల్ ప్లాట్లకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు ఒప్పుకున్నారు

### 35వేల మంది రాజధాని పనుల్లో భాగస్వామ్యం

రిటర్నబుల్ ప్లాట్లకు సంబంధించి సీఆర్డీఏ ఇచ్చే డాక్యుమెంట్ ఆధారంగానే రుణాలు ఇచ్చేందుకు ఒప్పుకున్నారని త్రిసభ్య కమిటీ వెల్లడించింది. అలాగే రాజధాని నిర్మాణ పనుల్లో దాదాపు 10వేల మందికి ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని సమావేశంలో త్రిసభ్య కమిటీ నిర్ణయించింది. కాంట్రాక్ట్ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకుని ఇప్పటి వరకూ 1600 మందికి ఉపాధి కల్పిస్తున్నారు. రానున్న రోజుల్లో 35వేల మంది రాజధాని పనుల్లో భాగస్వామ్యమయ్యే అవకాశం ఉన్నందున నైపుణ్య శిక్షణ ద్వారా వారికి ఉపాధి లభించేలా కాంట్రాక్ట్ సంస్థలతో అవగాహన కుదుర్చుకుని ముందుకెళ్లానని నిర్ణయించారు.

### రాజధాని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు

జరీబ్ భూముల సమస్యపై సర్వే పూర్తైనందన, కమిటీ నివేదిక ఆధారంగా రైతులకు న్యాయం చేయనున్నట్లు మంత్రులు వెల్లడించారు. కలెక్టర్, జాయింట్ కలెక్టర్?తో పాటు గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్?తో కలిపి ఐదు మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసి వారిచ్చే నివేదిక ఆధారంగా తదుపరి నిర్ణయం తీసుకోనున్నారు. లంక భూముల రిజిస్ట్రేషన్?కు సంబంధించి ఇంకా నమోదు చేసుకోవాల్సి ఉన్న 277 మంది త్వరగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అసైన్డ్ భూములకు సంబంధించి న్యాయ పరంగా తలెత్తే ఇబ్బందులు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. రాజధాని గ్రామాల్లో మౌలిక సదుపాయాలకు సంబంధించి డీపీఆర్?లు పూర్తైనందున మొదటి వారంలో పనులు ప్రారంభించాలని నిర్ణయించారు. గన్నవరం విమానాశ్రయం భూములకు సంబంధించి వచ్చిన మూడు ప్రతిపాదనలు చర్చించి భూ యాజమాలతో మాట్లాడి నిర్ణయం తీసుకోనున్నారు. "రైతులకు 30ఏళ్ల లింక్ డాక్యుమెంట్లకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు అంగీకరించారు. రిటర్నబుల్ ప్లాట్లకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు ఒప్పుకున్నారు. రాజధాని పనుల్లో దాదాపు 10వేల మందికి ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. కాంట్రాక్ట్ సంస్థల ఒప్పందంతో 1,600మందికి ఉపాధి కల్పించాం. యువతకు నైపుణ్య శిక్షణతో ఉపాధి పొందేలా కాంట్రాక్ట్ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకున్నాం. రైతు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. జరీబ్ భూముల సమస్యలపై సర్వే పూర్తి చేశాం. కమిటీ నివేదిక ఆధారంగా జరీబ్ భూమి రైతులకు న్యాయం చేస్తాం. లంక భూముల రిజిస్ట్రేషన్‌కు దరఖాస్తులు చేసుకోవాలని కోరుతున్నాం. అసైన్డ్ భూములకు న్యాయ పరమైన ఇబ్బందుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం."

### ఆ అంశంపై చట్టపరంగా సాధ్యాసాధ్యాలు

ప్రతీ గ్రామంలో కమ్యూనిటీ హాల్, స్మశానాల ఏర్పాటు ప్రక్రియకు త్రిసభ్య కమిటీ చర్యలు చేపట్టింది. పది సెంట్లు కంటే తక్కువ ప్లాట్లు ఉన్నవాళ్లు 415 మంది ఉన్నందున వారి సమస్యల పరిష్కారానికి దృష్టి సారించింది. 2013 కంటే ముందు భూములు ఇచ్చిన రైతులు కూడా తమను ల్యాండ్ పూలింగ్ కింద పరిగణించమని అడుగుతున్న అంశంపై చట్టపరంగా సాధ్యాసాధ్యాలు పరిశీలించారు. వీధి పోటు భూములకు సంబంధించి రైతులు కోరుతున్న రెండు అంశాలు పరిగణనలోకి తీసుకున్నారు. జగన్ ప్రభుత్వం తొలగించిన 4వేల పైచిలుకు పింఛన్లను పునరుద్ధరించేందుకు దరఖాస్తులు స్క్రూటినీ చేపట్టారు. రాజధానికి భూమి ఇచ్చిన వారికి హెల్త్ కార్డులు ఇచ్చే అంశంపై కసరత్తు జరుగుతోందని నేతలు తెలిపారు. ఎన్8 సమావేశంలో అనారోగ్యంతో చనిపోయిన రైతు రామారావు పట్ల వైఎస్సార్సీపీ శవరాజకీయాలు దుర్మార్గమని మండిపడ్డారు. రామారావు కుటుంబసభ్యుల మనోభావాలు దెబ్బతీసేలా వైఎస్సార్సీపీ చేసే శవరాజకీయాలను తీవ్రంగా ఖండించారు. మరోవైపు మల్కాపురం, వెంకటాపురం గ్రామాల్లో స్మశానాలు లేని విషయాన్ని గుర్తించిన కమిటీ మరికొన్ని ప్రాంతాల్లో బరెల గ్రౌండ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.

## వృద్ధురాలిని కలిసిన పవన్ కల్యాణ్ పై అనుచిత పోస్టు.. కఠిన చర్యలు తీసుకోవాలన్న జనసేన

-మొదటిపేజీ తరువాయి

మారడం లేదు. తాజాగా గుంటూరు జిల్లా ఇప్పటంలో పవన్ కల్యాణ్ ఓ వృద్ధురాలిని కలిసిన సందర్భానికి సంబంధించిన ఫొటోలను వక్రీకరించి, అసభ్యకర భావాలతో సోషల్ మీడియాలో పోస్టు చేయడం తీవ్ర కలకలం రేపింది. ఆ ఫొటోలను చూసిన జనసేన నేతలు, కార్యకర్తలు, పవన్ అభిమానులు ఒక్కసారిగా ఆగ్రహావేశాలకు గురయ్యారు. పవన్ మానవతా భావాన్ని, ఆయన వ్యక్తిత్వాన్ని దిగజార్చేలా చేసిన ఈ చర్యపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ఇటీవల గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఇప్పటంలోని వృద్ధురాలు ఇండ్ల నాగేశ్వరమ్మను పవన్ స్వయంగా కలిసిన విషయం తెలిసిందే. ఆ సందర్భంగా పవన్ ఆమె కాళ్లకు నమస్కరించి, మాతృభావంతో ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. అంతేకాదు, వృద్ధురాలికి తక్షణ సహాయంగా రూ.50 వేల ఆర్థిక సాయం, ఆమె మనవడి చదువుకు రూ.లక్ష అందించి, భవిష్యత్తులోనూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పవన్ చేసిన ఈ మానవీయ చర్యకు ఆ వృద్ధురాలు భావోద్వేగానికి గురై ఆనందం వ్యక్తం చేశారు. అయితే ఓ వ్యక్తి, ఆ ఫొటోలను అనుచిత వ్యాఖ్యలతో సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం సంచలనంగా మారింది. నిందితుడిని గుంటూరు జిల్లాకు చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. ఈ చర్యను మహిళల పట్ల, వృద్ధుల పట్ల గౌరవం లేని దుర్మార్గ చర్యగా జనసేన నేతలు అభివర్ణిస్తున్నారు. ఈ వ్యవహారంపై జనసేన కార్యకర్తలు వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పవన్‌పై మాత్రమే కాదు, వృద్ధురాలి గౌరవాన్ని కూడా కించపరిచేలా చేసిన ఈ పోస్టులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## రాష్ట్రాభివృద్ధిని అడ్డుకునేలా సైకో చర్యలు

-మొదటిపేజీ తరువాయి

హెచ్చరించారు. జగన్ జన్మదినం సందర్భంగా రాష్ట్రంలో పలుచోట్ల ఆ పార్టీ నేతలు మూగజీవాల్ని బలి ఇచ్చి చేసిన రక్తాభిషేకంపై మండిపడ్డారు. రోడ్లపైకి వచ్చి కత్తులు పట్టుకుని తిరిగితే కఠిన చర్యలు తప్పవన్నారు. రక్తాభిషేకం చేసిన వాళ్లంతా కటకటాల్లో ఉన్నారని చెప్పారు. చిన్న పిల్లలను కూడా సైకోలు, ఉన్మాదుల్లా తయారు చేస్తున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. టీనేజ్ పిల్లల జీవితాలతో ఆటలు ఆడుకుంటున్నారని చెప్పారు. వైఎస్సార్సీపీ శ్రేణులు ఏం చేసినా ఆ పార్టీ నాయకుడు నోరు తెరిచి తప్పని చెప్పడం లేదన్నారు. మంగళగిరిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు.

**ఇక్కడ ఉంది సీఎం సీబీఎన్ :** రాజకీయ ముసుగులో యువత భవిష్యత్తును నాశనం చేయాలనుకుంటున్న జగన్ అసలు మనిషేనా అని హోంమంత్రి వంగలపూడి అనిత ధ్వజమెత్తారు. ఇష్టానుసారం వ్యవహరిస్తే ఇక్కడ ఉంది సీఎం సీబీఎన్ అని జగన్ గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. జంతు బలిలో పాల్గొన్నవారు, కత్తులు పట్టి రోడ్డు ఎక్కినవారంతా ఈరోజు రిమాండ్?లో ఉన్నారని హోంమంత్రి తెలిపారు. ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తామంటే అరికట్టేందుకు పోలీస్ శాఖ సైతం తేల్చుకునేందుకు సిద్ధంగా ఉందని తేల్చిచెప్పారు.

**ఆడపిల్లల జోలికి వస్తే అంతే :** గతంలో మాదిరి నిందితులకు ముసుగు వేయకుండా వారిని అందరి ముందు బహిర్గతం చేస్తామని మంత్రి అనిత వెల్లడించారు. ఆడపిల్లల జోలికి వస్తే రోడ్డుపై నడిపించి స్టేషన్?కు తీసుకెళ్తామని హెచ్చరించారు. శృతి మించి ప్రవర్తిస్తే రాష్ట్ర బహిష్కరణకు వెనుకాడమని వ్యాఖ్యానించారు. ఫ్యాక్షన్ సినిమా చూసినట్లుగా వైఎస్సార్సీపీ వికృత చేష్టలు ఉన్నాయని, నేతల్ని ఉన్మాదుల్లా ఆపార్టీ నాయకుడు ఎలా తయారు చేస్తున్నాడో ప్రజలు గమనించాలని సూచించారు. జగన్ ఆదేశాలతోనే ఈ తరహా కార్యక్రమాలు జరిగాయా? అని మంత్రి అనిత ప్రశ్నించారు. గర్భిణీ స్త్రీని కాలుతో తన్నే ఉన్మాదుల్ని ఏమనాలని మండిపడ్డారు. రాజకీయ ముసుగులో రౌడీయిజం అడ్డంపెట్టుకునే చేసే కుట్రలు స్పష్టమవుతున్నాయని తెలిపారు. అధికారంలో ఉండగా గంజాయ్?ని ప్రోత్సహించిన జగన్ యువత భవిష్యత్తుని నాశనం చేశారని అనిత ఆక్షేపించారు. తాజా వికృత చేష్టలతో 18ఏళ్ల లోపు యువత జీవితాల్ని నాశనం చేయటమే జగన్ పనిగా పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. " బహిరంగ ప్రదేశాల్లో జంతుబలి చేయడం నేరం. వైఎస్సార్సీపీ నేతలు అనేకచోట్ల జంతుబలులు చేసి ఉన్మాదం చాటుకున్నారు. తమ పార్టీ నేతలు ఏం చేసినా ఆ పార్టీ నాయకుడు నోరు తెరిచి తప్పని చెప్పలేదు. జగన్ ఫ్లెక్సీలకు రక్తాభిషేకం చేయడం ఉన్మాదం కాదా?. వచ్చే ఎన్నికల్లో గెలిస్తే మీ పరిస్థితి ఇదేనంటూ నినాదాలు ఇవ్వడం దారుణం. రాజకీయాలను అడ్డం పెట్టుకుని రౌడీయిజం చేస్తున్నారు. రాష్ట్రాభివృద్ధికి ఆటంకాలు కలిగించేందుకు కుట్రలు చేస్తున్నారు.

# బాలికల మద్రస కు లక్ష రూపాయలు విరాళం





### విద్యతోనే బాలికలు ఆత్మ విశ్వాసంతో ముందుకు

### సాగలి కోట్ల సూర్య

**డోన్ ప్రజా జ్యోతి :** పట్టణంలోని శ్రీరామ్‌నగర్‌లో ఉన్న ఉమర్ బిన్ ఖతాబ్ మస్జిద్ సమీపంలో ఆల్ మైనారిటీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించబడుతున్న బాలికల మద్రాస ఫౌండేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డోన్ శాసనసభ్యులు గౌరవనీయులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి హాజరై, ఫౌండేషన్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. మద్రసా నిర్వహణ, విద్యా సదుపాయాల అభివృద్ధి మరియు విద్యార్థుల శ్రేయస్సు కోసం ఉపయోగించుకునే విధంగా ఎమ్మెల్యే 1 లక్ష రూపాయలను విరాళంగా ప్రకటించారు. ఈ ప్రాంతంలోని మైనారిటీ విద్యా పురోగతికి తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ బాలికల విద్య సమాజ అభివృద్ధికి మూలాధారమని, విద్యతోనే బాలికలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగగలరని పేర్కొన్నారు. ఇటువంటి మద్రాసలు విద్యతో పాటు నైతిక విలువలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మస్జిద్ కు కమిటీ సభ్యులు, మద్రాస నిర్వాహకులు, సామాజిక కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ముక్కోటిఏర్పాట్లుపూర్తి...

# ఈనెల29న తెప్పోత్సవం...

### భక్తులకు శ్రీసీతారాముల దర్శన భాగ్యం...

### తరించండి పునీతులు కండీ...

### శ్రీరామగిరిదేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు...

**వి.ఆర్.పురం,డిసెంబర్27(ప్రజా జ్యోతి) :** ముక్కోటివైకుంఠ ఏకాదశి తెప్పోత్సవం ఏర్పాట్లు భక్తుల సౌకర్యార్థం పాలక మండలి సభ్యుల సహకారంసర్పంచ్ పులి సంతోష్ కుమార్, సహకారంతో!ఏర్పాట్లుఅద్భుతంగా చేశామని,ముక్కోటి వైకుంఠ ఏకాదశి తెప్పోత్సవం చూతమురారండని,శ్రీరామగిరి దేవస్థానం,శ్రీసీతారాముల,ఆలయ చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు, చెప్పారు. శనివారం ప్రజా జ్యోతి,ప్రతినిధితో మాట్లాడుతూ, గత సంత్సరం ఊహించిన దానికంటే భక్తులు భారీగా తరలివచ్చారని,దానిని దృష్టిలో పెట్టుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలుపాటిస్తున్నామని వివరించారు. శబరి,గోదావరి సంఘమ సమీపంలోని శ్రీరామగిరి,




కొండపై శ్రీసీతారాముల కొలువైఉన్న సందర్భంముక్కోటి ఏకాదశి పవిత్రమైనరోజు భక్తులకు దర్శనంకోసం తెప్పోత్స వఏ ర్పాట్లు చేశామని తెలిపారు. శ్రీరామగిరి గ్రామంలోజరిగే ముక్కో టిఏకాదశి తెప్పోత్సవ కార్యక్రమానికి కూనవరం, చింతూ రు,నుండి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి దర్శనం చేసుకొంటారని ఆయన చెప్పారు. ఈ నెల29వ తారీకున సా యంత్రం స్వామివారు ఊరేగింపుగా వస్తారని వివరించారు. 30వతా రీకునఉత్తరద్వారదర్శనం,ఊరేగింపు నిర్వహిస్తామని,తదనంతరం శ్రీ సీతారాముల కార్యక్రమాలు ముగుస్తాయని వివరించారు.



# గుండాల గ్రామంలో భూమి పూజా కార్యక్రమంలో కోట్ల



**డోన్ ప్రజా జ్యోతి :** మండలంలోని గుండాల గ్రామంలో రూ.1 కోటి 80 లక్షల వ్యయంతో నిర్మించబడుతున్న పంప్ హౌస్, చెక్ డ్యామ్ నుండి కొత్త బురుజు, చిన్న పుద్దిళ్ళ గ్రామాలకు పైప్‌లైన్ ద్వారా లిఫ్ట్ ఇరిగేషన్ నీటిని అందించేందుకు చేపట్టిన పనుల భూమి పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవనీయులు డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి హాజరై భూమి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ, ఈ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా రైతులకు సాగునీటి సమస్యలు తొలగిపోతాయని, వ్యవసాయాభివృద్ధికి ఇది ఎంతో దోహదపడుతుందని అన్నారు. చెక్ డ్యామ్ ద్వారా నిల్వ చేసిన నీటిని సమర్థవంతంగా వినియోగించి గ్రామాలకు సరఫరా చేయడం వల్ల పంటల దిగుబడి పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల




### డిసెంబర్ 27 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్

ప్రొద్దుటూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామం నందు ప్రభుత్వం నుంచి మంజూరు అయిన రోడ్లను త్వరితగతిన పూర్తి చేయాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించడం జరిగింది. ప్రతి గ్రామంలో ఇల్లు లేని ప్రతి పేదవానికి ఇల్లు మంజూరు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులను ఆదేశించడం జరిగింది. రెవెన్యూ సమస్యలపై ప్రజలకు త్వరితగతిన పరిష్కారం చేయాలని తహశీల్దార్ ని ఆదేశించిన ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సూర్యనారాయణ రెడ్డి, ఎమ్మార్వో గంగయ్య ,మండల ఇంచార్జి అధ్యక్షుడు మరియు గోపవరం ఎంపీటీసీ దస్తగిరి రెడ్డి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రీ-సర్వేతో భూ సమస్యలకు పరిష్కారం

### - తహసీల్దార్ సంజీవ రెడ్డి



**దువ్వూరు,డిసెంబరు 27 ( ప్రజా జ్యోతి ) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ సర్వేతో గ్రామాలలో ఎన్నో దశాబ్దాల నుంచి ఉన్న భూ సమస్యలు పరిష్కారం అవుతాయని రైతులు దగ్గరుండి తమ భూములను సర్వే చేయించుకోవాలని తహసీల్దార్ సంజివ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని జిల్లెల సచివాలయంలో రైతులతో సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ జనవరి 2వ తేది నుంచి జిల్లెల, మాచనపల్లె రెవెన్యూ గ్రామాలలో రీసర్వే మొదలవుతుందని,అలాగే రైతులు అందుబాటులో ఉండాలని తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే ఉప తహసీల్దార్ కరీముల్లా, మండల సర్వేయర్ మదన్ మోహన్ రెడ్డి, ఆర్ఐ జాన్సన్, వీఆర్వో రవీంద్రుడు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మీ!చదువులకు మా!భాధ్యత

### ప్రభుత్వ పాఠశాలలోచేర్పించండి

### నాణ్యమైన విద్య మేమందిస్తాం

### ఉమ్మడివరం పాఠశాల ఉపాధ్యాయులు నూనె ప్రసాద్



**వి.ఆర్.పురం,డిసెంబర్27(ప్రజా జ్యోతి) :** గ్రామస్థాయిలో విద్య బలో పేతం ఐతేనే విద్యార్థులు ఉన్నతమైన స్తానంసాధించగరని, అందరూచదవాలి, అం దరూ ఎదగాలి!మీపిల్లల భాధ్యత మాదేనని,ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైనవిద్య అందిస్తామని ఉపాధ్యా యులు,నూనె ప్రసాద్, సూచిం చారు. ఉమ్మడివరం ప్రభుత్వం పాఠశాలల్లో ప్రైవేటు స్కూల్లోలేని!అద్భుతమైన పెర్ఫార్మెన్స్ ఇక్కడ విద్యార్థినీ విద్యార్థుల ప్రత్యేకత. మంచి క్రమశిక్షణ,పాఠశాల ఆవరణలో పరిశుభ్రత,ఆటస్థలం, నీటిపంపు, స్కూల్లోఫర్నీ చర్,స్టూడెంట్స్ కి విద్యాబోధన,ఇలా చెప్పుంటూ పోతే ఎన్నో ప్రత్యేకతలు ఈ పాఠశా లసొంతం. మంచి పుస్తకం తెరచిన దేవాలయం,విద్యార్థినీ విద్యార్థులను తీర్చిదిద్ద డంలో ఉపా ద్యాయులు చూపుతున్న శ్రద్ద అభినందనీయం, గ్రామస్తులు,విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు కొనియాడుతున్నారు. ఉపాధ్యాయులు సేవలవల్లే గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్య సాధ్య మవుతుందని,గ్రామస్తులు, విద్యావంతులు, ప్రముఖులు,అభిప్రాయం వ్యక్తం చేస్తు న్నారు. ఇలా ఎన్నో ప్రత్యేకతల నడుమ చిన్న పాఠశాలలో చిన్నపిల్లలకు అద్భుతమైన విద్యాల యంగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను అభినదించాల్సిందే!

# వినియోగదారులకు అవగాహనే రక్షణ చట్టం




**గుంతకల్లు డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి):** స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో ఈరోజు కేంద్ర ప్రభుత్వ పథకమైన పీఎం ఉష సౌజన్యంతో, వినియోగదారుల రక్షణ చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రిన్సిపాల్ డా. ఎ లక్ష్మయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డా. జి పవన్ కుమార్, వాణిజ్య దాపతులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పత్తికొండ,విద్యార్థ లకు వినియోగదారుల రక్షణ చట్టం గురించిన అవగాహన కల్పిస్తూ, వినియోగదారుడుగా ఏదైనా సమస్య వచ్చినట్లయి తే ఏ విధంగా ఫిర్యాదు చేయా లో, ఎక్కడ ఫిర్యాదు చేయాలో తెలియజేయడం జరిగింది. విశిష్ట అతిథిగా విచ్చేసిన, జి పి తిమ్మారెడ్డి, అడ్వకేట్, విద్యార్థ లకు వినియోగదారు లక్ష్యం చట్టం 1986 మరియు 2019 ల మధ్య గల వ్యత్యాసాన్ని వివరించడం జరిగింది. అలాగే తన స్వీయ అనుభవంలో ఎదుర్కొన్న అనేక అంశాలను కూడా తెలియజేయడం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ, కళాశాలకు విచ్చేసిన అతిధులకు ధన్యవాదాలు తెలియజేస్తూ, వారు తెలియజేసిన విషయా లను అవగాహన చేసుకుని నిత్యజీవితంలో వినియోగదా రులుగా ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుకోవా లని విద్యార్థులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ మరి యు పీఎం ఉష కోఆర్డినేటర్ ఏ రవిశంకర్ శర్మ, వాణిజ్య విభా గాధిపతి డాక్టర్లు రాఘవేంద్ర ప్రసాద్, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ క్వార్డినేటర్ వాణిశ్రీ, కళాశాల కన్స్యూమర్ సెల్ కోఆర్డినేటర్ కె రాజశేఖర్, అధ్యాపకులు ఎన్ఏ అల్తాఫ్, బి శివ ప్రసాద్, జాకీర్ హుస్సేన్, ఎన్ నారాయణ, డా. సి బాలకృష్ణ మరియు అధ్యాపకేతర బృందం పాల్గొనడం జరిగింది.

## బద్రి రామారావును పరామర్శించిన మాజీ స్పీకర్ తమ్మినేని



**సరుబుజ్జిలి , ప్రజాజ్యోతి న్యూస్ :** సరుబుజ్జిలి మండలం పెద్ద సవలపురం గ్రామంలో వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు బద్రి రామారావును మాజీ స్పీకర్ ,శ్రీకాకుళం పార్లమెంటరీ సమన్వయకర్త తమ్మినేని సీతారాం శనివారం నాడు పరామర్శిం చారు. వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు బద్రి రామారావు మాతృమూర్తి ఇటీవల మృతి చెందారు ఆ కుటుంబాన్ని శనివారం తమ్మినేని పరామర్శించారు. బద్రి రామారావు మాతృమూర్తి ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలిసిన తమ్మినేని పరామర్శించి , మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# పూర్వ ప్రాథమిక విద్య పై అవగాహన..

### అవగాహన కల్పిస్తున్న అంగన్వాడి టీచర్



**చాగలమర్రి రూరల్ డిసెంబర్ 27( ప్రజా జ్యోతి) :** పూర్వ ప్రాథమిక విద్య పై అంగన్వాడీలోని చిన్నారుల తల్లులకు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ హసీనా మాట్లాడుతూ ప్రాథమిక విద్యకు ముందు పూర్వ ప్రాథమిక విద్య అంగన్వాడి కేంద్రాలలో అందించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ చిన్నారులను అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని కోరారు. ఆట బొమ్మలతో, క్రీడా వస్తువులతో , విద్యపై ఆసక్తి కలిగే విధంగా అంగన్వాడి టీచర్లు అవగాహన కల్పిస్తారన్నారు. పౌష్టికాహారంతో పిల్లలు శారీరకంగా, మానసికంగా పెరుగుదల పెరిగి వ్యాధి నిరోధక శక్తిని కలిగి ఉంటారని ఆమె తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి మాతా శిశు సంరక్షణకు విశేష కృషి చేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమాన్ని మల్లివేముల, జ్ఞానాపురం, మద్దూరు, చెంచు కాలనీ, బ్రాహ్మణ పల్లె, వనిపెంట చెంచుగూడెం, గొడిగినూరు, గొట్లూరు, ఎం తండా, కదిరిపురం తండా, చాగలమర్రిలోని 3,6,11,13,17 అంగన్వాడి కేంద్రాలలో సంబంధిత సెంటర్ అంగన్వాడి టీచర్లు, చంద్రకళ, సహాయకురాలు సుజాత, ఆశ కార్యకర్తలు, గర్భిణీలు బాలింతలు, చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# సిసి డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి



**గుంతకల్లు డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి):** పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా మండలం కసాపురం గ్రామంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిలో భాగంగా2.0 50 లక్షల రూపాయలకు సిసి డ్రైనేజీ నిర్మాణ పనులకు గుంతకల్లు మండలం టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి శనివారం భూమిపూజ చేసి పనులను ప్రారంభించా రు. నారాయణస్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మార్గ దర్శకత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, పంచాయ తీరాజ్ శాఖ మంత్రి మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో గ్రామాలు అభివృద్ధి బాట పడుతున్నాయి. కసాపురం గ్రామం శ్రీ నెట్టి కంటి ఆంజనేయ స్వామి సన్నిధిలో ఆలయ అభివృద్ధితో పాటు గ్రామ అభివృద్ధి కూడా సమా నంగా జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు కుటుంబ ప్రభుత్వం నాయకులు,కార్యకర్తలు,గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని విద్యారంగ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి -ఏబీవీపీ

## 44 వ రాష్ట్ర మహాసభలలో ఆమోదించిన తీర్మానాలు విడుదల చేసిన ఏబీవీపీ అనంతపురం జిల్లా కన్వీనర్ శివరాజ్



**గుంతకల్లు డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలోని విద్యారంగ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) అనంతపు రం జిల్లా కన్వీనర్ శివరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) 44 వ రాష్ట్ర మహాసభలలో విద్యారంగ స్థితి సమస్యలు, సాంఘిక సంక్షేమ వసతి గృహాల స్థితి, రాష్ట్ర స్థితి మీద తీర్మానాలను ప్రవేశపెట్టి, విద్యార్థుల మధ్య లో ఆమోదించిన తీర్మాన పత్రాలను ఆయన శనివారం విడుదల చేశారు. శివరాజ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను తక్షణమే విడు దల చేయాలని, రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ వసతి గృహాలు దారుణంగా ఉన్నా యని,రాష్ట్రవ్యాప్తంగా పెండిం గ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని తెలిపారు. తీర్మానా లలో ఉన్న డిమాండ్ లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని కోరారు. ఈ సమావేశంలో ఏబీవీపీ కార్యకర్తలు ముత్యానంద, జయరాం, కార్తీక్, రమేష్, మహేష్ అనిల్ పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్ ని సందర్శించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



**డిసెంబర్ 27 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు పట్టణం విజయ్ కుమార్ సర్కిల్ నందు గల అన్నా క్యాంటీన్ ని సందర్శించి సామాన్యుడిలా వెళ్ళి టిఫిన్ చేసిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి,మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కడప జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వై.ఎస్.జబీబుల్లా,శ్రీ అగస్తేశ్వర స్వామి ఆలయ చైర్మన్ వంగల నారాయణ రెడ్డి,టీడీపీ పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్,టీడీపీ రాజుపాలెం మండలం అధ్యక్షుడు కృష్ణారెడ్డి,కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి,కౌన్సిలర్ మురళీధర్ రెడ్డి,యోగివేమన ఇంజనీరింగ్ కళాశాల నాన్ టీచింగ్ యూనియన్ అధ్యక్షులు రసూల్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# నవ్య వైద్యశాలలో గర్భస్థ పిండ పరీక్ష అవగాహన కార్యక్రమం





## గర్భస్థ పిండ పరీక్ష నివారణ చట్టం పై అవగాహన

**డోన్ ప్రజా జ్యోతి :** పట్టణంలోని నవ్య హాస్పిటల్ నందు సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆద్వర్యంలో నవ్య హాస్పిటల్ అధినేత డోన్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎ. వి.రాజేంద్ర ప్రసాద్ రెడ్డి,డాక్టర్ కుసుమకుమారి అధ్యక్షతన శాస్త్రవేత్త లూయీ పాశ్చర్ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ల్యాబ్ టెక్నీషియన్ కరుణాకర్ హాస్పిటల్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డోన్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ రెడ్డి, డాక్టర్ కుసుమకుమారి, మాట్లడుతూ మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని వారు పేర్కొన్నారు.లూయీ పాశ్చర్ ప్రముఖ ఫ్రెంచి జీవ శాస్త్రవేత్త. వ్యాధులకు కారణమైన సూక్ష్మక్రిములని కనుగొని రోగ నివారణకు పాశ్చర్ బాటలు వేశారు. టీకాల ఆవిష్కారానికి ఇతడు ఆద్యుడు. మొదటిసారిగా రేబిస్ వ్యాధి కోసం టీకాను తయారు చేశాడు.లూయీ పాశ్చర్ ఫ్రెంచి సూక్ష్మజీవశాస్త్రజ్ఞుడు మరియు రసాయన వేత్త .ఈయన 1822 డిసెంబరు 27 జన్మించారు.చాలా మందికి ఇతడు పాలు ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టే పద్ధతిని ప్రవేశపెట్టిన వ్యక్తిగా సుపరిచితులు. ఇతన్ని సూక్షజీవశాస్త్రం వ్యవస్థాపకులైన ముగ్గురిలో ఒకరుగా పేర్కొంటారు. మిగిలిన ఇద్దరు రాబర్ట్ కోచ్ మరియు ఫెర్డినాండ్.పిచ్చికుక్క కాటు వల్ల వచ్చే రేబీస్ వ్యాధికి మందు కనిపెట్టడం పాశ్చర్ సాధించిన శాస్త్ర విజయాలలో ప్రధానాంశం. ఈ మందుతో చాలా మందిని ప్రాణాపాయం నుండి కాపాడాడు.1870 దశాబ్దంలో టీకా పద్ధతులను పశువులలో వచ్చే ఆంత్రాక్స్ వ్యాధి మీద ప్రయోగించాడు.ఈ విధంగా కొన్ని ప్రాణాంతక వ్యాధులకు సూక్ష్మక్రిములు కారణాలన్న విషయాన్ని నిరూపించాడు. అందువలన మనుషులు గాని, జంతువులు గాని అంటు వ్యాధితో మరణిస్తే ఆ శవాన్ని దహనం చేయాలని చెప్పారు. భూమిలో పాతిపెడితే శరీరంలోని క్రిములు బయటకు వచ్చి వాటివలన ఇతరులకు ఆ వ్యాధులు వ్యాపిస్తాయని వివరించారు.పాశ్చర్ సూక్ష్మజీవశాస్త్రంలో అత్యుత్తమ గౌరవమని పిలిచే లీవెన్ హాక్ బహుమతిని 1895లో పొందారు.పాశ్చర్ తన పూర్తి జీవితాన్ని శాస్త్ర పరిశోధనలకు అంకితం చేశారు. సంకల్పబలం, నిరంతర శ్రమతో విజయాన్ని సాధించవచ్చని పాశ్చర్ విశ్వాసం. రెండు సార్లు గుండెపోటు, తరువాత పక్షవాతం వచ్చినా జీవితాంతం పరిశోధన చేసి మానవాళికి వెలకట్టలేని సేవ చేసిన పాశ్చర్ 1895 సెప్టెంబరు 28న పరమపదించారు.ఇలాంటి మహనుభావులను స్మరించుకుంటు వారి అడుగుజాడల్లో నడవాలని హాస్పిటల్ అధినేత డోన్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ రెడ్డి,డాక్టర్ కుసుమకుమారి కోరారు.భ్రూణ హత్యలు నివారించడం కోసం ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలి పిసి పీఎన్డీటీ గర్భస్థ పిండ పరీక్ష నివారణ చట్టంపై నవ్య వైద్యశాలలో వైద్యశాలకు వచ్చిన ప్రజలకు నవ్య హాస్పిటల్ అధినేత డోన్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ రెడ్డి, డాక్టర్ కుసుమకుమారి, సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి లు అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ ఇటీవలి కాలంలో మన దేశం లో గణాంకాలు పరిశీలిస్తే ఆడపిల్లల నిష్పత్తి తగ్గుతున్నది. కాలానుగుణంగా వస్తున్న మార్పులు వల్ల దంపతులు మగపిల్లాడు పుడితే బాగుంటుందని భావించడం వల్ల ఆడపిల్లల భ్రూణ హత్యలు జరుగుతున్నా కారణంగా ఇలాంటి హత్యలను నిలువరించేందుకు ప్రభుత్వం 1994లో పిసి పీఎన్డీటీ గర్భస్థ పిండ పరీక్ష నివారణ చట్టాన్ని తీసుకొచ్చింది. ఈ చట్టం పై పూర్తిస్థాయిలో అవగాహనతో అక్రమ లింగనిర్ధారణ పరీక్ష లు చేసే స్కానింగ్ సెంటర్లపై సమాచారం అందించడానికి సమాజంలో ప్రతీ ఒక్కరూ బాధ్యతగా ఈ చట్ట అమలుకు సహకరించాలని నవ్య హాస్పి టల్ అధినేత డోన్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ రెడ్డి, డాక్టర్ కుసుమకుమారి, సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు. అలాగే ప్రజలు ఆరోగ్యం,కాలుష్యం పై అవగాహణ కలిగి ఉండి వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరు పాటిం చాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల దోమ లు వృద్ధి చెందకుండా దోమకాటు నుంచి వచ్చేవిష జ్వరాల నుంచి కాపాడుకోవచ్చని తెలియజేశారు. వాతావరణ కాలుష్యా న్ని నివారించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై గాలిలో ఆక్సిజన్ శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలి. వాతా వరణ కాలుష్యానికి హానికరమైన ప్లాస్టిక్ నిరోధించాలి. ప్లాస్టిక్ ని వాడకుండా మన ఆరోగ్యాలు మనమే కాపాడుకోవాలి. విరివిగా మొక్కలు నాటి మహావృక్షాలుగా తయారు చేసి వాతావరణ కాలుష్యాన్ని నివారించి ఓజోన్ పరిరక్షణ - ఓజోన్ పొరను రక్షించుకోవాలని తెలిపారు. ,నీటిని వృధా చేయకుండ జల సంక్షోభాన్ని అరికట్టాలని, విద్యార్థులు అనవసరంగా స్మార్ట్ ఫోన్ ఎక్కువ వాడకుడదని తెలియజేశారు.ఆరోగ్యం పై జాగ్రత్తగా ఉండాలని వైద్యనిపుణులను సంప్రదించకుండా నొప్పులు మాత్రలు వాడరాదు. చేతులు శుభ్రంగా కడుక్కోవా లని , తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు ముక్కు,నోటికి చేతిరుమాలు అడ్డం పెట్టుకో వాలని,నీళ్ళు శరీరా నికి తగ్గట్టుగా త్రాగాలని, ముఖ్యంగా పిల్లలు జంక్ ఫుడ్ తిన రాదని, తగిన సమయం నిద్రపోవా లని, బహిరంగ ప్రదేశా లలో ఉమ్మి వేయకూడదని, జ్వరం వచ్చిందంటే వైద్యశాలలో వైద్యనిపుణులను సంప్రదిం చి చికి త్స చేయించుకోవాలని నవ్య హాస్పిటల్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, డాక్టర్ కుసుమకుమారి తెలిపారు.


# శ్రీ రామాపురంలో వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం

### డిసెంబర్ 30న ఉదయం 5:30 నుంచి సాయంత్రం 5:30 వరకు దర్శనం

### హెూమాలు, వ్రతం, గరుడోత్సవం వైభవంగా నిర్వహణ

### ఉత్తర ద్వార దర్శనంతో మహా పుణ్యఫలం

**డిసెంబర్ 27 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** మండల పరిధిలోని శ్రీ రామాపురం పుణ్యక్షేత్రంలో వెలసిన ప్రసిద్ధ శ్రీ మోక్ష నారాయణ స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి, వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం ఉత్తర ద్వార దర్శనం భక్తులకు అందుబాటులో ఉంచినట్లు ఆలయ ప్రధాన అర్చకులు, పుణ్యభూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం ఉదయం 5:30 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు ఉత్తర మహా ద్వారం ద్వారా భక్తులు దేవతామూర్తులను దర్శించుకునే అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు, ఉదయం 10 గంటలకు శ్రీ లక్ష్మీనారాయణ హెూమం, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం, సాయంత్రం 5 గంటలకు గరుడోత్సవం, రాత్రి 7 గంటలకు మహాహారతి వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు, సుమారు 1500 సంవత్సరాల చరిత్ర కలిగిన అత్యంత పురాతన క్షేత్రం అయిన శ్రీ రామాపురం ఆలయం భూలోక వైకుంఠంగా ప్రసిద్ధి చెందిందన్నారు, ఈ ఆలయంలో నిత్య కళ్యాణమూర్తులుగా కొలువైన శ్రీ మహాలక్ష్మి సమేత మోక్ష నారాయణ స్వామి, శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి, వీరాంజనేయ స్వామి, నవగ్రహ దేవతలు, క్షేత్రపాలక దేవతలు ప్రత్యేకమైన అరుదైన రూపాలతో దర్శనమిస్తారని తెలిపారు, ప్రత్యేకించి ఈ ఆలయంలోని శ్రీ మోక్ష నారాయణ స్వామి మూలవిరాట్ ప్రపంచంలో ఎక్కడా లేని విశిష్ట రూపంలో దర్శనమిస్తారని






చెప్పారు, చిరుమందహాసుడై చిద్విలాస రూపంలో శంకు, చక్ర, గదాధరుడై భక్తులకు మోక్ష మార్గాన్ని సూచించే స్వామివారి దర్శనం భక్తులకు అపారమైన ఆధ్యాత్మిక శాంతిని కలిగిస్తుందని పేర్కొన్నారు, వైకుంఠ ఏకాదశి నాడు ఈ ఆలయంలోని ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేస్తే వెయ్యి మహా ఆలయాల్లో హరిహరాదులను దర్శించినంత పుణ్యఫలం లభిస్తుందని శాస్త్రోక్త విశ్వాసం ఉందన్నారు, ఉత్తర ద్వారానికి కుబేరుడు అధిపతి కావడం, అక్కడ శ్రీ మహాలక్ష్మి సమేత మోక్ష నారాయణ స్వామి ఆవాహన పూర్వకంగా కొలువై ఉండటం ఈ ఆలయానికి ప్రత్యేకతగా వివరించారు, అలాగే ఈ ఆలయంలోని శ్రీ ద్వికందర షణ్ముఖ సుబ్రహ్మణ్య స్వామి దర్శనంతో కాలసర్ప, రాహు, కేతు, దోషాలు నివారణ, వీరాంజనేయ స్వామి దర్శనంతో ఆరోగ్య లాభాలు, నవగ్రహ దర్శనంతో గ్రహ శాంతి, క్షేత్రపాలక దేవతల దర్శనంతో గృహ, వాస్తు దోష నివారణ కలుగుతాయని తెలిపారు, ఈ పవిత్ర పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్తర ద్వార దర్శనం, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని పిలుపునిచ్చారు.

# వైకుంఠ ఏకాదశి సందర్భంగా వెన్నలడ్లు పంపిణీ




**డిసెంబర్ 27 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** : వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఇస్కాన్ ఆధ్వర్యంలో దాదాపు 15 వేల మందికి వెన్నలడ్లు పంపిణీ చేస్తున్నామని ఇస్కాన్ ప్రతినిధులు నిరంజన్ గోవింద దాస్, వసుమన వెంకటేశ దాస్ తెలిపారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో వారు విలేఖరులు సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీ మంగళవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్థానిక బొల్లవరం లోని శ్రీదేవి, భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయం వద్ద, పాత మార్కెట్ లోని శ్రీ మహాలక్ష్మి సమేత చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద, కొర్రపాడు రోడ్డు లోని రిలయన్స్ మాల్ వద్ద వున్న ఇస్కాన్ మందిరంలో దాదాపు 15 వేల వెన్నలడ్లు పంపిణీ చేస్తున్నామని వివరించారు. కాగా ఇస్కాన్ ప్రతినిధులు ఎక్కడా కూడా ఇళ్ల వద్దకు వచ్చి చందాలు స్వీకరించమని స్పష్టం చేశారు. కేవలం మందిరంలో భక్తులు స్వచ్ఛందంగా అందజేసి రసీదు పొందాలని వివరించారు. ఐ.ఎస్.కె.సి.ఓ.ఎన్ అంటే ఇస్కాన్ అని, ఐ.ఎస్.కె.ఏ.ఎం. ఐ.ఎస్.కె.సి.ఏ.ఎం తాము కాదని ప్రజలు గుర్తించాలని సూచించారు.

# కూనవరం యస్.ఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన జనసైనికులు



**ప్రజాజ్యోతి కూనవరం డిసెంబర్ 27 :** కూనవరం ఎస్సైగా చార్జి తీసుకున్న బొడ్డు రామకృష్ణ ని మర్యాదపూర్వకంగా జనసేన నాయకులు జనసైనికులు కలిశారు. ఆయనని శాలువాతో సన్మానించి స్వీట్స్ ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం కూనవరం జనసేన మండల ప్రెసిడెంట్ దాసరి నరేంద్ర కుమార్ మాట్లాడుతూ పోలవరం నిర్వాశితులకు ప్యాకేజి విషయంలో ఎటువంటి అన్యాయం జరగకుండా చూడాలని, ఈ కూనవరం లో సామరస్యంగా నిర్వాశితులకు న్యాయం జరిగేలా, చూడాలని అన్నారు. అలాగే వైస్ ప్రెసిడెంట్ బద్రి మాట్లాడుతూ గోదావరి వరదల సమయంలో మీ అవసరం ఇక్కడ ఉన్న ప్రజానీకానికి చాలా ఉంది అన్నారు. దానికి ఆయన స్పందిస్తూ కచ్చితంగా వరదల సమయంలో, ఆర్ అండ్ ఆర్ విషయాలలో గొడవలకి తావులేకుండా న్యాయం జరిగేలా ఉంటానని అన్నారు. అలాగే బైకర్స్ రాత్రివేళ్లలో అతి వేగంగా వెళ్తున్నారని, మీరు ప్రమాదంలో పడటమే కాక మీ ముందు వారిని కూడా ప్రమాదంలో పెడతారని ఈ సందర్భంగా ఆయన బైకర్స్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ మండల ప్రెసిడెంట్ దాసరి నరేంద్ర కుమార్, వైస్ ప్రెసిడెంట్ బుడుగుల బద్రి, పవన్, రాంబాబు, చంద్రమౌళి, తదితర జనసైనికులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేయండి





ఎమ్మెల్యే జయ సూర్య ప్రకాష్ రెడ్డి

**ప్యాపిలి డిసెంబర్ 27 ప్రజాజ్యోతి:** ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు పనిచే యాలని డోన్ ఎమ్మెల్యే కోట్ల సూచించారు.ప్యాపిలి మండలం కార్యాలయం లో ప్రజా దర్బార్ కార్యక్ర మంలో ఎంఎల్ఎ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయ సూర్యప్రకాష్ రెడ్డి మాట్లా డుతూ, ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు క్షేత్ర స్థాయిలో పనిచేయాలని సూచించారు. ప్రజా దర్బార్ లో వచ్చిన ప్రతి అర్జీకి తగిన పరిష్కారం చూపాల్సిన బాధ్యత అధికారులపై ఉం దని ప్రజలను కార్యాలయం చుట్టూ అనవసరంగా తిప్పు కోవద్దని సూచించారు. ఒక గ్రీవెన్స్కు వచ్చిన అర్జీ మళ్లీ గ్రీవెన్స్ లో రాకూడదని తెలిపారు. రెవిన్యూ సమస్యలపై ఎక్కువ అర్జీలు వస్తున్నాయని ఈ విషయం పై తాహసిల్దారులు ప్రత్యేక దృష్టి సాధించి వాటికి పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ, విద్యుత్, ఆర్ డబ్లూ ఎస్, వ్యవసా యం, గ్రామీణా భివృద్ధి, వెలుగు, ఐసిడిఎస్ అధికారులు పాల్గొన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు ప్రజలు ఏదైనా జబ్బులు చేసి ఆసుపత్రిలో చేరి లక్షలాది రూపాయలు ఖర్చు చేసుకొని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలకు ఇంటి పెద్ద కొడుకుగా అండగా నిలిచి ఆర్థిక సాయం అందిస్తు న్నారని తెలిపారు. ప్యాపిలి పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో రూ.58 లక్షల రూపాయల వ్యయంతో అదనపు గదుల నిర్మాణానికి చేపట్టిన భూమి పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవనీయులు డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి హాజరై భూమి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బాలికల విద్యాభివృద్ధే సమాజ పురోగతికి మూలాధారమని, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం వంటి సంస్థలు గ్రామీణ ప్రాంతాల్లో విద్యను ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. అదనపు గదుల నిర్మాణంతో విద్యార్థినులకు మెరుగైన వసతులు లభిస్తాయని అన్నారు. అలాగే, పాఠశాలలో విద్యార్థినులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను గౌరవనీయులు డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి పరిశీలించి, భోజనం నాణ్యతతో పాటు పరిశుభ్రత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు కూటమి నాయకులు డి సి ఎమ్ సి నాగేశ్వరావు యాదవ్, ఎద్దుల దొడ్డి ప్రభాకర్ రెడ్డి, ఖాజా పీరా, రాజశేఖర్, టీడీపీ మండలఅధ్యక్షులు సుదర్శన్, టీడీపీ మండల ఉపాధ్యక్షులు కలచట్ల ప్రసాద్, పట్టణ టీడీపీ అధ్యక్షులుకొంగనపల్లి మధు, టి శ్రీనివాసులు,బత్తుల రమేష్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నారాయణ మూర్తి, గుండాల చంద్రశేఖర్, జలదుర్గముశ్రీకాంత్ నాయుడు, పోదొడ్డి కదిరిప్ప, నారాయణ, రాంమోహన్ యాదవ్, గండికోట పెద్ద రామాంజినేయులు, రామిరెడ్డి, ప్రిన్సిపాల్ మధు, చిన్న వెంకటరెడ్డి, జనసేన నాయకులు చంద్ర, సునీల్, బీజేపీ నాయకులు ప్యాపిలి బీజేపీ మండల అధ్యక్షులు దామోదర్ నాయుడు, కె సి మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.కార్యకర్తలు ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గంజాయి మహమ్మారిని తరిమికొడదాం

-యుటిఎఫ్ కరపత్రాల ఆవిష్కరణలో డిఈవో షేక్ శంషుద్దీన్.

**బద్వేల్ డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి న్యూస్) :** గంజాయి మహమ్మారిని సమాజం నుండి తరిమికొట్టేందుకు ఉపాధ్యాయులు తమ వంతు పాత్రను పోషించాలని కడప జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ షంషుద్దీన్ పిలుపునిచ్చారు. శనివారం కడపలోని డీఈవో కార్యాలయంలో యుటిఎఫ్ రూపొందించిన "బావి భారత పౌరులను గంజాయి బారి నుండి కాపాడుకుందాం" అనే కరపత్రాలను డీఈవో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి బారి నుండి విద్యార్థులను, యువతను కాపాడటం ద్వారా రాష్ట్ర భవిష్యత్తును రక్షించుకుందామంటూ సామాజిక ఉద్యమం పేరుతో యుటిఎఫ్ కరపత్రాన్ని రూపొందించడం అభినందనీయమన్నారు. సమస్యలను, ఒత్తిడిలను అధిగమించలేకపోవడం పోటీని తట్టుకోలేకపోవడం, కుటుంబాలలో భావోద్రేకాలను పంచుకునే స్వేచ్ఛ లేకపోవడం, ఆన్లైన్ గేమ్స్, సోషల్ మీడియా వ్యసనం, సైబర్ ప్రభావం వల్ల విద్యార్థులు, యువత ప్రత్యేక ఆనందం పేరుతో గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారన్నారు. గంజాయి నిరోధానికి ప్రభుత్వం చర్యలు చేపడుతున్నా దాని ప్రభావం రోజురోజుకు పెరగడమే కాకుండా ఆనందంగా గడుపుతున్న కుటుంబాల్లో కల్లోలాలను సృష్టిస్తున్నదని పేర్కొన్నారు. గంజాయి మహమ్మారి ఎంతోమంది యువకుల జీవితాలలో చీకటిని నింపి, వారి జీవితాలను నాశనం చేస్తున్నదన్నారు. గంజాయి వల్ల యువత విచక్షణ కోల్పోవడమే కాకుండా, సహనాన్ని కోల్పోయి సంఘ విద్రోహ శక్తులుగా మారిపోతున్నారన్నారు. విద్యార్థులు, యువత గంజాయి లాంటి మా రక ద్రవ్యాల వైపు వెళ్లకుం డా చైతన్య పరచడంలో ఉపాధ్యా యులు కీలక పాత్ర పోషిం చాలని ఆయన పిలుపునిచ్చారు .యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహే ష్ బాబులు మాట్లాడుతూ గం జాయి ప్రభావం రోజురోజుకు విపరీతంగా పెరిగిపోతున్నద న్నారు. ఒకప్పుడు ఎక్కడో చాటు మాటుగా సాగిన గంజాయి ప్రయాణం నేడు పాఠశాల పరిసరాల వరకు వచ్చి చేరిందన్నారు. విద్యార్థులు, యువత గంజాయికి బానిసలుగా మారి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. గతంలో సిగరెట్ రూపంలో మాత్రమే లభించే గంజాయి నేడు చాక్లెట్స్ రూపంలో పాఠశాలలు, కళాశాలల వద్ద దొరకడం తీవ్రమైన ప్రమాదానికి సంకేతమన్నారు. విద్యార్థులను, యువతను టార్గెట్ చేసి తమ సామ్రాజ్యాన్ని మరింత విస్తరించే పనిలో గంజాయి ముఠాలు వ్యవహరిస్తున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. గంజాయిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన వారిపై గంజాయి మాఫియా దాడులకు తెగబడిన సంఘటనలు సైతం గతంలో రాష్ట్రంలో చోటు చేసుకున్నాయ న్నారు. వీటిని నిరోధించడం కోసం ప్రభుత్వం చేపట్టే చర్యలు సత్ఫలితాలను ఇవ్వడం లేదన్నారు. గంజాయి వల్ల ఏదైనా సంఘటనలు జరిగినప్పుడు మాత్రమే స్పందించడం కాకుండా గంజాయి నిరోధానికి పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గంజాయి మాఫియా ఆగడాలను అరికట్టేందుకు వారిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గంజాయి మాఫియా పై కఠినమైన చర్యలు తీసుకోవడంతో పాటు, గంజాయి సేవించడం వల్ల కలిగే దుష్పరిణామాలను వివరిస్తూ అవగాహన క్యాంపులను నిర్వహించాలని వారు కోరారు. మెడికల్ క్యాంపులను తరచూ నిర్వహిస్తూ గంజాయికి బానిసలైన వారిని గుర్తించి తగిన చికిత్స ఇప్పించే బాధ్యతను ప్రభుత్వం చేపట్టాలన్నారు. గంజాయి నిరోధానికి యుటిఎఫ్ తన వంతు పాత్రను పోషిస్తుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శి ఎస్.ఎజాస్ అహ్మద్, జిల్లా కార్యవర్గ సభ్యులు బి.రవి ప్రసాద్, జిల్లా సైన్స్ అధికారి ఎబినేజర్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బి.పరిమళ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# రూ.70 లక్షల నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు పూర్తి

- సర్పంచ్ గుమ్మాపు పెద్దిరాజు.

**పాలకొల్లు డిసెంబర్ 27 ప్రజాజ్యోతి న్యూస్ :** పశ్చిమగోదావరి జిల్లా, పాలకొల్లు మండలం చింతపర్రు గ్రామంలో గ్రామాభివృద్ధి దిశగా కీలకమైన పనులు పూర్తి చేసినట్లు గ్రామ సర్పంచ్ గుమ్మాపు పెద్దిరాజు తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయంలోని తన ఛాంబర్లో ఆయన మాట్లాడుతూ, మొత్తం రూ.70 లక్షల నిధులతో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు పూర్తయ్యాయని వెల్లడించారు.బీసీ కాలనీలో ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) నిధులు రూ.40 లక్షలు వినియోగించి డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తిచేసినట్లు సర్పంచ్ తెలిపారు. అలాగే గ్రామంలో అవసరమైన ప్రాంతాల్లో రూ.30 లక్షల వ్యయంతో సిమెంట్ రహదారుల నిర్మాణాలు చేపట్టి ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా మార్గాలు అందుబాటులోకి తీసుకొచ్చామని అన్నారు.ఇదే సందర్భంలో జలజీవన్ మిషన్ కింద మంజూరైన రూ.1.20 కోట్ల నిధులతో రక్షిత మంచినీటి పథకం ఓహెచ్ఆర్ ట్యాంక్ నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయని తెలిపారు. అయితే మైక్రో ఫుల్లర్స్కు సంబంధించిన కొన్ని పనులు ఇంకా మిగిలి ఉన్నాయని, అవి పూర్తయితే ఎస్సీ దళిత కాలనీకి కూడా పూర్తిస్థాయిలో మంచినీటి సరఫరా అందిస్తామని సర్పంచ్ పెద్దిరాజు వివరించారు.ఈ సందర్భంగా పంచాయతీ అభివృద్ధి అధికారి బి. శివరామకృష్ణ మాట్లాడుతూ, గ్రామంలో చేపట్టిన అన్ని అభివృద్ధి పనులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యతతో నిర్వహించామని తెలిపారు. "గ్రామ ప్రజల మౌలిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి పథకాల అమలుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాం. పూర్తి అయిన పనుల వల్ల గ్రామంలో పారిశుధ్యం మెరుగుపడటంతో పాటు ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుంది. మిగిలిన పనులను కూడా త్వరలోనే పూర్తి చేసి గ్రామాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తాం" అని ఆయన పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి సహకరించిన అధికారులకు, ప్రజలకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.




# అంకెం ఇందిరా ప్రియదర్శిని మర్యాదపూర్వకంగా కలిసిన వినగడప రైతులు...!!

**జి.కొండూరు:( డిసెంబర్ 27, ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరరావు జి.కొండూరు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి. కొండూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మైలవరం నియోజకవర్గ రైతు ప్రధాన కార్యదర్శి అంకెం సురేష్,సతీమణి రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని తిరు వూరునియోజకవర్గంవినగడప గ్రామ రైతులు మర్యాదపూ ర్వ కంగా కలిశారు. వినగడప, అ ను ముల్ లంక పంప్ హౌస్ ప ని చేయక తీవ్ర ఇబ్బందులు ప డుతున్నామని పైప్ లయన్ రి పేర్, మోటార్ రిపేర్ చెయ్యించాలని వినతిపత్రం అందజేశా రు.ఈ కార్యక్రమంలో నీటి సంఘంఅధ్యక్షులు,నాయకులు మ రియుతదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీపై కేంద్రం 'నిధుల' వేటు గ్రామీణాభివృద్ధికి తీవ్ర విఘాతం

90 శాతం నుంచి 60 శాతానికి కేంద్ర వాటా కుదింపు

పథకం స్వభావాన్ని దెబ్బతీస్తున్న కేంద్ర ప్రభుత్వం

సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తాం: మర్లపాటి నాగేశ్వరరావు



**ఎటపాక,డిసెంబర్ 27(ప్రజాజ్యోతి):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మర్లపాటి నాగేశ్వరరావు ధ్వజమెత్తారు.శనివారం తుమ్మల నగర్లో సోందే రామారావు అధ్యక్షతన జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.నిధుల కోతతో రాష్ట్రాలపై భారం 2005లో వామపక్షాల పోరాట ఫలితంగా పేదల కోసం వచ్చిన ఈ చట్టం నేడు ప్రమాదంలో పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో కేంద్రం 90 శాతం,రాష్ట్రం 10 శాతం నిధులు భరించే విధానం ఉండేదని,అయితే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తన వాటాను ఏకంగా 60 శాతానికి తగ్గించి రాష్ట్రాలపై అదనపు భారం మోపిందని విమర్శించారు.దీనివల్ల నిధుల కొరత ఏర్పడి,గ్రామీణ ప్రాంతాల్లో వంద రోజుల పని దొరకడం గగనమవుతుందని,తద్వారా పంచాయతీల అభివృద్ధి కుంటుపడుతుందని హెచ్చరించారు.కేంద్ర ప్రభుత్వం కేవలం పథకం పేరు మార్చడమే కాకుండా,దాని మౌలిక స్వభావాన్నే మార్చేసిందని నాగేశ్వరరావు మండిపడ్డారు.గ్రామీణ పేదల పొట్ట కొట్టే ఈ చర్యలకు నిరసనగా ఉపాధి హామీ కార్మికులంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు.పథకం తిరిగి యథావిధిగా కొనసాగే వరకు సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కాక అర్జున్ దొర,కమిటీ సభ్యులు పులుసు బాలకృష్ణ,పూనెం వెంకట్రావు,సవలం రాము,గద్దల హుస్సేన్,జంగిలి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి..

నేనున్నాను.నేను సహాయం చేస్తాను.నేనున్నంత కాలం,అందరికీ అండగా నిలుస్తా నిత్యావసరాలువితరణ

ప్రముఖఆయుర్వేద వైద్యులు! జె.కె.సి.టి చైర్మన్ జమాల్ ఖాన్..



**వి.ఆర్.పురం డిసెంబర్ 27(ప్రజాజ్యోతి) :** మండలంలోని పెద్ద సీతనపల్లి గ్రామపంచాయతీలో కొండపల్లి గ్రామానికి చెందిన వంజం భద్రయ్య, అనేగిరిజనుడు ఇల్లు శుక్రవారం సాయంత్రం ప్రమాదవశాత్తు విద్యుత్తు షార్ట్ సర్క్యూట్,కావడంతో ఇల్లుపూర్తిగా కాలిపోయింది ఇంటియజమాని పొలంపనులకు వెళ్ళగా!ఈఘటన జరగడంతో ఇంట్లోనే వస్తువులతోపాటు,కట్టుబట్టలు ఇంతో కాలి బూడిద అయినాయి. విషయం తెలుసుకున్న, జె.కె.సి.టి, చైర్మన్,ప్రముఖ ఆయుర్వేద వైద్యులు,మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు, జమాల్ ఖాన్,బాధ్యతగాభావించి, కుటుంబాన్ని,సందర్శించి ఇంటి సరిపడ సిమెంట్, పోల్స్,రేకులు, పైపులు,ఇస్తామని హామీఇచ్చారు. ప్రస్తుత నిత్యవసర వస్తువులు అందజేశారు.ఈకార్యక్రమం లో నాయకులు జాఫర్, పొద్దయ్య, ట్రస్ట్ సభ్యులు నటరాజ్,వినోద్, తదితరులు,పాల్గొన్నారు.

# టిడిపి జిల్లా అధ్యక్షుడికి శుభాకాంక్షలు వెల్లువ

- మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర తూర్పు కాపు అద్యక్షులు మక్కా సాయిబాబు నాయుడు




**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :.** శ్రీకాకుళం జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షునిగా మొదలవలస రమేష్ ఎన్నికైన నేపథ్యంలో తూర్పు కాపు రాష్ట్ర అధ్యక్షులు మక్కా సాయిబాబు నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వినయ విధేయతలకు పార్టీ పట్టం కట్టిందని , మంచి పేరు ,సౌమ్యుడుగా గుర్తింపు పొందిన వ్యక్తికి ఈ పదవి రావడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఈ పదవికి ఆయన అన్ని విధాల న్యాయం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# నేడు, రేపు హిందూ ధర్మ సమ్మేళన కార్యక్రమం విజయవంతం చేయండి

– అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి




**దువ్వూరు, డిసెంబరు 27 ( ప్రజా జ్యోతి ) :** మండల పరిధిలోని మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలో ఆదివారం, మండల కేంద్రమైన దువ్వూరులో సోమవారం నిర్వహించే హిందూ ధర్మ సమ్మేళన ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. శనివారం జగన్ మోహన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ నేడు గుడిపాడు గ్రామంలో, రేపు దువ్వూరు గ్రామంలో హిందూ ధర్మ సమ్మేళన కార్యక్రమానికి పార్టీలకు, కులాలకు, అతీతంగా ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేవిధంగా చూడాలన్నా రు. సోమవారం గుడిపాడు సెంటర్ నుంచి కొత్త రామాలయం గుడి వరకు,అలాగే దువ్వూరు గ్రామంలోని కేసీ కెనాల్ కాల్వ వద్ద గల వినాయక స్వామి గుడి వద్ద నుంచి బైపాస్ రోడ్డు లోని ఆంజనేయస్వామి గుడి వరకు హిందూ ధర్మ సమ్మేళన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే గ్రామంలో సమ్మేళన కార్యక్రమానికి తరలివచ్చే ప్రజల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు మధ్యాహ్న 3:00 నుంచి ర్యాలీ ప్రారంభమవుతుందని తెలిపారు. కావున మండలంలోని అన్ని గ్రామాలలోని హిందూ ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

# నీలకంఠేశ్వర స్వామి జాతర సందరరేగా రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల పోస్టర్లను విడుదల చేసిన ఎమ్మెల్యే బీవీ



**ఎమ్మిగనూరు డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి):**పట్టణంలో జరుగనున్న శ్రీ శ్రీ శ్రీ నీలకంఠేశ్వర స్వామి జాతర సందరరేగా,దివంగత బి.వి. మోహన్ రెడ్డి స్మారకార్థం నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి వాలీబాల్ % కబడ్డీ టోర్నమెంట్ల పోస్టర్లనుఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు పీఏసీ సభ్యులు బి.వి. జయ నాగేశ్వర రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆరోగ్యం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని,జాతర వంటి పవిత్ర సందరాల్లో క్రీడా పోటీలు నిర్వహించడంసాంస్కృతిక, సామాజిక ఐక్యతకు దోహదపడుతుందని తెలిపారు.దివంగత బి.వి. మోహన్ రెడ్డి సేవలను స్మరించుకుంటూ,వారి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న ఈ రాష్ట్ర స్థాయి పోటీలుయువ క్రీడాకారులకు మంచి వేదికగా నిలవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో క్రీడా నిర్వాహకులు, ప్రజా ప్రతినిధులు,టీడీపీ నాయకులు జిల్లా ఆర్గనైజ్ సెక్రెటరీ బందే నవాజ్, బసరుకోడు వీరేంద్ర, నందవరం సహకార చైర్మన్ గోపాల్, యువత తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సైని కలిసి శుభాకాంక్షలు తెలిపిన సిపిఎం నాయకులు




**ప్రజాజ్యోతి కూనవరం డిసెంబర్ 27 :**మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ కు ఎస్. ఐ గా భాద్యతలు చేపట్టిన బొడ్డు రామక ృష?ను సీపీఎం పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎస్. ఐ రామక ృష? మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మండలంలో శాంతి, భద్రత లకు విఘాతం కలిగించకుండా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమం లో జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు, పాయం సీతారామయ్య, అబూ బొర్రయ్య మడకం నాగమణి,కర్నాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని విద్యారంగ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి -ఏబీవీపీ

44 వ రాష్ట్ర మహాసభలలో ఆమోదించిన తీర్మానాలు
విడుదల చేసిన ఏబీవీపీ అనంతపురం జిల్లా కన్వీనర్ శివరాజ్




**గుంతకల్లు డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలోని విద్యారంగ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) అనంతపు రం జిల్లా కన్వీనర్ శివరాజ్ ప్రభుత్వాన్ని డిమా ండ్ చేశారు. అఖిల భారతీయ విద్యా ర్థి పరిషత్ (ఏబీవీపీ) 44 వ రాష్ట్ర మహాసభలలో విద్యారంగ స్థితి సమ స్యలు, సాంఘిక సంక్షేమ వసతి గ ృహాల స్థితి, రాష్ట్ర స్థితి మీద తీర్మానాలను ప్రవేశపెట్టి, విద్యార్థుల మధ్య లో ఆమోదించిన తీర్మాన పత్రాలను ఆయన శనివారం విడుదల చేశారు. శివరాజ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను తక్షణమే విడు దల చేయాలని, రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ వసతి గ ృహాలు దారుణంగా ఉన్నా యని,రాష్ట్రవ్యాప్తంగా పెండిం గ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని తెలిపారు. తీర్మానా లలో ఉన్న డిమాండ్ లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని కోరారు. ఈ సమావేశంలో ఏబీవీపీ కార్యకర్తలు ముత్యానంద, జయరాం, కార్తీక్, రమేష్, మహేష్ అనిల్ పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాలి



**బద్వేల్ డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి న్యూస్) :** అఖిల భారత యువజన సమాఖ్య( AIYF ) ఆధ్వర్యంలో బద్వేలు ఆర్డీఓ కార్యాలయంలో డిటి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కడప జిల్లా అధ్యక్షులు పెద్దుల్లపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ....కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను నిలబెట్టుకోవాలని జనవరి 1న జాబ్ క్యాలెండర్ ప్రకటిం చాలని, నిరుద్యోగ యువతకు 3,000/బి నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలని అన్నారు కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చి 19 నెలలు గడుస్తున్న ఉన్న ఉద్యోగ ఉపాధి అవ కాశాలు కల్పించడంలో విఫలం చెందారని ఈ జనవరి ఒక టికైనా జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని లేనిపక్షంలో రా ష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక యువత రోడ్లపై పడుతున్నారని మద్యం, గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలై ఆ మత్తులో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఈ హత్యలన్నీ ప్రభుత్వ వైఫల్య హత్యలేనని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేషన్ లోన్లు తక్షణమే విడుదల చేయాలని తద్వారా ఉపాధిని కల్పించుకో వడం కోసం ఉపయోగపడు తుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువత భవిష్య త్తును అంధకారంలోకి నేడుతు న్నారని దేశం ముందుకు పోవా లంటే అది యువతతోనే సాధ్య మని కానీ కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించ కుండా జీవితాలను నాశనం చే స్తున్నారని,యువతరంఆగ్రహం చెందితే ప్రభుత్వాలు ఎలా కూ లిపోతాయో బంగ్లాదేశ్, నేపా ల్, శ్రీలంక ఇతర దేశాలను గుర్తు చేసుకోవాలని అన్నారు. తక్షణమే నిరుద్యోగ భృతి అమలు చేసి జనవరి 01 న జాబ్ క్యాలెండర్ విడుదలచేసి నిరుద్యోగులకు ఉద్యోగం, ఉపాధి అవకాశాలు మరియు నిరుద్యోగ భృతి 3000 ఇవ్వాలని అయ న డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ బద్వేలు ఏరియా అధ్యక్షులు రామకృష్ణ, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు మునిరత్నం, భరత్ పాల్గొన్నారు.

# పిల్లలపై లైంగిక దాడి-దుర్వినియోగం నివారణపై శిక్షణ కార్యక్రమం




**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి డిసెంబర్ 27 :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఉమామహేశ్వర కుమార్ ఆదేశాల మేరకు పిల్లలపై లైంగిక దాడి%-%దుర్వినియోగం నివారణపై అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం చింతకొమ్మదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్%-%రిమ్స్ నుంచి విచ్చేసిన క్లినికల్ సైకాలజిస్ట్ డాక్టర్ రత్నమ్మ 18 సంవత్సరాల లోపు పిల్లలపై జరిగే మానసిక, శారీరక, లైంగిక మరియు ఆన్లైన్ దుర్వినియోగంపై అవగాహన కల్పించారు. ప్రతి నలుగురు అమ్మాయిలలో ఒకరు, ప్రతి ఆరు మంది అబ్బా యిలలో ఒకరు లైంగిక దాడికి గురవుతున్నారని ఆమె పేర్కొ న్నారు.లైంగిక దుర్వినియోగానికి గురైన పిల్లల్లో చదువులో వెనుకబాటు, భయాందోళనలు, మతిమరుపు వంటి మాన సిక%-%శారీరక లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. అటు వంటి లక్షణాలను తొలిదశలోనే గుర్తించి వారికి అవసరమైన వైద్య, మానసిక మరియు విద్యా సహాయం అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా గుడ్ టచ్%-%బ్యాడ్ టచ్ అంశంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ రాఘవేంద్ర, డాక్టర్ సునీత మాట్లాడుతూ పిల్లలపై లైంగిక దుర్వినియోగం నేరమని, ఇటు వంటి ఘటనలను అరికట్ట డంలో పోక్సో చట్టం ప్రాధా న్యత ఎంతో కీలకమని వివరిం చారు. అనుమానాస్పద ఘటన లు వెలుగులోకి వచ్చిన వెంటనే సంబంధిత అధికారులకు స మాచారం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు స్పష్టం చేశారు.ఈ శిక్షణ కార్యక్రమం లో ఐ సి డి ఎస్ సూపర్వై జర్ వెంకటలక్ష్మి, సమాజ ఆరోగ్య అధికారులు, ఆరోగ్య సహాయకులు, ఎ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు తదితర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. గ్రామస్థాయిలో పిల్లల భద్రత పరిరక్షణలో ఆరోగ్య సిబ్బంది కీలక పాత్ర పోషిస్తారని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.పిల్లలకు సురక్షితమైన, భయరహిత వాతావరణం కల్పించడమే లక్ష్యంగా భవిష్యత్తులో కూడా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు కొనసాగిస్తామని హెల్త్ సూపర్వైజర్ జనార్ధన్ తెలిపారు.

# కార్మిక,కర్షకులకి,బడుగు బలహీన వర్గాలకు అండ దండ సిపిఐ జెండాకు వందేళ్ళు



**ఎమ్మిగనూరు డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి):** భారత కమ్యునిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ద కాలంగా పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు, కార్మిక కర్షకులకు అండగా ఉంటూ అనేక పోరాటాలు చేసి ఎన్నో విజయాలు సాధించిన ఘనత సిపిఐ కి ఉందని సిపిఐ జిల్లా సమితి సభ్యురాలు యు. ఈరమ్మ అన్నారు. శనివారం ఉదయం ఎమ్మిగనూరు పట్టణంలో గొట్టులు బీడు లోనీ రాఘవేంద్ర నగర్ లో సిపిఐ శత వార్షికోత్సవం సిపిఐ జెండాను సిపిఐ జిల్లా సమితి సభ్యురాలు యు. ఈరమ్మ ఎగురవేశారు. పెద్దబావి దగ్గర సిపిఐ జెండా ను సిపిఐ సీనియర్ నాయకులు దాదావలి ఎగిరివేశారు.అనంతరం సిపిఐ నాయకులు వీరేష్, విజయేంద్ర, యు. ఈరమ్మ,,సమీఉల్లా, మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల నిర్బంధకాండకు, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా 1925 డిసెంబరు 26న కాన్పూర్ (ఉత్తరప్రదేశ్) గడ్డపై భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ ) ఆవిర్భవించి గడిచిన 100 ఏళ్ళ కాలంలో ఎన్నో వీరోచిత పోరాటాలు, మహోన్నత త్యాగాలు, మహత్తర విజయాలకు సీపీఐ ప్రతీకగా నిలిచిందని అన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు కమ్యూనిస్టులను అరెస్టు చేసి మీరట్ కుట్ర కేసుల్లాంటి అనేక తప్పుడు కేసులు బనాయించి దశాబ్దాల పాటు జైళ్ళలో పెట్టారన్నారు. స్వాతంత్ర్యం తరువాత ప్రధాన ప్రతిపక్షంగా పార్లమెంటులో పనిచేసింద న్నారు ..రాజ్యాంగం ప్రకారం ఏర్పడిన లౌకిక, ప్రజాస్వామ్య, ఫెడరల్ వ్యవస్థలు మతతత్వ ఫ్యాసిస్టుల శక్తుల దాడికి గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అనేక సవాళ్లతో కూడిన పరిస్థితుల్లో రాజ్యాంగాన్ని, దేశాన్ని కాపాడి ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత లౌకిక, ప్రజాస్వామ్య, వామపక్ష శక్తులపై ఉందన్నారు. కుల, మత రహిత సోషలిస్టు సమాజ నిర్మాణం కమ్యూనిస్టుల లక్ష్యమని, ఆ లక్ష్యం కోసం, మెరుగైన భారతదేశం కోసం కమ్యూనిస్టులు నిరంతరం పోరాడుతామని ఉద్ఘాటించారు. ఈ విప్లవాత్మక, సాహసోపేతమైన ప్రస్థానం ఇప్పుడు 101 వ సంవత్సరంలోకి అడుగుపెడుతోందన్నారు. స్వాతంత్ర పోరాటంలో పాల్గొని వేలాదిమంది కార్మికులను చైతన్యం చేసి స్వాతంత్ర పోరాటంలో భాగస్వామ్యం చేసిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీ కె దక్కుతుంది అని ఆయన కొనియాడారు. దేశ స్వాతంత్రం కోసం అనేక పోరాటాలు చేసి ఎంతోమంది కమ్యూనిస్టు నాయకులు జైలు జీవితం గడిపారని ఆయన అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో కమ్యూనిస్టు పార్టీ ఎన్నో పోరాటాలు చేసి దేశానికీ సంపూర? స్వాతంత్ర్యం కావాలని నినదించి ఆ పోరాటాలతోనే స్వాతంత్రం సాధించిందని అన్నారు. ఇప్పుడు అధికారం చాలయిస్తున్న మతోన్మాద బిజెపి ఆనాడు ఏ ఉద్యమాలు చేయకుండా స్వాతంత్ర పోరాటంలో పాల్గొనకుండా ఇప్పుడు అధికారం అనుభవిస్తూ మత విద్వేషాలను రెచ్చగొడుతూ మతాల మధ్య చిచ్చుల పెడుతూ దేవుడి పేరుతో పబ్బం గడుపుకుంటూ కులాల పేరుతో గొడవలు పెడుతూ చోద్యం చూస్తుందని ఆయన విమర్శించారు. ఆనాటి నుండి నేటి వరకు ఎర్రజెండా అప్పుడు ఇప్పుడు ఎప్పటికీ పేద ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడంలో నిత్యం ప్రజా పోరాటంలో ఉండి, ఎన్నో పోరాటాలు ఉద్యమాలు చేసి ప్రజల పక్షాన నిలబడిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని ఆయన కొనియాడారు. ఏడాది కాలంగా భారత దేశ వ్యాపితంగా జరుగుతున్న సిపిఐ శాతవాసంతాల వేడుకలు ముగింపు సందర్భంగా జనవరి 18 వ తేదీన లక్షలాది మందితో భారీ ర్యాలీ, బహిరంగ సభ ఖమ్మం జిల్లాలో నిర్వహించడం జరుగుతుంది కాబట్టి ఆ కార్యక్రమంలో కార్మికులు అందరూ పాల్గొవాలి అని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మహిళా సమాఖ్య నాయకురాలు వాణి, రాములమ్మ,ఈరమ్మ, రేణుక, భాగ్యలక్ష్మి, లక్ష్మి, రజియా, ఈరమ్మ మాబి, మునెమ్మ, నరసిం హులు, వీరాంజిగౌడ్, వీరేష్, రాములమ్మ, సావిత్రమ్మ, ఆసంబి, తదితరులు పాల్గొన్నారు.




# ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయండి

**జమ్మలమడుగు టౌన్ (ప్రజా జ్యోతి వీసీ పుల్లయ్య న్యూస్) :** ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటయు)అనుబంధం ఆధ్వర్యంలో జమ్మలమడుగు పోస్ట్ ఆఫీస్ సచివాలయం ఆవరణలో విశాఖలో జరుగుతున్న సిఐటియు ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలని. జమ్మల మడుగు సిఐటియు కార్యదర్శి దాసరి విజయ్. అంగన్వాడి యూనియన్ అధ్యక్షులు లక్ష్మీదేవి. కార్యదర్శి భాగ్యమ్మ. సిఐటియు ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలని కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం సిఐటియు కార్యదర్శి దాసరి విజయ్. అంగన్వాడీ యూనియన్ అధ్యక్షులు లక్ష్మీదేవి. కార్యదర్శి భాగ్యమ్మ మాట్లాడుతూ, హాలో కార్మిక, చలో విశాఖ, అన్న నినాదంతో పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ యావత్ కార్మిక వర్గం విశాఖలో జరుగుతున్న అఖిలభారత మహాసభలకు హాజరై ఈ కార్యక్రమాన్ని ఘనవిజయం చేయాలని కోరారు. దేశంలో బిజెపి పాలనలో ఏ ఒక్క కార్మికుడు కూడా కడుపునిండా తిండి లేకుండా బతకాల్సిన దారుణమైన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. గత 2014 నుండి బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి నిరంతరం శ్రామికులను కార్మిక వర్గాన్ని బిజెపి అణిచివేయడం తప్ప ఎక్కడ కూడా కార్మికుల అభివ ృద్ధి కోసం పనిచేసిన దాఖలాలు లేవని అన్నారు. దేశ, రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి సెంటర్లను తగ్గిస్తున్నారే తప్ప. కేంద్రంలో బిజెపి ఏర్పడనప్పటి నుండి ఇప్పటివరకు ఎక్కడ కూడా సంబంధిత జనానికి సరిపడా సెంటర్లు లేవని తెలిపారు. దీనికి ప్రధాన కారణం వార్షిక బడ్జెట్లో అంగన్వాడికి రావలసిన నిధులను ప్రతి సంవత్సరం అధిక మొత్తంలో కోత పెడుతున్నారు. అంగన్వాడి బలోపేతానికి ప్రోత్సాహం ఎక్కడ కనిపించడం లేదని మండిపడ్డారు. అనేక ఏళ్ల నుండి అంగన్వాడీలో పనిచేస్తున్న వర్కర్లకు, ఆయాలకు, జీతాలు పెంచకపోవడం దుర్మార్గమని అన్నారు. దశాబ్దాల తరబడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు,వర్కర్లతో ఆయాలతో పని చేయించుకొని నిర్దాక్షణంగా రిటైర్మెంట్ ఇస్తున్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు లక్ష్మి కళ. సివి.రమాదేవి. అలేఖ్య. లక్ష్మీ కుమారి. సరస్వతి. మేరీ. హరిప్రియ. హసీనా. వీరితోపాటు మిగతా వర్కర్లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కళా వెంకటరావు చొరవతో సీఎం సహాయ నిధి

- బాధితుల ఇంటికి వెళ్లి సి.ఏం.ఆర్.ఎఫ్ చెక్కులు అందజేసిన యువనేత రామ మల్లిక్
- అప్పన్నవలసలో రూ. 14 లక్షలతో పాఠశాల గదులకు శంకుస్థాపన
- కందిపేట, శివరాం, గరివిడి టౌన్ లబ్ధిదారులకు భారీ ఆర్థిక సాయం
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ఆశయాలే మార్గదర్శకం
- రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు



**చీపురుపల్లి,ప్రజా జ్యోతి న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమం, అభివ ృద్ధి పరుగులు పెడుతోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, యువనేత కిమిడి రామ మల్లిక్ నాయుడు అన్నారు. శనివారం ఆయన గరివిడి మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించి, అబివ ృద్ధి పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు, ఆపదలో ఉన్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ( సి.ఎం.ఆర్.ఎఫ్ ) చెక్కులను పంపిణీ చేశారు.

**పాఠశాల అభివ ృద్ధికి శ్రీకారం :** మొదటగా అప్పన్నవలస గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రూ. 14 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అదనపు తరగతి గదులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయికి తీర్చిదిద్దుతున్నారన్నారు .స్థానిక ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు సహకారంతో మండలంలోని అన్ని పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

**బాధితుల ఇంటికి వెళ్లి చెక్కుల పంపిణీ :** అనంతరం, అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ వైద్య సహాయం కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారుల సమస్యలను స్థానిక ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు ముఖ్యమంత్రి ద ృష్టికి తీసుకువెళ్లారు.దీంతో సీఎం సహాయనిధికి ద్వారా మంజూరైన నగదును ఇంటింటికీ వెళ్లి యువనేత రామ మల్లిక్ నాయుడు స్వయంగా వెళ్లి చెక్కులను అందజేశారు.గరివిడి టౌన్ వినాయక కాలనీకి చెందిన తత్రాజు శారదకి మంజూరైన రూ. 2,00,303 ల భారీ ఆర్థిక సాయం చెక్కును అందజేశారు.కందిపేట గ్రామానికి చెందిన మీసాల రూపకి మంజూరైన రూ. 24,372 ల చెక్కును అందజేశారు.వీటితో పాటు శివరాం గ్రామానికి చెందిన పిన్నింటి ధనలక్ష్మికి రూ. 20,000 ,గొర్లె రవణమ్మ కి రూ. 20,000 ల చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా యువనేత రామ మల్లిక్ నాయుడు మాట్లాడుతూ.. గతంలో ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం పేదల కష్టాలను గుర్తించి నేరుగా వారి ఇళ్ల వద్దకే సాయం అందిస్తోందని పేర్కొన్నారు. చీపురుపల్లి నియోజకవర్గ అభివ ృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న స్థానిక ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావుకి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక కూటమి నాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు , ప్రజలు పాల్గొన్నారు.

# అఖిల భారత రెడ్డి సంఘం మండల అధ్యక్షుడిగా రమణారెడ్డి



**బద్వేలు, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి న్యూస్) :** అఖిలభారత రెడ్డి సంఘం బద్వేలు మండల అధ్యక్షుడుగా చింతలచెరువు గ్రామానికి చెందిన బిజివేముల రమణారెడ్డి నీ నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేండ్ల. వెంకటసుబ్బారెడ్డి, బద్వేలు నియోజకవర్గ అధ్యక్షులు ఒంగోలు నరసింహారెడ్డి నియమించడం జరిగిందని ఆన్నారు ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ అఖిలభారత రెడ్డి సంఘంలో నాపై నమ్మకంతో నాకు అవకాశం కల్పించిన బద్వేలు మండల అధ్యక్షుడిగా నియమించినందుకు మండల వ్యాప్తంగా సంఘాన్ని అభివ ృద్ధి చేసేందుకు క ృషి చేస్తానని ఆయన ఆన్నారు నాకు ఈ పదవి రావుటకు క ృషి చేసిన మాచుపల్లి వెంకటక ృషా?రెడ్డి, నాగేండ్ల సుబ్బారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి కి క ృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

## ఉప్పర సగర సంఘం గ్రామ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక




**పెద్దకడబూరు డిసెంబర్ 27( ప్రజా జ్యోతి)ఫ** పెద్దకడబూరు మండలం హెచ్.మురవణి గ్రామ ంలో జిల్లా ఉప్పర సగర సంఘం అధ్యక్షుడు గోనబావి గోపాల్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. అధ్యక్షుడిగా భీమేష్, ప్రధాన కార్యదర్శిగా మోహన్, ట్రెజరర్గా నరసింహులు నియామకమయ్యారు. కులస్థుల అభివ ృద్ధికి, సంక్షేమానికి నూతన కమిటీ క ృషి చేయాలని, అందరూ అన్ని రంగాల్లో రాణించాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపుని చ్చారు. ఈ సందర్భంగా ఉప్పర సగర సంఘం అధ్యక్షుడు గోనబావి గోపాల్ మరియు మంత్రా లయం నియోజకవర్గం అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూమంత్రాలయం తాలుకాలో అత్యధికంగా ఉప్పర కులస్థులు ఉన్నారని వారికి ప్రభుత్వం గుర్తింపునివ్వాలన్నారు. సామాజికంగా ఆర్థికంగా, రాజకీయంగా ఎదుగదలకు ప్రధాన్యతనివ్వాలన్నారు. నూతనంగా ఎన్నుకోబడిన సభ్యులు మాట్లాడుతూ ఉప్పర కులస్థుల అభివ ృద్ధికి తమవంతు క ృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు గోవిందు కల్లుకుంట చిన్న అయ్యన్న, రాగి మాన్ దొడ్డి రమేష్ నరసింహులు, ఉరుకుందు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# డిగ్రీ తృతీయ సంవత్సరం సెమిస్టర్ పరీక్ష ఫలితాలను విడుదల చేసిన ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మయ్య, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ కె. నాగరాజు




**గుంతకల్లు డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి):** స్థానిక (శ్రీ కన్యకా పరమేశ్వరి ఎస్కేపీ) ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఆటోనమస్), గుంటకల్లో నిర్వహించిన యు.జి. బి.ఏ., బి.కాం., బి.ఎస్సి. త ృతీయ సంవత్సర విద్యార్థుల సెమిస్టర్ పరీక్షల ఫలితాలను శనివారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఏ. లక్ష్మయ్య మరియు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా. కె. నాగరాజు విడుదల చేశారు.ఈ పరీక్షల్లో 270 మంది విద్యార్థు లు హాజరు కాగా 178 మంది విద్యార్థులు ఉత్తీరు?లయ్యారు. ఉత్తీర?త శాతం 66.67% గా నమోదైంది. డా. ముక్తా పి 8.60 ఎస్జీపీఏ సాధించి కళాశాల టాపర్గా నిలిచినట్లు ప్రిన్సిపాల్ డా. ఏ. లక్ష్మయ్య మరియు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా. కె. నాగ రాజు తెలిపారు. విజయవంత మైన విద్యార్థులను అభినంది స్తూ, వారి భవిష్యత్ విద్యాభి వ ృద్ధికి కళాశాల యాజమా న్యం క ృషి చేస్తుందని తెలిపా రు. ప్రిన్సిపాల్ డా. ఏ. లక్ష్మయ్య మాట్లాడుతూ మార్కుల మెమోలు డిపార్ట్ మెంట్ ద్వారా పంపిణీ చేయబడతాయని చెప్పారు. విద్యార్థులు 29-12-2025 నుండి 06-01-2026 లోపు ఫలితాల పునర్విచారణ / రీకౌంటింగ్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.అలాగే మొదటి సెమిస్టర్ డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు మొదటి సెమిస్టర్ పరీక్షల రిజల్ట్స్ త్వరలో విడుదల చేస్తామని ప్రిన్సిపాల్ డా. ఏ. లక్ష్మయ్య మరియు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా. కె. నాగరాజు తెలిపారు.విద్యార్థులు తమ తదుపరి తరగతులకు హాజరు కావాల ని, 02-01-2026 తేదీ నుంచి తరగతులు ప్రారంభమవుతా యని తెలిపారు. మొదటి సెమిస్టర్ పరీక్షలు జనవరి 20, 2026 నుండి ప్రారంభమవుతా యని తెలిపారు. విద్యార్థులు పరీక్షల ఫీజు సమయానికి చెల్లించాలని సూచించారు. కళాశాల కార్యక్రమాల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని ఈ సందర్భగా ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు విజ్ఞప్తి చేశారు.

# అంచేలంచేలుగా ఎదిగిన వీరంకి వీరస్వామి..!!

**పార్టీ కార్యక్రమాలను తుచా-తప్పకుండా నిర్వహించే నాయకుడు వీరంకి వీరస్వామి..!!**

**పార్టీలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్న నాయకుడు వీరంకి వీరస్వామి..!!**

**నాటి-నుంచి నేటి వరకు టీడీపీ పార్టీ కోసం కట్టుబడి పని చేస్తున్న నాయకుడు వీరంకి వీరస్వామి...!!**

**ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అభిమానిగా వుంటూ పార్టీలో మరింత ఉత్సాహంతో పని చేస్తున్న నాయకుడు వీరంకి వీరస్వామి..!!**



**నందిగామ/జి.కొండూరు:( డిసెంబర్ 27, ప్రజా జ్యోతి నాగేశ్వరరావు బ్యూరో జి.కొండూరు):**ఎన్టీఆర్ జిల్లా నంది గామ నియోజకవర్గం కంచల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు వీరంకి వీరస్వామి మొదటి నుంచి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ,నాటి-నుంచి నేటి వరకు టీడీపీ పార్టీలోనే కొనసాగుతూ,పార్టీ కార్యక్రమాలను తూచ-తప్పకుండా నిర్వహిస్తున్న నాయకుడు వీరంకి వీరస్వామి గా చెప్పుకోవచ్చు.మంచి మనసున్న వ్యక్తిగా.. .ఆపదలో ఉన్న వారికి ఎప్పుడు పలు మార్లు సహా యం చేస్తూ తనకంటూ...ఒక ప్రత్యేక స్థానం ఏర్పరచుకున్న వ్యక్తి వీరంకి వీరస్వామి గా చెప్పుకోవచ్చు.సామాన్య కార్యకర్తగా రాజకీయ జీవితం మొదలు పెట్టి అంచలంచలుగా తన కుంటూ ఒక ప్రత్యేక స్థానం ఏర్పరచుకున్న వ్యక్తి వీరంకి వీరస్వామి గా చెప్పుకోవచ్చు.అలాగే పార్టీ కోసం కష్టపడుతూ, పార్టీ బలోపేతానికి తన వంతు శ్రమించిన వ్యక్తి వీరంకి వీరస్వామి గా చెప్పుకోవచ్చు.అలాగే వీరంకి వీరస్వామి మంచి మనసున్న వ్యక్తిగా... పార్టీలో అందరినీ కలుపుకొని పోతూ... అందరి మన్నలను పొందారని చెప్పవచ్చు.నందిగామ టిడిపి మండల పార్టీ అధ్యక్షులుగా... వీరస్వామి పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు కార్యక్రమాలను తూచ.. తప్పకుండా అమలప రుస్తూ వచ్చారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అర్హత కలిగిన వారికి ఉచితంగా సబ్సిడీ గ్యాస్ బండలను పంపిణీ చేయించడంలో కానీ, ఉచిత బస్సు ప్రయాణంలో మహిళలను చైతన్య పరచడంలో గాని,తల్లి దీవెన పథకం ద్వారా తల్లిదండ్రుల ఖాతాలో డబ్బులు జమ చేయించడంలో గాని,హర్హత కలిగిన పెన్షన్ దారులకు సకాలంలో పెన్షన్ ఇప్పించడంలో గాని, ఇలా ప్రతి సంక్షేమ పథకం లబ్ధిదారులకు అందే విధంగా మండల పార్టీ అధ్యక్షులు వీరంకి వీరాస్వామి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని చెప్పవచ్చు. నందిగామ నియోజవర్గం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అడుగుజాడల్లో నడుస్తూ టిడిపి బలోపేతానికి వీరంకి వీరస్వామి క ృషి చేస్తున్నారు.పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, పార్టీ కోసం వీరంకి వీరస్వామి చేస్తున్న పనితీరును గుర్తించి,నందిగామ నియోజకవర్గం శాసనసభ్యులు తంగిరాల సౌమ్య, మండల పార్టీ అధ్యక్షులు బాధ్యతలు అప్పగించడం విశేషం!వీరంకి వీరస్వామి రాబోయే రోజుల్లో మరెన్నో మంచి పనులు చేస్తూ, పార్టీ బలోపేతం కు మరింత దోహదపడుతూ,పార్టీ కి అండగా నిలుస్తూ, మరెన్నో పదవులు వీరంకి వీరస్వామి కి దక్కాలని ఆశిద్దాం....!!!!

# ప్రగతికి దోహదపడే పనులను గుర్తించాలి : డ్రామా ఈపిడి



**పోడూరు ( ప్రజా జ్యోతి ) డిసెంబర్ 27:** గ్రామాల సమగ్ర ప్రగతికి రైతంగానికి అవసరమైన పనులను గుర్తించి సక్రమంగా పని చేయాలని డ్వామా ఏపిడి జీవీకే మల్లికార్జునరావు అన్నారు. పోడూరు ఎంపీడీవో కార్యాలయం వద్ద శనివారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పై సామాజిక తనిఖీ పై ఎంపీడీవో బివిఎల్ మంగాకుమారి అధ్యక్షతన ప్రజా వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 -25 ఏడాదికి సంబంధించి ఉపాధి హామీ పనులు, పింఛన్లు, పంచాయతీరాజ్ పనులపై గ్రామాల వారీగా సామాజిక తనిఖీ నిర్వహించమన్నారు. రూ.51,423 రికవరీ కి ఆదేశించామన్నారు. సుమారు రూ. 13 వేలు రూ.14,415 రెక్టిఫికేషన్ కు, రూ. 10,44 ,274 ఎంక్వయిరీ కి ఆదేశించేయమన్నారు. పంచాయతీరాజ్ పనులకు సంబంధించి రూ.44,418 రెక్టిఫికేషన్కు ఆదేశించామన్నారు. గ్రామాభివ ృద్ధికి చేపట్టే ఒక ఉపాధి హామీ పనులు ప్రభుత్వానికి కార్మికులకు ఇబ్బందులు లేకుండా ఉపయోగపడేలా గ్రామసభ నుంచి తీర్మానం అనంతరం పనులు చేపట్టాలని తెలియజేశారు 18వ సామాజిక తనిఖీ నిర్వహించిన ఆదేశాలకు అనుగుణంగా సూచించిన విధానాలకు అనుగుణంగా అక్రమాలకు తావు లేకుండా పనులు చేపట్టాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. కార్యక్రమంలో డీవీవో కోట పురుషోత్తం, అంబుడ్స్ మెన్, జే. ఆదినారాయణ, ఐ క్యు సి ఓ శ్రీకాంత్, ఏపీఈ ఏవి. సాగర్, డిఎల్డిఓ జీ.రాణి, ఎస్ఆర్పి కె రాము, ఎంపీపీ ఎస్. సుమంగళి, టీపీ బాబురావు, సి ఓ పల్లారావు ఫీల్డ్ అసిస్టెంట్లు, వివిధ గ్రామాల సర్పంచులు కార్యదర్శులు పాల్గొన్నారు.

# నేరరహిత సమాజానికి మీ వంతు సహకారం అందించాలని!...

**యువత మత్తుకు బానిస కాకుండా కెరీర్ పై ద ృష్టి పెట్టాలి!**

**ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి!...ఎస్సై సంతోష్ కుమార్!**



**వి.ఆర్.పురం,డిసెంబర్27(ప్రజా జ్యోతి)**యువత మత్తుపదార్థాలకు బానిస కాకుండా,నేర రహిత సమాజానికి,మీవంతు సహకారం అందించాలని,వరరామచంద్రాపురం,ఎస్సై సంతోష్ కుమార్,యువతకు పిలుపునిచ్చారు.శనివారం వరరామచంద్రాపురం,మండల పోలీస్,స్టేషన్ పరిధిలోని, అన్నవరం గ్రామంలోఎస్సై సంతోష్ కుమార్,పర్యవేక్షణలోగ్రామస్తులకు,అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా,ఎస్సై సంతోష్ కుమార్, మాట్లాడుతూ రోడ్డు భద్రత,మహిళలపై జరుగుతున్న నేరాలు,ఫోన్ యాప్ ల్లో సైబర్ నేరాలు,మోసాలుపై యువత పూర్తి అవగాహన కలిగి ఉండాలని వివరించారు.యువత మత్తుకు బానిస కాకుండా,కెరీర్ పై ద ృష్టి పెట్టాలని,సూచించారు.ప్రతీఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు తప్పసరిగా పాటించాలని,ర్యాస్ డ్రైవింగ్ చేసినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మహిళలపై నేరాలు జరిగితే వెంటనే పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయాలని,ఫోన్ ద్వారా ఇంప్రమేషన్ ఇవ్వాలని సూచించారు.సైబర్ మోసాలపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సమస్యలు ఏవైనా సంభవిస్తే భయపడకుండా ముందుకు రావాలని కోరారు.గంజాయి,వంటి మత్తుపదార్థాలు వినియోగం యువత భవిష్యత్ డైలమాలో పడుతుందని,గ్రామాల్లో అలాంటి కార్యకలాపాలు జరిగితే పోలీస్ లకు సహకరించాలని కోరారు.నేరరాహిత సమాజానికి మీ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తిచేశారు అన్నవరం గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

# బాపట్ల బీచ్లలో నూతన సంవత్సర వేడుకలకు కఠిన నిబంధనలు

**రిసార్ట్స్, హెూటళ్లలో లిక్కర్ పార్టీలు నిషేధం**

**అనుమతి లేకుండా ఈవెంట్లు నిర్వహిస్తే చర్యలు**




**బాపట్ల డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) ..** నూతన సంవత్సరం, ఇతర వేడుకల సందర్భంగా బాపట్ల జిల్లా పరిధిలోని బీచ్ ప్రాంతాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి కార్యక్రమాలకూ అనుమతి ఉండదని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ స్పష్టం చేశారు. రిసార్ట్స్, హెూటళ్లు, రెస్టారెంట్లలో కార్యక్రమాలు నిర్వహించాలంటే ముందస్తుగా పోలీస్ శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. లిక్కర్ పార్టీలకు పూర్తిగా నిషేధం ఉంటుందని హెచ్చరించారు.శనివారం జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయంలో సూర్యలంక, వాడరేవు,పాండురంగాపురం, రామాపురం బీచ్ ప్రాంతాల్లో ఉన్న రిసార్ట్, హెూటల్ యజమానులతో జిల్లా ఎస్పీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లా పర్యాటకంగా వేగంగా అభివ ృద్ధి చెందుతున్న ప్రాంతమని, కుటుంబ సమేతంగా వచ్చే యాత్రికులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత అందరిదని తెలిపారు.ఇతర రాష్ట్రాల నుంచి కూడా యాత్రికులు అధికంగా వస్తున్న నేపథ్యంలో భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. అతిథులుగా వచ్చిన వారి భద్రత పూర్తిగా నిర్వాహకులదేనని స్పష్టం చేశారు. ప్రతి రిసార్ట్, హెూటల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, కనీసం 30 రోజులు ఫుటేజ్ నిల్వ ఉంచాలని ఆదేశించారు.రాత్రి సమయాల్లో బీచ్ ప్రాంతాల్లో ఎవరూ ఉండకూడదని, మద్యం సేవించి సముద్రంలోకి వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు, రిసార్ట్ మూసివేతతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

# ఆయుధాల పనితీరు పై పరిజ్ఞానం పెంచుకోండి

- కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్

వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ లో పాల్గొని, ఆయుధాల నైపుణ్యాలను పరీక్షించిన జిల్లా ఎస్పీ.



**డిసెంబర్ 27 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ...పోలీసు అధికారులు, సిబ్బంది తమ విధుల్లో వినియోగిస్తున్న ఆయుధాల పనితీరుపై పరిజ్ఞానం పెంపొంది ంచుకోవాలని కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ తెలిపారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో కడప నగర శివార్లలోని ఫైరింగ్ రేంజ్ లో పోలీస్ అధికారులకు వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహించారు. ఈ సంధర్బంగా జిల్లా ఎస్పీ బుధవారం వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ లో పాల్గొన్నారు. ఆయుధ నైపుణ్యాలను పరీక్షించారు. ఫైరింగ్ ప్రాక్టీస్ లో పోలీసులు విధుల్లో వినియోగించే ఆయుధాలతో ఫైరింగ్ చేయించారు. ఫైరింగ్ లో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులను, సిబ్బందిని అభినందించారు. అధికారులు, సిబ్బందికి ఫైరింగ్ గురించి జిల్లా ఎస్పీ దిశా నిర్ధేశ%శీ% చేశారు. ఫైరింగ్ లో ప్రతి ఒక్కరు పాల్గొని మంచి మెళకువలు నేర్చుకోవాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు చాలా కీలకమన్నారు. అత్యవసర సమయాలలో ప్రజల మాన,ధన,ప్రాణ రక్షణకై ఎల్లవేళలా సంసిద్ధులై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ బి.రమణయ్య, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్పీ ఎన్. సుధాకర్, జిల్లాలోని డి.ఎస్పీలు, సి.ఐ లు, ఎస్.ఐ లు పాల్గొన్నారు.

# శ్రీ కోదండరామస్వామి ఆలయ కమిటీ సభ్యులుగా నియమితులైన సభ్యులు ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి

: గుమ్మనూరు నారాయణస్వామి

ఘనంగా కోదండరామ స్వామి ఆలయం

నూతన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం




**గుంతకల్లు డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలోని శ్రీ కోదండ రామస్వామి దేవాలయ ధర్మకర్తల ప్రమాణ స్వీకారం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి కర్నూలు జిల్లా కూడా చైర్మన్ చైర్మన్ సోమ శెట్టి వెంకటేశ్వర్లు, గుంతకల్లు మండల టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి,తుగ్గిలి టిడిపి సీనియర్ నాయకులు నాగేంద్ర, టిడిపి డాక్టర్ సెల్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు, రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్, జనసేన గుంతకల్లు నియోజకవర్గం సమన్వయకర్త వాస్తగిరి మణికంఠ, బిజెపి నాయకులు హరిహరనాథ్, బండారు క ృష?మూర్తి పాల్గొని, నూతనం గా ఎన్నికైన ఆలయ కమిటీ సభ్యులను ఆలయ కమిటీ ఈవో ద్వారా ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అతిథులు మాట్లాడుతూ శ్రీ కోదండ రామస్వామి ఆలయ ధర్మకర్త లుగా నియమితులైన కమిటీ సభ్యులు ఏకాగ్రతతో క ృషితో స్వామివారిని సేవలు అందించి స్వామివారి అనుగ్రహం పొందా లని ఆలయ అభివ ృద్ధికి క ృషి చేయాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ ప్రభుత్వం ఎమ్మెల్యే గుమ్మనూ రు జయరాం కమిటీ సభ్యుల కు, పార్టీల సమానత్వం ఉండే లా సభ్యులను ఎన్నిక చేసార ని తెలిపారు. పార్టీ అధికారం లోకి రావడానికి క ృషి చేసిన నాయకులను గుర్తుపెట్టుకుని ఎలాంటి విన్నపాలు చేయకుం డానే కమిటీ సభ్యులుగా ఎన్నిక చేసినందుకు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కు, గుమ్మనూరు నారాయణ స్వామికి కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.గత వైసిపి ప్రభుత్వం లో దేవాల యాల పైన అనేక దాడులు జరిగాయి కులమత విద్వేషా లు రెచ్చగొట్టి రాముని తలను ఖండించారు. అలాగే రథాన్ని తగలబెట్టడం చూసాము.కానీ నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో కూటమి ప్రభు త్వం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం సహకారంతో ప్రతి ఊరిలో వెంకటేశ్వరుడు గుడి నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేసి మొదలుపెట్టారు. గత ఐదు సంవత్సరాలు పాలనలో రాక్షసుడు ముఖ్యమంత్రిగా ఉన్నాడని అన్నారు. కూటమి ప్రభుత్వం లో ప్రజలంతా సుఖ సంతోషాలతో, శాంతిభద్రలతో ఉన్నారని తెలిపారు. ఎంపికైన కమిటీ సభ్యులను కూటమి నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# డిప్యూటీ తహశీల్దార్ , ఎస్సై చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ




**గుడిబండ (ప్రజా జ్యోతి) డిసెంబర్ 27..** గుడిబ ండ: మండల కేంద్రంలో శనివారం విశాలాంధ్ర దినపత్రిక 2026 సంవత్సరానికి సంబంధించిన కోర్ట్ క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రాంభూపాల్ రెడ్డి, ఎస్సై రాజ్ కుల్లాయప్ప ముఖ్య అతిథులుగా పాల్గొని, వారి చేతుల మీదుగా నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరి ంచారు.ఈవారు మాట్లాడుతూ"ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, వాటి పరిష్కారానికి క ృషి చేస్తున్న విశాలాంధ్ర దినపత్రిక పాత్ర అపూర్వమైనది. నిత్యం మారుతున్న ప్రభుత్వాలు, ప్రజాప్రతి నిధులు ఉన్నా, విశ్వసనీయతను కోల్పోకుండా దాదాపు 70 సంవత్సరాలుగా ప్రజల మనసు ల్లో స్థానం సంపాదించుకుంది. ఇది ఒక పత్రికకు సాధ్యమైన గొప్ప విజయంగా భావించాలి" అని ప్రశంసలు కురిపించారు.వారు మరింతగా మాట్లాడుతూ, "ఇలాంటి పత్రికలు ప్రజల అభిప్రాయాలను ప్రభుత్వానికి చేరవేసే వేదికలుగా నిలుస్తాయి. న్యాయవ్యవస్థకు సంబంధి ంచిన సమాచారం ప్రజలకు అందుబాటులో ఉండేలా కోర్ట్ క్యాలెండర్ రూపంలో అంది ంచడం అభినందనీయం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గుడిబండ విశాలాంధ్ర పత్రిక విలేకరి శివన్న పాల్గొని, స్థానికంగా పత్రిక సేవలను మరింత విస్త ృతంగా ప్రజలకు చేరవేయడంలో తన పాత్రను కొనసాగిస్తున్నారు.ఈ కార్యక్రమం స్థానికంగా మంచి స్పందనను పొందింది. పత్రికా రంగంలో విశాలాంధ్ర దినపత్రిక చేస్తున్న సేవలు, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడంలో చూపుతున్న నిబద్ధత ఈ సందర్భంగా మరోసారి చర్చనీయాంశమయ్యాయి.

# వంద కోట్ల బడ్జెట్ సమావేశం నిమిషాల్లో ముంగించడంలో ఆంతర్యం ఏమిటి? - ఇర్ఫాన్



**డిసెంబర్ 27 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రొద్దుటూరు మున్సిపల్ కౌన్సిల్‌లో నేడు నిర్వహించిన వంద కోట్ల రూపాయల బడ్జెట్ సమావేశం ప్రజాస్వామ్యానికి నేరుగా సవాల్ చేసినట్టుగా మారిందని కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఇరాాన్ భాష తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. వంద కోట్ల రూపాయలతో కూడిన కీలక బడ్జెట్ సమావేశాన్ని కేవలం కొద్ది నిమిషాల్లోనే ముగించడం వెనుక ఆంతర్యం ఉందని కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ తీవ్రంగా విమర్శించారు. పదిన్నరకు షెడ్యూల్ చేసిన ఈ సమావేశంలో చైర్‌పర్సన్ సభలో కూర్చున్న వెంటనే బడ్జెట్ ఆమోదమైందని ప్రకటించి సమావేశాన్ని ముగించడం ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడిచినట్టేనని అన్నారు. మున్సిపాలిటీ ఆదాయాలు, వ్యయాలు, నిధుల వినియోగం, నిల్వలు, రాబడులు వంటి అంశాలపై సభలో విస్త ృత చర్చ జరగాల్సి ఉండగా కేవలం కొద్దిమంది సభ్యులతో హుటాహుటిన నిరయం తీసుకోవడం ఏ రాజ్యాంగ హక్కుతో జరిగిందని ఇరాాన్ భాష ప్రశ్నించారు. మున్సిపాలిటీ ప్రజాధనం కుటుంబ ఆస్తిలా భావిస్తూ మున్సిపాలిటీని "కుటుంబ వ్యాపారం"గా మార్చారని తీవ్ర ఆరోపణలు చేశారు. అధికార పార్టీ ఇటు ప్రతిపక్షం ఇరువురు కూడా నామమాత్రంగా మౌనం పాటిస్తూ ఈ ప్రజావ్యతిరేక నిర?యాలకు మద్దతుగా నిలుస్తున్నారని మండిపడ్డారు. ప్రొద్దుటూరు పట్టణ అభివ ృద్ధిపై, పురపాలక సంఘ నిధులపై చిత్తశుద్ధి ఉంటే వంద కోట్ల బడ్జెట్‌ను కొద్ది నిమిషాల్లో ఎలా ఆమోదిస్తారని నిలదీశారు. అలాగే, పెట్రోల్ బంక్ వ్యవహారంలో అవినీతి జరిగిందని సాక్షాత్తు కమిషనర్ నిర్ధారించినప్పటికి 2022 నుంచి ఇప్పటి వరకు జరిగిన క్రెడిట్ కార్డుల కమిషన్లపై ఎందుకు చర్చించలేదని ప్రశ్నించారు. నేడు సమావేశం నామమాత్రపుగా జరగడం వెనుక ప్రజల ద ృష్టిని మళ్లించాలనే రాజకీయ దురుద్దేశం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ప్రొద్దుటూరు ప్రజలకు సమాధానం చెప్పే ధైర్యం లేకే ఇలా నిమిషాల్లోనే సభను ముగించారని ఆరోపించారు. ఇలాంటి ప్రజావ్యతిరేక నిర?యాలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అవసరమైతే ఉద్యమాలకు కూడా సిద్ధమని ఇరాాన్ భాష హెచ్చరించారు. వంద కోట్ల బడ్జెట్ సమావేశాన్ని కొద్ది నిమిషాల్లో ముగించడం ప్రజాస్వామ్యానికి అవమానమని, ప్రొద్దుటూరు ప్రజలు దీనికి తగిన సమాధానం కోరుతున్నారని ఆయన స్పష్టం చేశారు.

# చిరుసంచుల పథకం క్రింద సాగుచేసిన కంది,శనగ పంటలను పరిశీలించిన అధికారులు

చిరుసంచుల పథకం క్రింద సాగు చేసిన ఆయా పంట రకాలు మన ప్రాంతానికి ,మన నేలలకు అనువైనవా కావా అని తెలుసుకోవడం కొరకే అని తెలిపిన మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి.

మొక్కల సాంద్రత మరియు పెరుగుదల ,చీడ పీడల ఉధృతిని గమనించిన డాట్ సెంటర్ కో ఆర్డినేటర్ యన్.క్రిష్ణ ప్రియ

- డాట్ సెంటర్ కో ఆర్డినేటర్

**డిసెంబర్ 27 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్**



ముద్దనూరు మండలంలోని బడుగువారిపల్లె అలాగే రాజుగురువాయపల్లె గ్రామాల్లో చిరుసంచుల పథకం క్రింద సాగు చేసిన కంది యల్ ఆర్ జి 454,యల్ ఆర్ జి 52 రకాలను మరియు శనగ యన్ బి జి 1469 అలాగే యన్ బి జి 452 రకాలను డాట్ సెంటర్ కో ఆర్డినేటర్ యన్.క్రిష? ప్రియ స్థానిక మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి తో కలసి పరిశీలన చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా క్రిష? ప్రియ మాట్లాడుతూ బడుగు వారిపల్లె గ్రామంలో రైతు వెంకట రమణయ్య మినికిట్స్ క్రింద సాగు చేసిన కంది పంటలో ఒక చదరపు మీటర్ లో ఉన్న మొక్కల సాంద్రత ను ,అలాగే మొక్క ఎత్తు,ఎన్ని కొమ్మలు వచ్చాయి అలాగే పూత,కాయ లను పరిశీలించినట్లు తెలిపారు.తదుపరి రాజుగురువాయపల్లె గ్రామంలో నరేంద్ర అనే రైతు పోలములో మినికిట్స్ క్రింద సాగు చేసిన యన్ బి జి 1469 రకం,అలాగే యన్ బి జి 452 రకానికి మధ్య వ్యత్యాసం ఒక చదరపు మీటరు లో ఉన్న మొక్కల సాంద్రత మరియు మొక్క ఎత్తు,అలాగే కొమ్మ పెరుగుదల ను గమనించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి మాట్లాడుతూ రైతుల పొలాల్లో ప్రయోగాత్మకముగా చిరుసంచుల రూపములో విత్తనాలను అందించి పంట నాటే సమయం నుండి కోత దశ వరకు పలు మార్లు పంటను పరిశీలించి ఏ విధంగా మొలక శాతం,పెరుగుదల ఉంది,మొక్క లో కొమ్మల సాంద్రత,అలాగే ఏ విధమైన చీడ పీడలు ఆశిస్తున్నాయు ,పూత కాయ,ఏ విధంగా వస్తుంది మొదలగు విషయాలను క్షుణంగా రెండు రకాల ను పక్క పక్కనే సాగు చేసి పరిశీలిం చడం జరుగుతుంది అన్నారు.అలాగే మన ప్రాంతానికి,మన నేలల్లో పంట సాగు కు అనుకూలంగా ఉన్నాయా లేదా అనే విషయాలను గమనించడం జరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో తదితర రైతులు రమణయ్య,నరేంద్ర మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టువరకు నీరు వదలాల్సిందే



: ఎంపీపీ నాయక్ మహమ్మద్ వసీం


**శిరివెళ్ళ ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 27 ..** శిరివెళ్ల మండల పరిధిలోని తెలుగుగంగ కేసీ కెనాల్ ఆయకట్టు కింద చివరి ఆయకట్టు వరకు సాగునీరు వదలాలని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు నాయక్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ అభివ ృద్ధి కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ వసీం మాట్లాడుతూ 2025 ఖరీఫ్ సీజన్ లో పలు తుఫాన్లు అన్నదాతల పాలిట శాపంగా మారి దిగుబడులు పతనం అయ్యాయని అన్నారు. తద్వారా రైతన్నలు కోలుకోలేని నష్టాలను చెవి చూశారని చివరి ఆయకట్టు వరకు ఏప్రిల్ నెల వరకు సాగునీరు అందిస్తే రెండవ పంట రబీలోనైనా అధిక దిగుబడులు సాధించి నష్టాల నుండి గట్టెక్కే పరిస్థితులు ఉన్నాయని ఎంపీపీ ఆదేశించారు. కేసీ కెనాల్ తెలుగు గంగా ఆయకట్టు ఏ ఈలు వర్క్ ఇన్స్పెక్టర్లు ఆరుతడి పంటలకు విడతల వారీగా నీరు అందిస్తామని చెప్పిన మాటలకు ఆయనపై విధంగా స్పందించారు. పంచాయతీరాజ్ డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసుల శర్మ గ్రామ వార్డు సచివాలయాల డిప్యూటీ ఎంపీడీఓ అశ్విన్ కుమార్ వైద్య ఆరోగ్యశాఖ నుండి సి హెచ్ ఓ రామ మోహన్ రెడ్డి ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు ప్రసంగించారు. శిరివెళ్ల మండలం యర్రగుంట్ల గ్రామంలోని హైవే డ్రైనేజీలు 264 కిలోమీటర్ పరిధిలో అస్తవ్యస్తంగా నిర్మాణం చేపట్టారని తద్వారా వర్షపు నీరు డ్రైనేజీ కాలువలలో నిలిచి ఉన్నాయని తద్వారా దోమలు ఉత్పత్తి అయ్యి అంటువ్యాధులు ప్రబలుతున్నాయని యర్రగుంట్ల మేజర్ పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ సత్తారు బ్యాంక్ ప్రతాపరెడ్డి అధికారుల ద ృష్టికి తీసుకువెళ్లారు. శిరివెళ్ల నుండి గోస్పాడు శిరివెళ్ల నుండి చిన్న కంబలూరు మెట్ట తదితర రహదారులు ప్రతిపాదనలో ఉన్నాయని అనుమతులు మంజూరు కాగానే నిర్మాణాలు చేపడతారని ఎంపీడీవో సి శివమల్లేశ్వరప్ప తెలియజేశారు. రానున్న వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టామని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ త్రిలింగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత కేఎల్ స్వామి దాస్ మాదిగ ని గజమాలతో సన్మానించిన సంచర జాతుల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు రుద్రాక్ష ఇందిరా దేవి



**గుంతకల్లు డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫెలోషిప్ నేషనల్ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మాదిగ కి శనివారం సంచార జాతుల ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు రుద్రాక్షల ఇందిరా దేవి ఆధ్వర్యంలో జాతీయ అవార్డు గ్రహీత అయిన కేఎల్ స్వామి దాస్ మాదిగ ని గజమాలతో సన్మాని ంచడం జరిగింది. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రుద్రాక్ష ల ఇందిరా దేవి మాట్లాడుతూ, ఢిల్లీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫెలోషిప్ నేషనల్ అవార్డు తీసుకున్న సామాజిక ఉద్యమ నేత వెనుకబడిన వర్గాల గొంతుక , మహిళల హక్కుల కోసం సామాజిక న్యాయం కోసం నిరంతరం ఉద్యమిస్తున్న పోరాడుతున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామిదాస్ కి ఢిల్లీలో భారతీయ దళిత సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు గౌరవనీయులు డాక్టర్ సుమానాక్షర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న మా సామాజిక ఉద్యమ నేత ను శనివారం గుంతకల్లు పట్టణం లోని మున్సిపల్ ఆఫీస్ వద్దనున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు సంచారజాతుల ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో గజమాలతో సత్కరించడం జరిగింది. ఆయన మాతో కలసి , మహిళల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం సోషల్ వర్క్ ను చేయడం జరిగింది. కావున మా సంఘం తరఫున ఘన సన్మానం గజమాలతో సత్కరిం చడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి , అవార్డు గ్రహీత అయిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి, కేఎల్ స్వామిదాస్ మాదిగ మాట్లాడుతూ, నామీద ఎంతో గౌరవంతో అభిమానం తో గజమాలతో సత్కరించిన సంచార్జాతుల ప్రగతిశీల మహిళా సంఘం అధ్యక్షురాలు రుద్రాక్షల ఇందిరా దేవి కి , మహిళా కమిటీ సభ్యులు రాధమ్మ,రత్నమ్మ, ఉమాదేవి, మోతీ కుళ్లాయమ్మ కు నా హ ృదయపూర్వకమైన క ృతజ్ఞతలు ధన్యవాదాలు ఈ అవార్డును నాకు ప్రధానం చేసిన భారతీయ దళిత సాహిత్య అకాడమీ ఢిల్లీ వారికి ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు ఆర్ జె ప్రకాష్ మాదిగ ని క ృతజ్ఞతలు తెలు పుతూ, మరింత బాధ్యతతో, శక్తి వంచన లేకుండా పేద వర్గాలకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల వారికిని సమాజంలో, ఉన్నటువంటి అట్టడుగు వర్గాల, కులాల హక్కుల కోసం సామాజిక న్యాయం కోసం క ృషి చేస్తానని తెలియజేసుకుంటూ ఇంతటి గొప్ప సన్మానం చేసిన మహిళా సంఘం వారికిని ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతు న్నారు.

# నింగి నుండి నిఘా..!





**కడప నగరంలో గంజాయి, నిషేధిత మత్తు పదార్థాలు సేవించే వారిపై, అసాంఘిక కార్యకలాపాలపై అనుమానిత ప్రాంతాలపై స్పెషల్ పార్టీలతో, అత్యాధునిక డ్రోన్ కెమెరాల నిఘా తో కొనసాగుతున్న దాడుల స్పెషల్ డ్రైవ్**

**జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జల్లెడ పడుతున్న పోలీసులు**

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక!**

**డిసెంబర్ 27 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్**

గంజాయి, అసాంఘిక కార్యకలాపాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించే వారిపై కఠిన చర్యలకు పోలీస్ అధి.కారులు స్పెషల్ పార్టీ సిబ్బంది ద్వారా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ మరియు డ్రోన్ కెమెరాల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నారు. జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో కడప టూ టౌన్ సి.ఐ జి.ప్రసాద రావు, కడప వన్ టౌన్ సి.ఐ చిన్నపెద్దయ్య ఆధ్వర్యంలో కడప నగరం వన్ టౌన్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సేవనం, బహిరంగ మద్యపానం, జూదం, తదితర అసాంఘిక కార్యక లాపాలు జరిగే అనుమానిత ప్రాంతాల్లో పోలీస్ అధికారు లు,ఈగల్, నార్కోటిక్ సెల్, కడప సబ్ డివిజన్ స్పెషల్ పార్టీ సిబ్బంది దాడులు నిర్వహిస్తున్నారు. అత్యాధునిక డ్రోన్ కెమెరాల తో పాటు పోలీస్ సిబ్బంది రంగంలోకి దిగి జల్లెడ పడుతూ దాడులు చేయిస్తూ నిందితులను గుర్తించే కార్యక్రమం చేపట్టారు. అనుమానిత ప్రాంతాల నుండి పారిపోయిన నింది తులను డ్రోన్ కెమెరాల ద్వారా గుర్తించి వారిని పట్టుకుని కౌన్సిలింగ్ మరియు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. శనివారం టూ టౌన్ పరిధిలో అల్మాస్ పేట, బిస్మిల్లా నగర్, యానాది కాలనీ, తదితర ప్రాంతాల్లో, కడప వన్ టౌన్ పరిధిలో గుర్రాలగడ్డ, రవీంద్రనగర్, పాత బస్ స్టాండ్ ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచడం ద్వారా అనుమానితులను గుర్తించే చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్.పి ఆదేశాలతో నిరంతరం కడప నగరంలోని అనుమానిత ప్రాం తాలను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జల్లెడ పట్టడం జరుగు తుందని కడప డి.ఎస్.పి వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రజలు గంజాయి, ఇతర నిషేధిత మత్తు పదార్థాలు సంబంధించిన సమాచారాన్ని ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు తెలియచేయాలని కడప డి.ఎస్.పి సూచించారు. సమాచార మిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. దాడుల్లో ఈగల్ టీం సభ్యులు అయూబ్ ఖాన్, గురుశేఖర్, నార్కోటిక్ సెల్ ఏ.ఎస్.ఐ మల్లయ్య, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## 32 లక్షలతో నల్లమేకలపల్లెలో నూతన పంచాయతీ రాజ్ కార్యాలయం

**ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా భూమి పూజ**



**డోన్ ప్రజా జ్యోతి ..**మండలంలోని నల్లమేకలపల్లె గ్రామంలో రూ.32 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న పంచాయతీ రాజ్ కార్యాలయ భవనానికి శనివారం ఘనంగా భూమి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి భూమి పూజ చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ అభివృద్ధికి పంచాయతీ రాజ్ వ్యవస్థే పునాది అని పేర్కొన్నారు. నూతన కార్యాలయ భవనం నిర్మాణంతో గ్రామ పరిపాలన మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా సాగుతుందని తెలిపారు. గ్రామస్తులకు అవసరమైన ప్రభుత్వ సేవలు ఒకే చోట సులభంగా అందుబాటులోకి రావడంతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, మౌలిక సదుపాయాల కల్పన ద్వారా గ్రామీణ ప్రాంతాలను అన్ని విధాలుగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా గ్రామాభివృద్ధి పనులకు నిరంతర సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పంచాయతీ అధికారులు, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జమ్మలబండలో ఐదు సంవత్సరాల విరామం తర్వాత గ్రామ దేవత జాతరకు శ్రీకారం

**ఫిబ్రవరి 22 నుంచి మూడు రోజుల పాటు సంప్రదాయబద్ధంగా వేడుకలు**



**గుడిబండ, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి)...** గుడిబండ :మండల పరిధిలోని జమ్మలబండ గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ దేవత శ్రీ కాల్లాపుర మహాలక్ష్మి దుర్గమ్మ జాతరను ఐదు సంవత్సరాల విరామం తర్వాత ఈ ఏడాది ఫిబ్రవరి 22వ తేదీ నుంచి మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించేందుకు గ్రామ పెద్దలు, నాయకులు, ఏడు గ్రామాల ప్రజాప్ర తినిధులు ఇటీవల సమావేశమై నిరయం తీసుకున్నారు. గ్రామ దేవత ఆలయానికి రంగులు వేయడం, పండుగ ఏర్పాట్లు, భద్రతా చర్యలు, వసతి సదుపాయాల కల్పన తదితర అంశాలపై సమగ్రంగా చర్చించగా, ఇతరుల జోక్యం లేకుండా గ్రామస్థులే స్వయంగా ఈ పండుగను నిర్వహించాలన్న తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ శ్రీనాథ్ మూర్తి విలేకరులతో మాట్లాడుతూ, "ఇది మన గ్రామానికి ఎంతో ప్రాము ఖ్యత కలిగిన పండుగ. ఐదు సంవత్సరాల తర్వాత జరగనున్న ఈ జాతరను గ్రామస్థులంతా ఐకమత్యంతో, సంప్రదాయబద్ధంగా నిర్వహించుకోవాలని నిర?యించుకున్నాం. గ్రామ దేవత ఆశీస్సులతో గ్రామ అభివృద్ధి చెందాలని మనసూర్తిగా కోరుకుంటున్నాం" అని తెలిపారు. ఫిబ్రవరి 22, 23, 24 తేదీల్లో జాతర నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడిం చగా, ఏర్పాట్లకు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో ప్రకటించనున్నట్లు తెలిపారు

## గన్నవరంలో సందడిగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**ఎటపాక,డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలం గన్నవరంలో ఎలోహిం ప్రార్థన మందిరం పాస్టర్ గజ్జల పీటర్ బాబు ఆధ్వర్యంలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు సందడిగా జరిగాయి.ఈ కార్యక్రమంలో భద్రాచలం (మేడువాయి) యేసుక్రీస్తు సీయోను మినిస్ట్రీస్ పాస్టర్ నవీన్ లాజరస్ ముఖ్య వక్తగా హాజరయ్యారు.ఈ మాట్లాడుతూ సమాజంలో క్రైస్తవులకు ప్రత్యేక గుర్తింపు ఉందని దానిని కొనసాగించేందుకు అందరూ సత్ప్రవర్తన కలిగి నడుచుకోవాలన్నారు.యేసు బోధనలు శాంతి మార్గాన్ని చూపుతాయన్నారు.అనంతరం చిన్నారులు క్రిస్మస్ పాటలకు నృత్యాలు చేసారు.క్రిస్మస్ సందేశం అందరికి అర్థమయ్యేలా చిన్నారులు ప్రదర్శించిన నాటిక అందరిని ఆకట్టుకుంది.కేక్ కట్ చేసి అందరికీ పంచారు.ఇందులో భాగంగా క్రైస్తవులు,క్రైస్తవేతరులు కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.ఈ కార్యక్రమంలో హెప్సీబా లాజరస్,ఓనేసిము,తిమోతి, గిద్యోను,ఒబాధ్యా, సమర్పణరావు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిమాన్వితంగా వెలుగొందుతున్న వాసాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం.



**సొసైటీ చైర్మన్ కొండమడుగుల శ్రీనివాసరెడ్డి.**

**రుద్రవరం.ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 27:** రుద్రవరం మండలంలోని వాసాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం భక్తుల కొంగు బంగారమై కోరిన కోరికలు తీర్చుతూ ఆధ్యాత్మిక వైభవంతో విరాజిల్లుతున్నదని శిరివెళ్ల సహకార సంఘ సొసైటీ చైర్మన్ కొండమడుగుల శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శనివారం రుద్రవరం మండలం కొండ మాయ పల్లె పొలిమేర పరిధిలో వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శిరివెళ్ల సొసైటీ చైర్మన్ కొండమడుగుల శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యులు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దినదిన ప్రవర్తమానంగా కోరిన కోరికలు తీర్చుతూ భక్తుల కొంగు బంగారమై దేదీప్యమానంగా ఆధ్యాత్మిక వైభవంగా విరాజల్లుతున్న వాసాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం పట్ల ఆయన పూర్వజన్మ సుకృతంగా భావించారు. అన్ని దానాలలో కన్నా అన్నదానం మహా గొప్పదని ఈ సందర్భంగా చైర్మన్ కొండమడుగుల శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కొండమడుగుల శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఉచిత అన్నదాన కార్యక్రమంలో పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామి సేవలో మరియు భక్తుల సహాయార్థంలో తరించారు.


## యోగాతోనే మానసిక ప్రశాంతత,ఆరోగ్యం సాధ్యం

**44వ జాతీయ యోగాసనాల ఛాంపియన్‌షిప్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**



**బాపట్ల డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** యోగ సాధన ద్వారా మానసిక ఒత్తిడిని అధిగమించి, సంపూర ఆరోగ్యాన్ని పొందవచ్చని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ తెలిపారు. ఇండియన్ యోగా ఫెడరేషన్, ఏపీ యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లెల్లమూడి గ్రామంలోని జిల్లెల్లమూడి అమ్మవారి దేవస్థాన ప్రాంగణంలో నిర్వహిస్తున్న 44వ జాతీయ యోగాసనాల ఛాంపియన్‌షిప్ పోటీలను కలెక్టర్ శనివారం ఘనంగా ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేసి, ఈ పోటీల సందర్భంగా రూపొందించిన సావనీర్‌ను ఆవిష్కరించారు.ఈ కలెక్టర్ మాట్లాడుతూ, అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన యోగా మన భారతదేశానికి చెందినదే కావడం గర్వకారణమని తెలిపారు. ధ్యానం, యోగాసనాల వల్ల మనసు ప్రశాంతంగా ఉండడమే కాకుండా, శరీర శక్తి పునరుద్ధరణ పొందుతుందని చెప్పారు. యోగ సాధనతో మానసిక స్థైర్యం పెరిగి, వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందన్నారు. ప్రశాంతమైన జీవనానికి యోగా ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.తాను గత పదహారేళ్లుగా యోగాను జీవితంలో భాగంగా కొనసాగిస్తున్నానని, అదే తన ఆరోగ్యానికి మూలమని కలెక్టర్ తెలిపారు. ఇటీవల జిల్లాలో సంభవించిన తుపాను సమయంలో ప్రభుత్వ యంత్రాంగంతో సమన్వయం చేస్తూ నిరంతర క్షేత్ర పర్యటనలు, సమీక్షల వల్ల తీవ్రమైన ఒత్తిడికి గురయ్యానని చెప్పారు. ఆ సమయంలో యోగ సాధన ద్వారానే మానసిక ఒత్తిడిని అధిగమించగలిగానని తన అనుభవాన్ని పంచుకున్నారు.యోగాతో వెన్నెముక బలం పెరిగి, మోకాళ్ల నొప్పులు, కీళ్ల సమస్యలు తగ్గుతాయని వివరించారు. యువత శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగ ఎంతో ఉపయుక్తమని సూచించారు. ఈ జాతీయ స్థాయి పోటీల్లో దేశంలోని 16 రాష్ట్రాల నుంచి 617 మంది క్రీడాకారులు పాల్గొనడం అభినందనీయమని, ఇటువంటి ప్రతిష్టాత్మక పోటీలు బాపట్ల జిల్లాలో జరగడం ఆనందంగా ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, ఏపీ యోగా అసోసియేషన్ చైర్మన్ వై. హరినాథ రెడ్డి, ఇండియా యోగా అసోసియేషన్ చైర్మన్ బిజీ పురోహిత్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మృణాల్ చక్రవర్తి, అలాగే ఇతర ప్రముఖులు, యోగా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కృష్ణట్నంలో హరినామ సంకీర్తన.



**ముత్తుకూరు, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి)** మండలంలోని కృష్ణపట్నం గ్రామం సీతా సమేత కోదండ రామస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి కృష్ణపట్నం గ్రామపంచాయతీ గ్రామ వాస్తవ్యులు, స్థానిక మాజీ సర్పంచ్ నోరు దశరథ రామయ్య శెట్టి మనవడు నోరు ప్రసాద్ శెట్టి హరినామ సంకీర్తన చేశారు. అంతర్జాతీయ శ్రీకృష? చైతన్య సంఘం( హరే కృష? ఉద్యమం) సౌజన్యంతో హరినామ సంకీర్తన జరిగింది. ఆయనతోపాటు సతీమణి సుధారాణి, కుటుంబ సభ్యులు జానవ, అర్జున్ లు సంకీర్తన చేశారు. ఆలయ చైర్మన్ యేకొల్లు మురళీబాబు శెట్టి సహకారం అందించారు. ఈ నేపద్యంలో సీతారాములకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని హరినామ సంకీర్తన గావించారు. నెల్లూరు ఇస్కాన్ బృందం, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## 31 నే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

**– జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**



**డిసెంబర్ 27 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ పథకం కింద పంపిణీ చేయనున్న 18 రకాల పింఛన్లు డిసెంబర్ మాసానికి సంబం ధించి డిసెంబర్ 31వ తేదీన పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు డిసెంబర్ నెలకు సంబంధించిన పింఛన్లను డిసెంబర్ 31వ తేదీననే పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర?యించినట్లు తెలిపారు. ఏదైనా కారణంతో లబ్ధిదారులకు డిసెంబర్ 31వ తేదీన పింఛన్లు అందకపోతే, 2026 జనవరి 2వ తేదీన (శుక్రవారం) అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. పింఛన్ల పంపిణీ 31-12-2025 నుండి 02-01-2026 వరకు జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎంపీడీఓలు అలాగే మునిసిపల్ కమిషనర్లు తమ పరిధిలోని పింఛను పంపిణీ సిబ్బంది ద్వారా 31-12-2025 (బుధవారం) నాటికి 99 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలని ఆదేశించారు.

## కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడిగా మేకపాటి.



**దుత్తలూరు డిసెంబర్ 27.ప్రజాజ్యోతి ప్రతినిధి డి. ప్రసాద్ ..** భారతీయ జనతా పార్టీ,నెల్లూరు జిల్లా కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా మేకపాటి మాల్యాద్రి నాయుడు ను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నన్ను ఎంపిక చేసినందుకు ఎంతో సంతోషంగా భావిస్తున్నాను అని ఆయన ఆ నారు.నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిననెల్లూరు జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు టి.మోహన్ బాబు,మరియుజినెల్లూరు జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సీపారెడ్డి వంశీధర్ రెడ్డి కి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ బాధ్యతను పార్టీ ఆశయాలకు అనుగుణంగా, రైతుల సంక్షేమం కోసం,పార్టీ బలోపేతానికి పూర్తి అంకిత భావంతో నిర్వర్తిస్తానని తెలియజేశారు. పదవి పై పలువురు మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## గుత్తి కొత్తపేట గ్రామంలో ఘోరం.. టిప్పర్ గొర్రెల మందపై దూసుకెళ్లి 35 గొర్రెలు మృతి



**గుత్తి డిసెంబర్ 27 ప్రజా జ్యోతి న్యూస్...** గుత్తి మండలం కొత్తపేట గ్రామంలో శనివారం ఘోర ప్రమాదం జరిగింది. తాడిపత్రి నుంచి గుత్తి వైపునకు వెళ్తున్న ఇసుక టిప్పర్, రోడ్డుపై వెళున్న గొర్రెల మందపైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో సుమారు 35 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందగా, లక్షలాది రూపాయల నష్టం వాటిల్లిందని కాపరులు కన్నీరుమున్నీరయ్యారు. డ్రైవర్ మద్యం మత్తులో ఉండటమే ప్రమాదానికి కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## నేడు ఆత్మకూరు నియోజకవర్గంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పర్యటన



**ఆత్మకూరు డిసెంబర్ 27,ప్రజా జ్యోతి న్యూస్:**ఆత్మకూరు రూరల్ మండలం పరిధిలోని వాసిలి గ్రామంలో 89 లక్షలతో నిర్మించనున్న పలు సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొంటారు. సంగం నందు వెలసి ఉన్న సంగమేశ్వరాలయంలో కిమ్స్ హాస్పిటల్ వారిచే నూతనంగా ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభిస్తారు.అనంతరం చేజర్ల మండలం మాముడూరు గ్రామం నందు కిమ్స్ హాస్పిటల్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అందకులకు నిర్వహించే మెగా వైద్య శిబిరం ప్రారంభిస్తారు.నియోజకవర్గ పరిధిలోని అంగన్ వాడి వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న మొబైల్ ఫోన్లను పంపిణీ చేస్తారు.మాముడూరు గ్రామపంచాయతీ నడిగడ్డ అగ్రహారంలో 60 లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు.

## స్నేహితుని కుమార్తె జొడే కార్యక్రమంలో మన్నే సుబ్బారెడ్డి



**డోన్ ప్రజా జ్యోతి ..**పట్టణం త్రివర కాలనికి చెందిన ఖాదర్ భాషా కుమార్తె జొడే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి శనివారం హాజరయ్యారు. సుబ్బారెడ్డి, ఖాదర్ బాషా వీరు ఇద్దరు ప్రాణ స్నేహితులు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు, కాలనీ వాసులు, స్నేహితులు,,టీ డి పి నాయకులు పాల్గొన్నారు.



గుత్తి టౌన్ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు పూల మహమ్మద్ రఫీ గారు స్వర్గస్తులయ్యారని విషయం తెలుసు కొని వారి ఇంటికి వెళ్లి మ హమ్మద్ రఫీ గారి భౌతికకాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యం తెలిపిన గుంతకల్ నియోజకవర్గ యువ నాయకుడు సిబి మంజునాథ లిరెడ్డి గారు మరియు వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా తోడుంటామని వారికి భరోసా కల్పించే వారికి ధైర్యం తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కౌన్సిలర్లు వాల్మీకి శివరాం కెవి రమణ నరేష్ వరదరాజులు హమాలి రామాంజి వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మల్లికార్జున అబ్దుల్ రౌఫ్ లి%ణవీ%భాష పోలీస్ అబ్దుల్బళ్లారి హరినాథ్ రెడ్డి,16వార్డు నాయకులు సప్లయర్ మైన్, షాషావలి సోషల్ మీడియా చేనా

## అన్నమయ్య జిల్లా పై వస్తున్న వదంతులను నమ్మవద్దు

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పని చేస్తుంది

ప్రజలు ఆందోళన చెందవద్దు

రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ ల మంత్రిమండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి డిసెంబర్ 27 ప్రజా జ్యోతి ..** అన్నమయ్య జిల్లా ముక్కలు కాబోతోందంటూ సామాజిక మాధ్యమాలలో వైరల్ అవుతున్న వార్తలను నమ్మవద్దని రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రజల ఆకాంక్షలను అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకొని నిర?యం తీసుకోవడం జరుగుతుందని, జిల్లా ముక్కలు కాబోతోందంటూ వస్తున్న వదంతులను ప్రజలు నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు రాష్ట్ర రవాణా యువజన,క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి

## రైతు సంఘాల బలోపేతం ద్వారా అధిక ఆదాయం

కాల్ సెంటర్ల ద్వారా నేరుగా మార్కెట్ అనుసంధానం



**రాయచోటి డిసెంబర్ 27 ప్రజా జ్యోతి ...** రైతు ఉత్పత్తిదారుల సంఘాల బలోపేతం ద్వారా రైతులకు అధిక ఆదాయం చేకూరుతుందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. శనివారం రాయచోటి నారాయణ కళ్యాణమండపంలో జరిగిన అవగాహన సదస్సులో ఆయన, కాల్ సెంటర్ల ద్వారా రైతులు, వ్యాపారస్తులను నేరుగా అనుసంధానం చేయవచ్చని సూచించారు. పంటల వార్షిక ప్రణాళిక, మార్కెట్ డిమాండ్ ఆధారంగా పంటలు సాగించి, మధ్యవర్తుల లేకుండా అధిక ధరలు పొందవచ్చని పేర్కొన్నారు. మామిడి, అరటి పంటల ఎగుమతి, విలువ జోడింపు, నాణ్యత ప్రమాణాలపై అవగాహన కల్పించబడింది జిల్లా వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు, ఎఫ్.పి.ఓలు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

## యోగాభ్యాసంతో ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యం

### విద్యార్థులకు యోగా--క్రీడలు బహుముఖ అభివృద్ధికి దోహదం

### బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు




**బాపట్ల డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) ..** యోగాభ్యాసాన్ని నిత్యజీవితంలో భాగం చేసుకుంటే శారీరక–మానసిక ఆరోగ్యం మెరుగుపడి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు. జిల్లెళ్ళమూడి విశ్వ జనని పరిషత్ ట్రస్ట్ ఆవరణలో నిర్వహిస్తున్న 44వ జాతీయ స్థాయి యోగాసన ఛాంపియన్షిప్ పోటీలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వాసుదేవ వినోద్ కుమార్తో కలిసి ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆధునిక జీవనశైలిలో ఒత్తిడి, పనిభారం కారణంగా ప్రజలు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని, యోగాను క్రమం తప్పకుండా అభ్యసిస్తే జీవనశైలి సంబంధిత అనారోగ్యాల నుంచి దూరంగా ఉండవచ్చని సూచించారు. నిబద్ధత, క్రమశిక్షణతో చేసే యోగా అభ్యాసం వ్యక్తిగత జీవితం మాత్రమే కాకుండా సమాజానికి కూడా మేలు చేస్తుందన్నారు.విద్యార్థులు యోగా, క్రీడల్లో రాణించడం ద్వారా శారీరక ద ృఢత్వంతో పాటు ఆర్థిక, వ ృత్తి అవకాశాలు కూడా విస్తరిస్తాయని తెలిపారు. కేవలం విద్యకే పరిమితం కాకుండా యోగా, కరాటే వంటి క్రీడలపై ఆసక్తి పెంచుకొని శిక్షణ పొందాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.భారతదేశం యోగావిద్యలో ప్రపంచానికి మార్గదర్శిగా నిలిచిందని, అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా గర్వంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. భావి తరాలు ఆరోగ్యంగా ఎదగాలంటే యోగాభ్యాసం తప్పనిసరి అని స్పష్టం చేశారు.తన ప్రజాప్రతినిధి బాధ్యతల మధ్య యోగాకు కావాల్సినంత సమయం కేటాయించలేకపోతున్నానని ఆవేదన వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, అయినప్పటికీ నెలకు సగం రోజులు యోగా, వ్యాయామం, జిమ్ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. దేశంలోని పలు రాష్ట్రాల నుంచి క్రీడాకారులు బాపట్లకు రావడం ఆనందంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ యోగ అసోసియేషన్కు ఎల్లప్పుడూ తన మద్దతు ఉంటుందని, భవిష్యత్తులో నిర్వహించే కార్యక్రమాలకు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ యోగ ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ యోగ అసోసియేషన్ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంధాలయ చైర్మన్ మేకపాటి శాంతి కుమారికి ఘనస్వాగతం పలికిన మర్రిపాడు మండల ప్రజలు.

### మేకపాటి శాంతి కుమారికి అభినందనలు వెల్లువ



**ఆత్మకూరు ఆర్ సి ఇంచార్జ్ డిసెంబర్ 27,ప్రజా జ్యోతి న్యూస్** :ప్రభుత్వం నెల్లూరు జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ గా మేకపాటి శాంతి కుమారిని ప్రకటించిన తర్వాత శనివారం ఆమె మర్రిపాడులోని వారి స్వగ ృహానికి విచ్చేశారు. ఈ సందరరేగా మహిళలు, యువత భారీ గజమాలలతో ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా మేకపాటి నివాసంలో కోలాహలం నెలకొంది.ఈ సందరరేగా మీడియా సమావేశంలో టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, నెల్లూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మేకపాటి శాంతి కుమారి మాట్లాడుతూ నెల్లూరు జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ గా నాకు అవకాశం కల్పించినటువంటి మా అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి యువ నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబుకి ముందుండి చేయిపట్టి నన్ను నడిపిస్తున్నటువంటి మావారు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డికి ఈ పత్రిక విలేకరుల సమావేశం ద్వారా హ ృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా ఈ పదవి రావడానికి సహకరించినటువంటి రాష్ట్ర అధ్యక్షులకు, జిల్లాలోని ప్రజా ప్రతినిధులకు, పార్టీ కోఆర్డినేటర్లకు, కూటమి నాయకులకు, కార్యకర్తలకు, అందరికీ హ ృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియమించిన విషయాన్ని తెలుసుకొని ప్రత్యక్షంగా, పరోక్షంగా శుభాకాంక్షలు తెలియజేసినటువంటి నా ఆత్మీయ కుటుంబ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేసుకుంటూ,ముఖ్యంగా నామీద ఇంతటి ప్రేమను చూపిస్తున్నటువంటి నా తమ్ముళ్ళ అందరికీ హ ృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ యువతకు అండగా ఉంటాన ని తెలిపారు.ఇచ్చిన పదవికి, పార్టీకి క్రమశిక్షణ కలిగినటువంటి కార్యకర్తగా పనిచేస్తానని, అందరి సూచనలు, సలహాలు తీసుకొని గ్రంథాలయం అభివ ృద్ధి కోసం క ృషి చేస్తానని,అదేవిధంగా ముఖ్యంగా ఉదయగిరి, ఆత్మకూరు నియోజకవర్గల అభివ ృద్ధి కోసం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మా వంతు సహకారం అందిస్తామని ఈ సందరరేగా తెలియజేశారు. మహిళలకు పార్టీలో కానీ, ప్రభుత్వంలో కానీ సముచిత స్థానం కల్పిస్తూ, ప్రోత్సహిస్తున్నటువంటి ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ, ఏకైక నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని,మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని మహిళా సంక్షేమం కోసం, మహిళా అభివ ృద్ధి కోసం ప్రభుత్వం పని చేస్తుంది తెలియజేశారు. అందరి సహకారంతో జిల్లాలోని గ్రంథాలయాల అభివ ృద్ధి కోసం పనిచేస్తానని తెలియజేశారు.

## సిఐటియు18 వ అఖిల భారతమహాసభలు జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ



**రాయచోటి డిసెంబర్ 27 ప్రజా జ్యోతి ...** సిఐటియు అఖిల భారత మహాసభలు డిసెంబర్ 31 నుండి జనవరి 4వ తేదీ వరకు జరిగే మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ కార్మికులు పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తే, అంగన్వాడీ లు కోలాటం ప్రదర్శించారు. మొదట బైక్ ర్యాలీ మున్సిపల్ ఆఫీస్ నందు అంగన్వాడీ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు డి. భాగ్యలక్ష్మి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ర్యాలీ మున్సిపల్ ఆఫీస్ నుండి కార్మిక ఉద్యోగులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్యక్రమం. కార్మిక ప్రజా వ్యతిరేక విధానాల మీద , పీపీపీ విధానాలు వ్యతిరేకిస్తూ ఉపాధి హామీ చట్టాన్ని పాత పద్దతి లో కొంసాగించాలని లేబర్ కోడ్స్ రద్దు చేయాలని మహాసభ లు జయప్రదం చేయాలని గట్టిగా నినాదాలు చేస్తూ పిడికిళ్లు బిగించి నిరసన తెలుపుతూ ర్యాలీ ని జగదాంబ సెంటర్, మదనపల్లి రోడ్ ,శివాలయం చెక్ పోస్ట్, బంగ్లా, ఠానా మీదుగా మాసాపేట వేంపల్లి క్రాస్ చేరుకొని అక్కడ నుండి తిరిగి బంగ్లా సర్కిల్ వద్దకు చేరుకున్న తర్వాత ప్రజనీకాన్ని ఉద్దేశించి సభ జరిగింది. సభ ప్రారంబానికి ముందు అంగన్వాడీ లు ఎర్రజెండా చేత బట్టి చేసిన కోలాట ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. రామాంజులు, భాగ్యలక్ష్మి ఓబుళమ్మ బీవీ రమణ లు మాట్లాడుతూ, సిఐటియు ఆలిండియా మహాసభలు ఆంధ్ర రాష్ట్రంలో విశాఖపట్నం నందు మొదటిసారిగా జరుగుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ,ప్రజావ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్తు కారా ్యచరణ రూపొందిస్తామని, ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం దేశంలోని కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, దేశంలోని కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, తీర్మానాలు చేయబోతున్నామన్నారు. జనవరి 4వ తేదీన విశాఖ పట్నం మున్సిపల్ గ్రౌండ్ లో లక్షలాది మంది కార్మికులతో ర్యాలీ బహిరంగ సభ జరుగు తుందన్నారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏవీ రమణ, నాగేశ్వర గౌడ్, మున్సిపల్ రాంబాబు చెన్నయ్య, చంద్రశేఖర్ , మాధవ, శంకరమ్మ మంజుల కవిత అంగన్వాడీ లు భవన నిర్మాణకార్మికులు పాల్గొన్నారు

## ప్రజాదర్బార్ లో పాల్గొన్న తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు



**ఒంటిమిట్ట డిసెంబర్ 27 ప్రజా జ్యోతి...** ప్రజలకు ఏ సమస్యలు ఉన్న తన ద ృష్టికి తీసుకురావాలని,ప్రజా సమస్యలను తక్షణమే అధికారులు పరిష్కరించాలని,ప్రత్యేక ద ృష్టి సారించాలని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేసారు.శనివారం నాడు స్థానిక మండల కేంద్రమైన ఒంటిమిట్ట పార్టీ కార్యాలయం నందు చమర్తి ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను ఆయన స్వీకరించారు.అదేవిధంగా ప్రజాదర్బార్ లో అధికంగా వచ్చిన వాటిలో భూ ఆక్రమణలు,భూమి ఆన్లైన్ సమస్యలు,నూతన పెన్షన్,నూతన ఇండ్ల నిర్మాణం కొరకు అర్జీలు ప్రధానంగా ఉన్నాయి.ఈ సందరరేగా చమర్తి జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు.ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి,జడ్పిటిసి ముద్దుక ృషా?రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఆలూరు వెంకటసుబ్బయ్య,సీనియర్ నాయకులు ఎస్.వి రమణ,బొడ్డే వెంకట రమణ,ఎంపీటీసీ సుంకేసుల భాష,మండల క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మలగుంట ఈశ్వంయ్య,మామిళ్ళ రామ క ృష్ణయ్య,కోనరాచపల్లె బాష, నామాల వెంకటయ్య పాల్గొన్నారు.

# ప్రజల మనోభావాలతో ఆడుకోవడం సరికాదు

**శతాబ్దాల చరిత్రలో ఏర్పడిన జిల్లాను రద్దు చేయడం జరగలేదు**

**జిల్లాను అభివృద్ధి చేయాలని కోరితే, ఇలా విడదీయడం బాధాకరం**

**2022 ఏప్రిల్ 4న ఏర్పడిన అన్నమయ్య జిల్లానే యదాతదంగా కొనసాగించాలి**

**జిల్లా కోసం ఎన్ని త్యాగలాకైనా సిద్ధం**

**జిల్లా లేకపోతే కరువు ప్రాంత అభివృద్ధి ఆగినట్టే**

**వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి**



**రాయచోటి డిసెంబర్ 27 ప్రజా జ్యోతి..** అన్నమయ్య జిల్లాను లేకుండా చేసి ప్రజల మనోభావాలతో ఆడుకోవద్దని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. వస్తున్న వార్తలు చూస్తే అన్నమయ్య జిల్లాలోని నియోజకవర్గాలను ఇతర జిల్లాలలో కలిపే ప్రయత్నాలు జరుగుతున్నాయనే మాట బాధాకరంగా ఉందన్నారు. 110 ఏళ్ల రాయలసీమ చరిత్రలో జిల్లా ఏర్పడిందని సంతోషం వ్యక్తం చేశామని, ఆ జిల్లాను పూర్తిగా రద్దు చేసే ప్రయత్నం చేస్తున్నారనే విషయం దిగ్భ్రాంతికి గురి చేస్తుందన్నారు. శతాబ్దాల చరిత్రలో ఏర్పడిన జిల్లాను ఎప్పుడు రద్దు చేయడం జరగలేదని ఆయన గుర్తు చేశారు. కరువు కాటకలతో వెనుకబడిన ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకునేందుకు గత వైసిపి పాలనలో ఎన్నో కష్టాలు పడి జిల్లాను సాధించుకుంటే, ఆ జిల్లాను రద్దు చేయడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. గతంలో పార్లమెంటు ప్రాతిపదికన ఏర్పడిన అన్నమయ్య జిల్లాను లేకుండా చేస్తామంటే ఎన్ని పోరాటాలకైనా సిద్ధమేనని తెలియజేశారు. వరంగా వచ్చిన జిల్లాల విభజనపై ప్రజల నుంచి వినతులు ఇవ్వమని చెప్పినప్పుడు రాష్ట్రానికంతా 900 వినతులు వచ్చాయని అంటున్నారన్నారు.రాయచోటి నుంచి తాను క్లియర్ కట్ గా ప్రజల మనోభావాలను తెలుపుతూ అన్నమయ్య జిల్లా ను యధాతధంగా కొనసాగించాలని కలెక్టర్ కు వినతి పత్రం అందచేశామ న్నారు. జిల్లా విభజన అన్నప్పుడే నేను పసిగట్టి జిల్లా విభజన జరగకూడదని గట్టిగా వాదించానన్నారు.కానీ ఈ ప్రాంతానికి చెందిన మేధావులు, విద్యావంతులు , యువత ఏ ఎవ్వరూ కూడా జిల్లాను యధాత ధంగా కొనసాగించాలని వినతి పత్రాలు కూడా సమర్పించ కపోవడం చాలా బాధాకరమన్నారు.కొన్ని తరాలకు మేలు జరగాల్సిన పరిస్థితి నేడు నష్టం జరుగుతోందన్నారు. జిల్లాను లేకుండా చేసి ఈ ప్రాంత ప్రజల మనోభావాలతో ఆడుకుం టున్న వారికి తగిన సమయంలో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఒకవైపు అన్నమయ్య జిల్లాను విడదీసినందుకు బాధగా ఉంటే, మరోవైపు పుండు మీద కారం చల్లినట్లు జిల్లా నే లేకుండా చేస్తున్నారనే విషయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు చెప్పారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పార్లమెంట్ ప్రాతిపదికన 2022 ఏప్రిల్ 4న ఏర్పడిన అన్నమయ్య జిల్లానే యదాతదంగా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇష్టారాజ్యంగా ప్రజల మనోభావాలతో ఆడుకుంటే జిల్లా కోసం పోరాటాలకు, త్యాగాలకు సిద్ధమవుతామన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాలి






**- సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ అనురాధ**

**అలరించిన వృత్తి వికాస ప్రదర్శన**

**ఈ కార్యక్రమ ప్రారంభ సమావేశానికిముఖ్యఅతిథిగా టీడీపీ నాయకులుమండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి**

**రాయచోటి డిసెంబర్ 27 ప్రజా జ్యోతి ...** విద్యార్థి దశలోనే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని, ప్రణాళికబద్ధంగా వ్యవహరించాలని సమగ్ర శిక్ష జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, డాక్టర్ ఎన్ అనురాధ పేర్కొన్నారు. శనివారం స్థానిక సాయి శుభా కళ్యాణ మండపంలో జిల్లాస్థాయి వృత్తి వికాస ప్రదర్శన జరిగింది. జిల్లాలోని 30 మండలాలకు చెందిన 200 మందికి పైగా విద్యార్థులు మండల స్థాయి విజేతలుగా ఈ కార్యక్రమానికి హాజరై తమ నమూనాలను (మోడల్స్) ప్రదర్శించారు. అలాగే వివిధ వృత్తుల సమాచారం తెలియజేస్తూ, సమగ్ర శిక్ష ఏర్పాటు చేసిన 20 స్టాళ్లు, విద్యార్థులకు వివిధ వృత్తుల పట్ల సమగ్ర సమాచారాన్ని అందించాయి. ఈ స్టాల్స్ ద్వారా, ఏ ఏ రంగాల్లో ఏ ఏ వృత్తులు, ఉన్నాయన్న సమాచారం తెలుసుకోవడానికి విద్యార్థులు ఉత్సుకత ప్రదర్శించారు. అలాగే చేసే వృత్తుల ఆధారంగా జరిగిన, వృత్తుల వేషధారణ పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు ప్రదర్శించిన 150 కి పైగా మోడల్స్ తోకూడిన ఎగ్జిబిషన్, ఎంతో విజ్ఞానదాయకంగా ఉందని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమ ప్రారంభ సమావేశానికి ముఖ్యఅతిథిగా వచ్చిన, ప్రజా నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, దేశంలో ఎక్కడా లేనివిధంగా వృత్తి వికాస ప్రదర్శన కేవలం, ఆంధ్ర రాష్ట్రము లోనే ఏర్పాటు చేయడం జరిగిందని, చిన్న వయసు నుండే విద్యార్థులు తమ అభిరుచులకనుగుణంగా వృత్తులను ఎంపిక చేసుకుని, తదనుగుణంగా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు. సమగ్ర శిక్షా అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, డాక్టర్ అనురాధ మాట్లాడుతూ శనివారం, రాయచోటిలో జరిగిన కెరీర్ ఎక్స్పో 1000 మంది విద్యార్థులకు పైగా, వృత్తి పర సమాచారం అందించిందని, విద్యార్థులు ఉత్సాహంగా ఈ వృత్తి వికాస ప్రదర్శనలో పాల్గొని తమకు ఇష్టమైన రంగాలను ఎంపిక చేసుకోవడానికి, సమగ్ర శిక్షా చేసిన కృషి సఫలీకృతమైందన్నారు. ఈ సందరరేగా జిల్లా స్థాయి పోటీల విజేతల ఎంపిక జరిపి వారికి బహుమతి ప్రధానం చేయడం జరిగింది.

జిల్లాస్థాయి విజేతలు వీరే: కెరీర్ మోడల్స్ విభాగం: మొదటి బహుమతి: దీపిక, కేజీబీవీ, కురబలకోట రెండో బహుమతి: ఇందు, కేజీబీవీ, కేవీ పల్లి మూడవ బహుమతి: బాలాజీ రెడ్డి, జెడ్ పి హెచ్ ఎస్, కే సి పల్లి రామసముద్రం

వృత్తిపర వేషధారణ పోటీలు :మొదటి బహుమతి: ఆప్సా, జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాల, రాయచోటిరెండో బహుమతి: తనుషా, గిరిజన ఆశ్రమ పాఠశాల (బాలికలు), కెవిపల్లి మూడో బహుమతి: ఫజోర్, జడ్.పి.హెచ్.ఎస్ ఉర్దూ, గాలివీడు.

చిత్రలేఖన పోటీలు: మొదటి బహుమతి: సిఎండి సుఫియన్, జడ్.పి.హెచ్.ఎస్ తరిగొండ, రెండో బహుమతి: ఎం మానస, జడ్.పి.హెచ్.ఎస్, అంగళ్లు మూడవ బహుమతి: ఆరాషే 20 డే, జడ్.పి.హెచ్.ఎస్ బురకాయలకోటఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా సెక్టోరియల్ అధికారులు కరుణాకర్, జనార్ధన్, వెంకటరామయ్య, సుమతి, యశోద, చంద్రశేఖర్, భాస్కర్, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ శ్రీనివాసరాజు, మహిళా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లు మాధవి, శిరీష, సైన్స్ ఆఫీసర్ ఓబుల్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు జాబీర్ , అన్ని మండలాల నుంచి హాజరైన ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ వైపు చూస్తున్న రామగుండం ప్రజలు

## బిఆర్ఎస్ పార్టీ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ..





**గోదావరిఖని:** సమస్యలపై పోరాడుతున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి సమక్షంలో పలువురు చేరికలు.. రామగుండం నియోజకవర్గ ప్రజలు బిఆర్ఎస్ వైపు కెసిఆర్ని ముఖ్యమంత్రిగా ఎప్పుడు చూద్దామా అని ఎదురు చూస్తున్నారు. రామగుండంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చేస్తున్న అరాచకపు పాలన చరమగీతం పాడేందుకు సన్నద్ధులై ఉన్నారని రాష్ట్రంలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా చేసేందుకు ఎదురుచూస్తున్నారని బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి పేర్కొన్నారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో శనివారం జరిగిన కార్యక్రమంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను హరీష్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజా సమస్యలపై బలంగా పోరాడుతున్న బిఆర్ఎస్ పార్టీ లోకి ఈ ప్రాంత(టిఆర్ఎస్.డి) కార్పొరేషన్ ప్రెసిడెంట్ నీలం బిక్షపతి తదితరులు వ్యాల్ల హరీష్ రెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ... రామగుండంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రజలను మానసికంగా వేధిస్తూ షాపులు ఇండ్లు కూల్చివేస్తూ అరాచక పాలన సాగి స్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో తగిన మూల్యం అధికారులు చెల్లించుకుంటారని, ఇప్పటికే రామగుండం ప్రజలు బిఆర్ఎస్ పార్టీ వైపు, రాష్ట్రంలో కేసీఆర్ ను ముఖ్యమంత్రిగా చూసేందుకు ఎదురుచూస్తున్నారని అన్నారు. రామగుండంలో ఎమ్మెల్యేను చిత్తుగా ఓడించేందుకు ప్రజలు నిర్ణయం తీసుకున్నారని, భవిష్యత్తులో ప్రజా సమస్యలపై మరింత ఉధృతంగా పోరాడేందుకు ప్రజలు సహకరించి కలిసి రావాలని కోరారు. ఇకనుండి రామగుండంలో ఎలాంటి ఆపద వచ్చిన ఏ చిన్న షెడ్డును అభివృద్ధి పేరిట కూల్చివేతకు అధికారులు నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు తీసుకువచ్చిన నోటీసు ఇవ్వకుండా ఇబ్బంది పరిస్తే ఎదురు తిరగాలని మీకు అండగా న్యాయపరంగా పోరాడేందుకు అండగా నిలుస్తానని హరీష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎక్కడ ఉన్న చిరు వ్యాపారులు సింగరేణి స్థలాల్లో నిర్ణయించుకున్నా ఇండ్లు దుకాణాలను తొలగించే అధికారం సింగరేణి కి, మున్సిపల్ అధికారులకు కూడా లేదని అన్నారు. కార్మికులు ఈ ప్రాంత అభివృద్ధి దృష్ట్యా భూమి పొరల్లోకి వెళ్ళి రక్తాన్ని చిందిస్తూ వెనుకాడకుండా దేశానికి వెలుగులు పంచుతున్నారని ఈ ప్రాంత అభివృద్ధికి ఇక్కడి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేసేందుకు బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జహీద్ పాషా, మాజీ కార్పొరేటర్లు ఎన్వి రమణారెడ్డి, బొబ్బిలి సతీష్, మెరుగు చంద్రమౌళి, మాజీ ఉప సర్పంచ్ నర్సింగ్, మహిళ ఉద్యమకారిణి పర్శ స్వాతి, యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మడిశెట్టి రవీందర్, అల్లి గణేష్, శ్రీ హరి, బోట్ల పోషం, నీలం భిక్షపతి, నడిపల్లి సాయి, ఎండీ.అతహరుద్దిన్, రహమాన్, గొర్రె నర్సింగ్, గొర్రె శంకర్, యువరాజ్ నేత, ఉదయ్, శ్రీనివాస్ రావు, బొడ్డుపల్లి రాజు, మోబిన్, కొండ సురేష్, పోయిల రవి, అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# " ప్రాణం నీది.. భద్రత మా బాధ్యత: హెల్మెట్ ధరించండి

**- సీట్ బెల్ట్ ధరించండి - సురక్షితంగా ఇంటికి చేరండి"**

**జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్**



**రాయచోటి, డిసెంబర్ 27 ప్రజా జ్యోతి ...** అన్నమయ్య జిల్లావ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా, వాహనదారులు తప్పనిసరిగా భద్రతా నియమాలు పాటించేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్, అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ ప్రత్యేక కార్య్ర కమాలు నిర్వహించాలని ఆయన సూచించారు. జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ"ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్‌ను, ఫోర్ వీలర్ నడిపే వారు సీట్ బెల్ట్‌ను భారంలా కాకుండా, ప్రాణరక్షణ కవచంలా భావించాలి. రోడ్డు ప్రమాదాల్లో సంభవిస్తున్న మర ణాలలో అధిక శాతం తలకు తగిలిన తీవ్ర గాయాల వల్ల లేదా సీట్ బెల్ట్ ధరించకపోవడం వల్ల వాహనం నుండి బయట పడటం వల్ల జరుగుతున్నాయి. ఒక చిన్న నిర్లక్ష్యం కుటుంబం మొత్తాన్ని కోలుకోలేని దెబ్బ తీస్తుంది. మీ కుటుంబం మీ కోసం ఇంట్లో ఎదురుచూస్తుందని గుర్తుంచుకోండి."జిల్లాలోని అన్ని పట్టణ మరియు గ్రామీణ పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రధాన కూడళ్ల వద్ద వాహనదారులకు హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలి.ఫ్లెక్సీలు, కరపత్రాలు మరియు సోషల్ మీడియా ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి.వీలైన చోట్ల సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించాలని ఎస్పీ గారు తెలిపారు.హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ లేకుండా ప్రయాణించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, వారికి కౌన్సెలింగ్ నిర్వహించి నిబంధనల పట్ల అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.జిల్లా ప్రజలందరూ పోలీసు వారికి సహకరించి, ప్రయాణాల్లో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ తమ ప్రాణాలను కాపాడుకోవాలని ఎస్పీ కోరారు.

# డిసెంబర్ 31న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ

**కలెక్టర్ నిశాంత్ కుమార్**




**రాయచోటి డిసెంబర్ 27 ప్రజా జ్యోతి ...** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పథకం కింద డిసెంబర్ నెలకు సంబంధించిన పెన్షన్లను డిసెంబర్ 31వ తేదీన ఒకరోజు ముందుగానే పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని పెన్షన్ దారులందరూ డిసెంబర్ 31న తమ ఇళ్ల వద్దనే అందుబాటులో ఉండి పెన్షన్ తీసుకోవాలని ఆయన సూచించారు. పెన్షన్ కోసం సచివాలయాలకు లేదా ఇతర కార్యాలయాలకు వెళ్లవద్దని, ప్రతి లబ్ధిదారునికీ ఇంటివద్దనే పంపిణీ జరుగుతుందని స్పష్టం చేశారు.పెన్షన్ల పంపిణీ సజావుగా జరిగేలా ఎంపీడీవోలు, సచివాలయ సిబ్బంది, డిఆర్డిఏ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**- నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు**

**ఒంటిమిట్ట టిడిపి నాయకులకు,కార్యకర్తలకు చమర్తి దిశా నిర్దేశం**





**ఒంటిమిట్ట డిసెంబర్ 27 ప్రజా జ్యోతి ...** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు,కార్యకర్త పై ఉందని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేసారు. స్థానిక మండల పార్టీ కార్యాలయం మండల స్థాయి కార్యకర్తల సమీక్షా సమావేశాన్ని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు నిర్వహించారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ టిడిపి నాయకులు నిరంతరం ప్రజలతో మమేకమవుతూఉండాలన్నారు.అదేవిధంగా సూపర్ సిక్స్ వంటి పథకాలను అమలు చేస్తున్నామని,గ్రామస్థాయిలో ప్రతి కార్యకర్త పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత తీసుకోవాలన్నారు.అదేవిధంగా ఏ స్థాయిలో ఉన్న నాయకులైన స్థానికంగా ఉన్న గ్రామ మండల కమిటీలతో కలసి పని చేయాలని అన్నారు.గ్రామ నాయకులు మండల నాయకులు వారితో చర్చించి వారిని కలిపేటటువంటి బాధ్యత తీసుకోవాలన్నారు .అనంతరం మాధవరం,నడింపల్లె,కొండ మాచుపల్లె,గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి విడివిడిగా చర్చించి నాయకులకు,కార్యకర్తలకు చమర్తి జగన్ మోహన్ రాజు గారు పలు విషయాలపై దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు,జడ్పిటిసి,ఎంపీటీసీ,గ్రామ అధ్యక్షులు కన్వీనర్లు,క్లస్టర్ ఇన్చార్జులు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## శర్వానంద్ చేతుల మీదుగా 'కాగితం పడవలు' టీజర్ లాంచ్.. హార్ట్ టచింగ్ లవ్ స్టోరీ!

టాలీవుడ్ చార్మింగ్ స్టార్ శర్వానంద్ తాజాగా 'కాగితం పడవలు' చిత్ర టీజర్‌ను లాంచ్ చేసి చిత్ర యూనిట్‌కు తన శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంజీఆర్ తుకారాం దర్శకత్వంలో వర్ధన్, కృష్ణప్రియ జంటగా నటించిన ఈ చిత్రాన్ని ఎస్‌ఎల్‌ఎన్ సినీ క్రియేషన్స్, ప్రణధి క్రియేషన్స్ మరియు నవ నారాయణ సినీ క్రియేషన్స్ బ్యానర్లపై కీర్తన నరేష్, టి.ఆర్. ప్రసాద్ రెడ్డి వెంకట్రాజుల, గాయిత్రమ్మ అంజనప్ప అత్యున్నత నిర్మాణ విలువలతో నిర్మించారు. టీజర్ విడుదల సందర్భంగా శర్వానంద్ మాట్లాడుతూ.. ఎలాంటి సినీ నేపథ్యం లేకపోయినా ప్యాషన్‌తో సినిమా తీసిన దర్శకుడు తుకారాంను అభినందించారు. టీజర్ చాలా నిజాయితీగా, ఆసక్తికరంగా ఉందని, హీరో వర్ధన్ తన మొదటి సినిమా అనిపించకుండా అద్భుతంగా నటించాడని ప్రశంసించారు. "ప్రేమ నిప్పులాంటిది.. అది జీవితానికి వెలుగునిచ్చే దీపం అవ్వచ్చు లేదా దహించే కార్చిచ్చు కావచ్చు" అనే డైలాగ్‌తో సాగిన ఈ టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. హీరో హీరోయిన్ల మధ్య కెమిస్ట్రీ, హార్ట్ టచింగ్ ఎమోషన్స్, %రూ×రూ%. నౌఫల్ రాజా అందించిన నేపథ్య సంగీతం మరియు రుద్రసాయి విజువల్స్ సినిమాపై అంచనాలను పెంచేశాయి. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఎం. హిమ బిందు పర్యవేక్షణలో రూపొందిన ఈ చిత్రం త్వరలోనే థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది.

## స్టెప్పులతో అదరగొట్టిన చిరు-వెంకీ.. మన శంకరవరప్రసాద్‌గారు సాంగ్ ప్రోమో రిలీజ్

టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద ఈ సంక్రాంతికి అసలైన పూనకాలు రావడం ఖాయంగా కనిపిస్తోంది. సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు'. ఈ సినిమాలో విక్టరీ వెంకటేష్ ఒక కీలకమైన అతిథి పాత్రలో మెరవనుండటంతో అభిమానుల్లో అంచనాలు ఆకాశాన్ని తాకాయి. ఈ చిత్రం సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా సినిమా నుంచి మాస్ అప్‌డేట్‌ను పంచుకుంది చిత్రయూనిట్. ఈ సినిమా నుంచి 'ఆర్ యూ రెడీ' అంటూ సాగే పాట ప్రోమోను చిత్రబృందం విడుదల చేసింది. ఈ పాటలో చిరంజీవి తన మార్క్ గ్రేస్‌తో, వెంకటేష్ తనదైన స్టైల్‌తో సందడి చేస్తున్నారు. ఈ సాంగ్ ప్రోమో ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ కంప్లీట్ మాస్ సాంగ్‌ను డిసెంబర్ 30న విడుదల చేయనున్నారు.




## బిగ్‌బాస్ వల్ల నాగార్జునకి పెద్ద ఫ్యాన్ అయిపోయా : సంజన



"ఓ ఐదేళ్ళ క్రితం నా ప్రమేయం లేకుండా జరిగిన ఓ సంఘటన నా జీవితాన్ని,కెరీర్ ని ఒక కుదుపు కుదిపేసింది. అయితే స్వతహా నేను ఫైటర్ ని. అందుకే ప్రతికూల పరిస్థితులతో నేను పెద్ద పోరాటమే చేశాను. చివరికి విజేతగా నిలిచాను" అంటూ భావోద్వేగానికి లోనయ్యారు బిగ్ బాస్ సీజన్-9లో టాప్ 5 ఫైనలిస్ట్ గా నిలిచిన ప్రముఖ హీరోయిన్ సంజనా గర్లాని. ఒడిదుడుకుల్లో తన వెన్నంటి నిలిచిన తన కుటుంబానికి, శ్రేయోభిలాషులకు, అభిమానులకు ఆమె ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. బిగ్ బాస్ సీజన్ -9లో టాప్ 5 ఫైనలిస్ట్ గా నిలిచిన సంజన మీడియాతో ప్రత్యేకంగా సమావేశమై, బిగ్ బాస్ అనుభవాలను, అనుభూతులను పంచుకున్నారు. బిగ్ బాస్ నుంచి తాను ఎంతో నేర్చుకున్నానని, ఈ అనుభవంతో తన కెరీర్ లో ఫ్రెష్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేయనున్నానని ఆమె తెలిపారు. ముఖ్యంగా జీవితంలో తాను మళ్ళీ గర్వంగా తలెత్తుకుని తిరిగేందుకు కారణంగా నిలిచిన బిగ్ బాస్ కి ఎప్పటికీ ఋణపడి ఉంటానని సంజనా ప్రకటించారు. బిగ్ బాస్ హోస్ట్ అక్కినేని నాగార్జునకు ఈ షోలో పాల్గొన్నాక మరింత పెద్ద ఫ్యాన్ అయిపోయానని ఆమె పేర్కొన్నారు. ఇకపై తెలుగు సినిమాలపై మరింత దృష్టి సారిస్తానని, ఇప్పటికే కొన్ని ఎంక్వైరీస్ వచ్చాయని అన్నారు. రెబల్ స్టార్ ప్రభాస్ "బుజ్జిగాడు మేడ్ ఇన్ చెన్నై"లో త్రిష చెల్లెలిగా నటించిన సంజనా.... ఆ చిత్రంలోని ఓ పాపులర్ డైలాగ్ చెప్పి, అభిమానులను అలరించారు. తనను సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరూ గర్వపడేలా ఇకపై నడుచుకుంటానని సంజనా అన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన 'విజనరీ వౌస్' కి సంజనా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు



## సల్మాన్ 60వ బర్త్‌డే.. చిరంజీవి స్పెషల్ విషెస్

బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ నేడు (డిసెంబర్ 27న) 60వ పుట్టినరోజు జరుపుకుంటున్నాడు. ఈ సందర్భంగా అతడికి పలువురు ప్రముఖులు పర్సనల్‌గా, సోషల్ మీడియా వేదికగా బర్త్‌డే విషెస్ తెలియజేస్తున్నారు. తాజాగా టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి తన స్నేహితుడికి ఎక్స్ (ట్విటర్) వేదికగా విషెస్ తెలియజేశారు.

హ్యాపీ బర్త్‌డే

నా ప్రియమైన సోదరుడికి 60వ పుట్టినరోజు శుభాకాంక్షలు. ఈ అద్భుతమైన మైలురాయిని చేరుకున్న సల్లూభాయ్‌కు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ ఏడాది ఆయురారోగ్యాలతో పాటు అపారమైన సంతోషం, ప్రేమ పొందాలని మనసారా కోరుకుంటున్నాను. నువ్వు లక్షలాదిమందికి ఒక ఇన్‌స్పిరేషన్.. నిన్ను స్నేహితుడని పిలవడం మాలాంటివారికి దక్కిన అదృష్టం.

ఎంజాయ్ చెయ్

నువ్వు మరెన్నో విజయాలు అందుకోవాలి, సుఖసంతోషాలతో గడపాలి. ఈ ప్రత్యేకమైన రోజును హ్యాపీగా ఎంజాయ్ చెయ్ అంటూ సల్లూ భాయ్‌తో దిగిన ఫోటో షేర్ చేశారు. కాగా చిరంజీవి నటించిన 'గాడ్ ఫాదర్' మూవీలో సల్మాన్ ఖాన్ అతిథి పాత్రలో కనిపించాడు. సినిమాల విషయానికి వస్తే చిరంజీవి ప్రస్తుతం 'విశ్వంభర', 'మన శంకర వరప్రసాద్‌గారు' మూవీస్ చేస్తున్నారు. సల్మాన్.. 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్' మూవీ చేస్తున్నాడు.

## రూ. 1800 కోసం ఆ పని చేశా.. ఈ క్షణం చనిపోయినా ఓకే : అరియానా



అరియానా గ్లోరీ.. తెలుగు ప్రేక్షకులకు పరిచయం అక్కర్లేని పేరు ఇది. ఆర్జీవీని ఇంటర్వ్యూలో చేసి బోల్డ్ యాంకర్ గా గుర్తింపు తెచ్చుకున్న అరియానా, ఆ క్రేజ్‌తోనే బిగ్ బాస్ షోలో కంటెస్టెంట్‌గా ఎంపికైంది. బిగ్‌బాస్ నాలుగో సీజన్‌లో పాల్గొని..తనదైన ఆటతీరుతో అందరిని ఆకట్టుకుంది. ఈ షో నుంచి బయటకు వచ్చిన తర్వాత పలు వెబ్ సిరీస్‌లు, సినిమాలతో పాటు టీవీ షోలు కూడా చేస్తూ బీజీ అయిపోయింది. తాజాగా ఈ బోల్డ్ బ్యూటీ ఓ టీవీ చానల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో తన సినీ కెరీర్‌తో పర్సనల్ లైఫ్ గురించి ఆసక్తికర విషయాలు షేర్ చేసుకుంది.

అందుకే పేరు మార్చుకున్నా నా అసలు పేరు అరియానా కాదు. మా అమ్మనాన్నలు నాకు అర్చన అని పేరు పెట్టారు. అయితే కష్టాలు ఎక్కువ అవ్వడంతో నేనే పేరు మార్చుకున్నా. అరియానా పేరుతో ఇప్పుడు హ్యాపీగా ఉన్నాను. మన జీవితంలో ఏం జరగాలో ముందే రాసిపెట్టి ఉంటుంది. నేను అనుకోకుండా యాంకర్ అయ్యాను. ఒక రోజు నేను, మా చెల్లి టీవీ చూస్తుంటే.. యాంకర్స్ కావలెనన్న ప్రకటన వచ్చింది. అది చూసి నేను ఆడిషన్స్‌కి వెళ్లాను. అదృష్టం కొద్ది సెలెక్ట్ అయ్యాను. అక్కడ నుంచి చిన్న చిన్న అవకాశాలతో ఈ స్థాయికి చేరుకున్నాను. డబ్బుల కోసం నేను రకరకాల జాబులు చేశా. లైన్‌లో నిలబడి పన్నీరు చల్లేందుకు కూడా వెళ్లాను. అప్పుడు నాకొచ్చే జీతం రూ. 1800 మాత్రమే. రూమ్ రెంట్ రూ. 3000. ఒకసారి అద్దె కట్టేందుకు డబ్బులు జమ చేయగా.. ఓ అమ్మాయి దొంగతనం చేసింది. దీంతో చాలా ఇబ్బంది పడ్డా. డబ్బులు సరిపోకపోవడంతో ఒకేసారి ఐదారు జాబులు చేశా. ఇప్పుడు నేను బెటర్ పొషిషన్‌లో ఉన్నాను. ఇక నీకు ఏ దేవుడు అంటే ఇష్టం అని యాంకర్ అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ.. 'మా అమ్మ నన్ను క్రిస్టియన్‌లా పెంచింది. కానీ ఈ మధ్య నాకు సుబ్రహ్మణ్య స్వామి అంటే చాలా ఇష్టం పెరిగింది. ఆయన ప్రత్యక్షమై ఏం కావాలని అడిగితే.. నన్ను తీసుకెళ్లిపో అని చెబుతా. దేవుడే వచ్చి అడిగాక ఇంకేముంది?. నేను ఇప్పుడు చాలా హ్యాపీగా ఉన్నా. ఇప్పటికిప్పుడు చనిపోయినా నాకు ఓకే' అని అరియానా ఎమోషనల్‌గా చెప్పుకొచ్చింది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com